


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## కృతజ్ఞతాభివందనాలు



29-05-2026
అమరావతి




మహానాడు 2026 విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.
తెలుగుదేశం పార్టీ కోట్లాది కుటుంబసభ్యుల ఆశీస్సులతో నేను టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎంపికైన తరువాత జరిగిన తొలి మహానాడు ఘన విజయం టీం టీడీపీ కృషి. సమష్టిగా పనిచేస్తే ఎన్ని అద్భుతాలు చేయగలమో టీడీపీ కుటుంబం నిరూపించింది.

అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో నెల్లూరులో జరగాల్సిన మహానాడు 2026ను అందరి ఆమోదంతో హైబ్రిడ్ విధానంలోకి మార్చాం. తెలుగుదేశం రాజకీయ పాఠశాలలో గురువు చంద్రబాబు గారు సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం మనకు నేర్పారు. ఆ నేర్పును ఇంటర్నేషనల్ క్రైసిస్‌లో కూడా ఎవరూ ఊహించని విధంగా హైబ్రిడ్ మహానాడును ఒక అవకాశంగా తీసుకుని విజయవంతం చేశారు.

గతంలో మాదిరి ఒకచోట జరిగే మహానాడుకు తెలుగు రాష్ట్రాల నుంచి టీడీపీ కుటుంబసభ్యులు తరలివచ్చేవారు.
తెలుగుదేశం-నా బాధ్యత అంటూ ఇప్పుడు ప్రతీ పల్లె, ప్రతీ ఇల్లూ మహానాడుకు వేదికైంది.
పసుపు జెండాలతో రెపరెపలాడింది. కార్యకర్తలే అధినేతలై, నేతలే మార్గదర్శులై రాష్ట్ర వ్యాప్తంగా 1875 క్లస్టర్ల బాధ్యతలను తామే తీసుకుని మహానాడు 2026ను కనివినీ ఎరుగని రీతిలో విజయవంతం చేశారు.


స్త్రీ శక్తి థీమ్‌కు అసలైన అర్థం చెప్పేలా మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన తీర్మానానికి అందరి ఆమోదం లభించడం, దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కావడం ఈ మహానాడు సాధించిన మరో గొప్ప విజయం.
కార్యకర్తలే అధినేత నినాదాన్ని జాతీయ అధినేత అమలు చేసిన ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుంది.

2 రోజుల మహానాడుకు ఒక్క MYTDP యాప్‌లో 24.50 లక్షల డిజిటల్ అటెండెన్స్ నమోదు కావడం మరో రికార్డు.
తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, మహానాడు కమిటీలు, పార్టీ కార్యాలయ యంత్రాంగం, బ్యాక్ ఆఫీస్, సాంకేతిక సిబ్బంది, MYTDP, ITDP, అనుబంధ సంఘాలు, మీడియా మిత్రులు, సోషల్ మీడియా అభిమానులు, ఎన్ఆర్ఐలు, మిత్రపక్షాలు, ప్రజలు, భద్రతా సిబ్బంది అందరికీ కృతజ్ఞతాభివందనాలు.
మహానాడు 2026 విజయం మీ అందరికీ అంకితం చేస్తున్నాను. ఇది మీ విజయం.
మీ కృషికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

మీ నారా లోకేష్
తెలుగుదేశం పార్టీ
జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




# ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్

- 18 గిగావాట్లను ప్రధాన గ్రిడ్‌కు కనెక్ట్ చేసే యోచన
- సుమారు రూ.22 వేలకోట్లతో ప్రతిపాదనలు
- వేగంగా ప్రభుత్వ భవనాలపై సోలార్ ఏర్పాటు పనులు
- 2,898 హాస్టళ్లు, స్కూళ్లలో నెట్ జీరో విధానంలో సోలరైజేషన్
- నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పీఎం సూర్యఘర్ అమలు
- విద్యుత్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ



*రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి.. ఆ మేరకు విద్యుత్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్-3లో భాగంగా సుమారు రూ.22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖను సమీక్షించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ అంశం సహా విద్యుత్ సరఫరా పరిస్థితి, వచ్చే ఆరు నెలల ప్రణాళిక, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్, పీఎంఈ-డ్రైవ్ పథకాల పురోగతి, ఏపీఐఈసీ పాలసీ కింద ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల పరిస్థితి, నెడ్‌క్యాప్ బలోపేతం, డిజిటల్ ట్విన్ గ్రిడ్ నిర్మాణంవంటి అంశాలపై చర్చించారు.*

2

## అమరావతికి నిప్టనివ్వండి!



- ఫైబర్ ఉత్పత్తి అయ్యే ఉద్యాన పంటలతో రైతులకు అదనపు ఆదాయాలు
- ఏపీలో కొబ్బరితో సహా వేర్వేరు పంటల ద్వారా పీచు ఉత్పత్తికి ఆస్కారం
- కేంద్ర జౌళి మంత్రికి సీఎం చంద్రబాబు ప్రతిపాదనలు
- సచివాలయంలో సీఎం చంద్రబాబుతో కేంద్ర జౌళి మంత్రి గిరిరాజ్ భేటీ

- వివరాలు 4 లో..

## ఏపీ సైబర్ గార్డ్‌తో నేరాలకు చెక్



- 6 పిల్లర్స్ రెస్పాన్స్ టీమ్స్‌తో నేరాలకు అడ్డుకట్ట
- ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి... సైబర్ పెట్రోలింగ్ జరగాలి
- ఏపీలో సైబర్ నేరానికి పాల్పడితే... తప్పించుకోలేమనే భయం క్రిమినల్స్‌కు కలగాలి
- ప్రజలు నష్టపోకుండా బ్యాంకులు సహకరించాలి
- సైబర్ నేరాల అడ్డుకట్టకు పోలీసు శాఖ కార్యాచరణపై సమీక్షలో చంద్రబాబు

- వివరాలు 3 లో..

## షోలింగర్ యోగ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి లోకేష్



*తమిళనాడు రాష్ట్రం రాణిపేట జిల్లా షోలింగర్ పట్టణంలోని ప్రసిద్ధ అమృతవల్లి తాయారు యోగ నరసింహస్వామిని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ దర్శించుకున్నారు.*

5

## ధరల స్థిరీకరణపై దృష్టి

- బహిరంగ మార్కెట్ ధరలపై నిరంతర సమీక్షకు ఆదేశాలు
- ఖరీఫ్ సన్నద్ధతపై వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల సమన్వయం
- ప్రాధాన్య వరి రకాల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు
- ధరల స్థిరీకరణపై మంత్రుల కమిటీ 8వ భేటీ



6



## ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పూర్తికి కాలపరిమితిని నిర్దేశించండి

- ఆర్టీసీ ఆస్తుల సద్వినియోగంతో సంస్థ బలోపేతానికి ప్రణాళికలు
- ఐ అండ్ ఐ, ఆర్టీసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

- వివరాలు 3 లో.



## మహానాడు 2026.. రాజకీయ సమీకరణకు కొత్త నిర్వచనం

- ప్రజాస్వామ్య ఉద్యమంలో కార్యకర్తల కృషి అమోఘం
- మహిళలకు 33శాతం రిజర్వేషన్ ప్రతిపాదన కీలక సంస్కరణ
- రికార్డుస్థాయి భాగస్వామ్యంతో మహానాడు చరిత్ర సృష్టించింది
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వెల్లడి

- వివరాలు 6 లో.



## స్వచ్ఛ గోదావరిలో పవిత్ర పుష్కరాలు!

- కాలుష్యరహిత గోదావరి పుష్కర నిర్వహణకు ప్రణాళిక
- ఆరు జిల్లాల్లో 262 పుష్కర పంచాయతీల గుర్తింపు
- మురుగురహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని ఆదేశం
- మురుగు గోదావరిలో కలవకుండా ప్రత్యేక పర్యవేక్షణ
- అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు

- వివరాలు 4 లో.




## చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్

- మహిళా సాధికారతకు టీడీపీ చారిత్రాత్మక నిర్ణయం
- మహిళలను ఓటర్లుగా కాదు... నాయకత్వ శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టీకరణ

- వివరాలు 8 లో.

చైతన్యరథం

# ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి.. ఆ మేరకు విద్యుత్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్-3లో భాగంగా సుమారు రూ.22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖను సమీక్షించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ అంశం సహా విద్యుత్ సరఫరా పరిస్థితి, వచ్చే ఆరు నెలల ప్రణాళిక, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్, పీఎంఈ-డ్రైవ్ పథకాల పురోగతి, ఏపీఐఈసీ పాలసీ కింద ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల పరిస్థితి, నెడ్‌క్యాప్ బలోపేతం, డిజిటల్ ట్విన్ గ్రిడ్ నిర్మాణంవంటి అంశాలపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్‌లో భాగంగా ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ విస్తరించే అంశంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని సీఎం చంద్రబాబు అధికారులను అడిగారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద సుమారు 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈమేరకు కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు వెల్లడించారు. మొత్తంగా 18 గిగావాట్లల్లో సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే 11 గిగా వాట్ల విద్యుత్‌ను... అలాగే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే సుమారు 7 గిగావాట్ల విద్యుత్‌ను ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు వివరించారు. ఈమేరకు 2,261 కిలోమీటర్లమేర కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ కారిడార్లో భాగంగా 9,500 మెగా వాట్ల సామర్థ్యంతో 5 భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు అధికారులు వెల్లడించారు. ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు

- 18 గిగావాట్లను ప్రధాన గ్రిడ్‌కు కనెక్ట్ చేసే యోచన
- సుమారు రూ.22 వేలకోట్లతో ప్రతిపాదనలు
- వేగంగా ప్రభుత్వ భవనాలపై సోలార్ ఏర్పాటు పనులు
- 2,898 హాస్టళ్లు, స్కూళ్లలో నెట్ జీరో విధానంలో సోలరైజేషన్
- నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పీఎం సూర్యఘర్ అమలు
- విద్యుత్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ

అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "గ్రీన్ ఎనర్జీలో 160 గిగా వాట్ల ఉత్పత్తికి లక్ష్యం నిర్దేశించుకున్నాం. దానికి అనుగుణంగా నెట్‌వర్క్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలి" అని సూచించారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ కారిడార్ పూర్తయితే.. రాష్ట్రంలో డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ఈ నెట్ వర్క్ బాగా ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక విద్యుత్ మౌలిక సదుపాయాలు పెరిగితే.. ఆయా రంగాల్లో పెట్టుబడులు కూడా పెద్దఎత్తున వస్తాయని సూచించారు. ఈ ప్రాజెక్టును మొదలు పెట్టడంతోపాటు... టైమ్ బౌండ్ కార్యక్రమంగా పెట్టుకుని పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.

## పీఎం సూర్యఘర్ అమలులో వేగం పెరగాలి

సమీక్షలో భాగంగా పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్‌వంటి పథకాల అమలుపై సీఎం అధికారులతో చర్చించారు. అలాగే ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ పనులు ఎంత వరకు వచ్చాయని అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 200 మెగావాట్ల సామర్థ్యంతో ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ ప్రక్రియను మొదలు పెట్టినట్టు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ ప్రక్రియలో భాగంగా రెస్కో మోడల్



అనుసరిస్తున్నామని అధికారులు తెలిపారు. నెట్ మీటరింగ్ విధానంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను ఎంపిక చేసినట్టు చెప్పారు. అలాగే నెట్ జీరో విధానంలో హెల్తీ క్యాంపస్‌లను తీర్చిదిద్దేలా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసేందుకు 2,898 హాస్టళ్లు, స్కూళ్లల్లో గుర్తించినట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, స్కూళ్లలో సోలార్ వినియోగం పెరిగితే.. ప్రభుత్వంపై విద్యుత్ భారం తగ్గుతుందని సీఎం చెప్పారు. ఈ విషయంలో అధికారులు పూర్తిగా ఫోకస్ పెట్టాలని స్పష్టం చేశారు. పీఎం సూర్యఘర్ పథకం అమల్లో ఏపీ నాలుగో స్థానంలో ఉందని... అగ్రస్థానంలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 1,35,821 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు అమర్చామని.. మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇక బీసీ వర్గాలకు రూ.20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లను బిగించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని... వీటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం సూచించారు. ఇక రాష్ట్రంలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. 131 ప్రాంతాల్లో 577 ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించినట్టు అధికారులు వెల్లడించారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన 'ప్రవాహ్' సంస్థ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ సహకారంతో, ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సాంకేతిక నష్టాలను తగ్గించేలా చర్యలు తీసుకుంటున్న విధానాన్ని అధికారులు ప్రజెంట్ చేశారు. ఈ తరహాలో విద్యుత్ సరఫరా కోసం దేశంలోనే మొదటిసారిగా డిజిటల్ ట్విన్ గ్రిడ్ రూపొందిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. ఈ సమీక్షలో భాగంగా విద్యుత్ డిమాండ్ ఏమేరకు ఉందనే విషయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. జూన్ 2026 నుంచి నవంబర్ 2026 వరకు రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 12,226 మెగావాట్లకు చేరి, రోజువారీ డిమాండ్ 226 నుంచి 261 మెగా యూనిట్లు వరకు ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మే 21న రాష్ట్రంలో అత్యధికంగా 15,016 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైందని చెప్పారు. మే 27 వరకు 7,060 మెగాయూనిట్ల విద్యుత్ వినియోగం జరిగిందని అధికారులు వెల్లడించారు. 2025తో పోలిస్తే ఏప్రిల్--మే 2026 కాలంలో గరిష్ట డిమాండ్ 14.48 శాతం నుంచి 16.77 శాతానికి విద్యుత్ వినియోగం పెరిగిందని అధికారులు చెప్పారు. రైతులకు ఆర్థికంగా లబ్ధికలిగే సీబీజీ (కంప్రెస్డ్ బయో గ్యాస్) ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించేలా పాలసీ చేశామని, సీబీజీ ప్లాంట్ల ఏర్పాటు విషయంలో అధికారులు చొరవ తీసుకుని త్వరితగతిత ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## సీఎంను కలిసిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం

వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి థీమాటిక్ సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రీయల్ రెవెల్యూషన్- సీ4ఐఆర్ అమలు చేయాల్సిన కార్యాచరణపై ఈ బృందం చర్చించింది. సీ4ఐఆర్ ఏర్పాటుపై ఏపీ ట్రాన్స్ కో-వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో గతంలోనే ఒప్పందం కుదిరింది. గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ట్రాన్సిషన్, సైబర్ రెసిలియెన్స్‌వంటి రంగాలపై సీ4ఐఆర్ అధ్యయనం చేయనుంది. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ప్రపంచస్థాయి కేంద్రంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. వివిధ రకాల విద్యుదుత్పత్తి మోడళ్లను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి బెస్ట్ మోడల్ తయారు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విశాఖ డేటా సెంటర్ కారిడార్, గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు, పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సీ4ఐఆర్ కార్యాచరణతో అనుసంధానం చేయాలని సూచించారు. రిజల్ట్ ఓరియేంటేషనుతో సీ4ఐఆర్ పని చేయాలని సీఎం ఆదేశించారు. వచ్చే దావోస్ సదస్సు నాటికి ఏపీ సాధించిన పురోగతిని ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లాలని సీ4ఐఆర్‌కు సీఎం సూచించారు. సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ సాయిప్రసాద్, విద్యుత్, ట్రాన్స్ కో, జెన్కో, డిస్కంలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

చైతన్యరథం

# ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పూర్తికి కాలపరిమితిని నిర్దేశించండి

**ఆర్టీసీ ఆస్తుల సద్వినియోగంతో సంస్థ బలోపేతానికి ప్రణాళికలు ◆ ఐ అండ్ ఐ, ఆర్టీసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని పోర్టులు, ఎయిర్‌పోర్టుల నిర్మాణాలను పూర్తిచేసేలా అధికారులు చర్యలుతీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఇన్ఫ్రా ప్రాజెక్టుల పూర్తికి కాలపరిమితిని నిర్దేశించుకుని పని చేయాలని స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో పెటుబడులు, మౌళిక సదుపాయల కల్పన, ఆర్టీసీపై ముఖ్యమంత్రి సమీక్షించారు. పోర్టులు,ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హర్బర్ల నిర్మాణం పురోగతిపై సమావేశంలో చర్చించారు. మూలపేట, రామాయపట్నం, మచిలీపట్నం పోర్టుల నిర్మాణాలపై సీఎం సమీక్షించారు. అలాగే జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్షించారు. దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం ఎయిర్ పోర్టుల నిర్మాణం, భూ సేకరణ, నిధుల సమీకరణ, కేంద్రం నుంచి అనుమతులు వంటి అంశాలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ఈవీ బస్సుల కొనుగోళ్లపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... "ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి ప్రారంభోత్సవాల తేదీని ప్రకటించేశాం. రాష్ట్రంలో పెట్టే పెద్దపెద్ద పరిశ్రమలను కూడా 18 నెలల్లో గ్రౌండ్ చేసి ఉత్పత్తి మొదలు పెట్టాలని చెబుతున్నాం. ఇదే తరహాలో ఇన్ఫ్రా ప్రాజెక్టులనూ పూర్తి చేయాలి. ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హర్బర్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి. అనుమతులు, సాంకేతిక అంశాలు, టెండర్ ప్రక్రియ, నిర్మాణాల న్నింటికీ టైమ్ బౌండ్ పెట్టుకని పని చేయాలి. దశాబ్దాల తరబడి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా... జాప్యం చేస్తూ ఉండడం సరైన విధానం కాదు. ఇక ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన నిధుల సమీకరణపైనా ప్రధానంగా ఫోకస్ పెట్టాలి. ఆర్టీసీ ఆస్తులను సద్వినియోగం చేసుకుని.. ఆ సంస్థను మరింత బలోపేతం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి."అని సీఎం చంద్రబాబు సూచించారు. సమీక్షలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, సీఎస్ సాయి ప్రసాద్, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏపీ సైబర్ గార్డ్‌తో నేరాలకు చెక్

- **6 పిల్లర్స్ రెస్పాన్స్ టీమ్స్‌తో నేరాలకు అడ్డుకట్ట**
- **ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి... సైబర్ పెట్రోలింగ్ జరగాలి**
- **సైబర్ మోసాలపై ఫిర్యాదు అందిన మరుక్షణమే వార్ రూంలో జీరో ఎఫ్ఐఆర్**
- **ఏపీలో సైబర్ నేరానికి పాల్పడితే... తప్పించుకోలేమనే భయం క్రిమినల్స్‌కు కలగాలి**
- **ప్రజలు నష్టపోకుండా బ్యాంకులు సహకరించాలి**
- **సైబర్ నేరాల అడ్డుకట్టకు పోలీసు శాఖ కార్యాచరణపై సమీక్షలో సీఎం చంద్రబాబు**



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో సైబర్ నేరాల అడ్డుకట్టకు జీరో ఎఫ్ఐఆర్ విధానం అమల్లోకి తేవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. బాధితులు సైబర్ వార్ రూమ్‌కు ఫోన్ చేసిన వెంటనే జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా బ్యాంకులను అప్రమత్తం చేసి గోల్డెన్ అవర్ టైంను వినియోగించుకుని అకౌంట్ల నుంచి డబ్బులు బదిలీ కాకుండా చూడాలని సూచించారు. సైబర్ నేరాల అడ్డుకట్టకు బ్యాంకులూ సహరించాలన్నారు. సైబర్ నేరాలపై అన్ని వర్గాల ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలని, అవగాహనా కార్యక్రమాలు పెంచాలని సీఎం సూచించారు. పోలీస్ పెట్రోలింగ్ తరహాలోనే సైబర్ పెట్రోలింగ్ జరగాలని, ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా చూడాలని సీఎం సూచించారు. నేరం జరిగిన తరువాత ఫిర్యాదు రావడం, పోలీసులు విచారణ జరపడం కంటే...అసలు నేరమే జరిగే అవకాశం లేకుండా ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. రిటైర్డ్ ఉద్యోగులను టార్గెట్‌గా చేసుకుని జరుగుతున్న నేరాలపట్ల వారికి అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. సైబర్ నేరాల అడ్డుకట్టకు తీసుకుంటున్న చర్యలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. 6 పిల్లర్ రెస్పాన్స్ టీమ్స్‌తో వివిధ రకాల సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు తాము సిద్ధం చేస్తున్న ప్రణాళికలను ముఖ్యమంత్రికి డీజీపీ వివరించారు.

### 28 జిల్లాల్లో సైబర్ యూనిట్లు... 4 రీజనల్ హబ్‌లు: డీజీపీ

ప్రజెంటేషన్‌పై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ... "సైబర్ నేరాలను అరికట్టేందుకు సిక్స్ పిల్లర్ వ్యవస్థలతో ఏపీ సైబర్ గార్డ్ అనే సమగ్ర సైబర్ భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. 6 పిల్లర్ సైబర్ భద్రతా వ్యవస్థలో సైబర్ వార్ రూం, 1930 కాల్ సెంటర్ డాష్ బోర్డ్, టెక్నాలజీ మరియు ఏఐ, కెపాసిటీ బిల్డింగ్, 3-టైర్ ఆర్కిటెక్చర్, ప్రజా చైతన్యం వంటి కార్యక్రమాలు చేపడతాం. 6 పిల్లర్స్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయిలో ఒక సైబర్ వార్ రూంను ఏర్పాటు చేస్తున్నాం. దీని కోసం మంగళగిరిలోని 'ప్రభల టెక్ పార్క్'లో ఇప్పటికే భవనాన్ని ఎంపిక చేశాం. ఈ సైబర్ వార్‌రూంలో ఎమర్జెన్సీ రెస్పాన్స్, సైబర్ థ్రెట్ ఇంటలిజెన్స్ అండ్ ఎనలటిక్స్, సైబర్ సెక్యూరిటీ ఆపరేషన్స్, సైబర్ ట్రైనింగ్ అండ్ అవేర్నెస్ రీసెర్చ్, లీగల్, పాలసీ అండ్ కంప్లైంట్స్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేషన్ వంటి మొత్తం 11 విభాగాలు పనిచేస్తాయి. రానున్న 30 రోజుల్లో ఆధునిక సదుపాయాలతో ఈ వార్ రూం అందుబాటులోకి వస్తుంది. ఇప్పటికే అందుబాటులో ఉన్న 1930 హెల్ప్ లైన్ కాల్ సెంటర్‌ను మరింత బలోపేతం చేస్తాం. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ (ఎన్సీఆర్పీ), 1930 హెల్ప్‌లైన్‌తో సమగ్ర డ్యాష్‌బోర్డ్ తీసుకువస్తున్నాం. ఫిర్యాదు వచ్చిన 10 నిమిషాల్లో బ్యాంకును సంప్రదించి నిందితుని అకౌంట్లో డబ్బులు ఫ్రీజ్ చేసేలా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. సైబర్ నేరాలపై టెక్నాలజీ మరియు ఏఐ ఉపయోగించుకునేందుకు ఆర్బీఐ, ప్రముఖ బ్యాంకులతో కలిసి మ్యూల్‌హంటర్..ఏఐ అమలు దిశగా చర్యలు తీసుకువస్తున్నాం. కెపాసిటీ బిల్డింగ్‌లో భాగంగా ఏడాది కాలంలో 500 మంది పోలీసు అధికారులకు సైబర్ క్రైంపై ట్రైనింగ్ ఇస్తాం. 3 టైర్ ఆర్కిటెక్చర్ ద్వారా 28 జిల్లాల్లో సైబర్ యూనిట్లతో పాటు 4 చోట్ల రీజనల్ హబ్‌లను ఏర్పాటు చేస్తాం. వీటితో పాటు ప్రజలు సైబర్ క్రైం బారిన పడకుండా పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తాం. ఏడాదిలో 3 వేల కార్యక్రమాలు వివిధ స్థాయిల్లో, వివిధ రూపాల్లో చేపడతాం. ఏపీ సీఐడీ, ఏపీటీఎస్ బృందం న్యూఢిల్లీలోని ఇండియన్ సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్‌ను సందర్శించి అక్కడి వ్యవస్థలను అధ్యయనం చేసింది. అక్కడ అవలంభిస్తున్న పాలసీల ఆధారంగా రాష్ట్ర సైబర్ ఫ్యూజన్ సెంటర్ రూపకల్పన చేపడుతున్నాం. టాప్ బ్యాంక్‌ల నోడల్ అధికారుల నియామకం, 30 నిమిషాల ఎస్ఎల్ఏ కోసం బ్యాంకులతో ఒప్పందాలు చేసుకుంటాం. సీసీఎస్ పోలీస్ స్టేషన్లను ప్రత్యేక దర్యాప్తు యూనిట్లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాము. ఈ విధంగా అన్ని చర్యలను తీసుకుని సైబర్ మోసాలకు, నేరాలకు అడ్డుకట్ట వేస్తాం" అని ముఖ్యమంత్రికి డీజీపీ వివరించారు.

### డిజిటల్ అరెస్టులని ఫోన్ చేసేవాళ్లు అరెస్టవ్వాలి: సీఎం

అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.... "రాష్ట్రాన్ని సైబర్ నేరాలరహిత రాష్ట్రంగా మార్చాలి. దీని కోసం అన్ని బ్యాంకర్లు, పోలీసు విభాగం, ఏపీటీఎస్, ఆర్థిక శాఖలు సమన్వయంతో పనిచేయాలి. నేరస్తులు కొత్త కొత్త పద్దతుల్లో నేరాలకు పాల్పడుతున్నందున దానికి అనుగుణంగా పోలీసుల కౌంటర్ ప్లాన్ ఉండాలి. ముఖ్యంగా డిజిటల్ అరెస్టు విషయంలో విద్యావంతులు సైతం మోసపోతున్నారని... డిజిటల్ అరెస్టు లేదనే విషయాన్ని ప్రజల్లో నాటకుపోయేలా చేయాలి. డిజిటల్ అరెస్టులని ఫోన్ చేసేవాళ్లు అరెస్టై తీరాలి. ఆ తరహాలో కఠిన చర్యలు ఉండాలి. ఏళ్ల తరబడి కష్టపడి ప్రజలు దాచుకున్న సొమ్ములను సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టుల పేరుతో దోచుకుంటున్నారు. దీని వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తోంది. ఏపీ సైబర్ నేరాల నియంత్రణకు తీసుకునే చర్యలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలి. సైబర్ నేరగాళ్ల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలి. ఏపీ ప్రజలను మోసం చేస్తే....తప్పించుకోలేం అనే హెచ్చరిక క్రిమినల్స్‌కు చేరాలి. ఆ స్థాయిలో భయం కల్పించేలా పోలీసు దర్యాప్తు, యాక్షన్ ఉండాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో జరిగిన సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ, స్పెషల్ సెక్రటరీ విజయ్ కుమార్ పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# అమరావతికి నిఫ్ట్‌నివ్వండి!

- ఫైబర్ ఉత్పత్తి అయ్యే ఉద్యాన పంటలతో రైతులకు అదనపు ఆదాయాలు
- ఏపీలో కొబ్బరితో సహా వేర్వేరు పంటల ద్వారా పీచు ఉత్పత్తికి ఆస్కారం
- కేంద్ర జౌళి మంత్రికి సీఎం చంద్రబాబు ప్రతిపాదనలు
- సచివాలయంలో సీఎం చంద్రబాబుతో కేంద్ర జౌళి మంత్రి గిరిరాజ్ భేటీ



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో వేర్వేరు ఉద్యాన పంటల ద్వారా ఉత్పత్తి అవుతున్న ఫైబర్‌కు ప్రోత్సహం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి స్పష్టం చేశారు. ఈమేరకు సచివాలయంలో శుక్రవారం తనను కలిసిన కేంద్ర జౌళి మంత్రి గిరిరాజ్ సింగ్‌కు సీఎం ప్రతిపాదనలు సమర్పించారు. రాయలసీమ సహా కోస్తాంధ్ర ప్రాంతాల్లో సాగు చేస్తున్న వివిధ పంటల ద్వారా పీచు, నార, ఫైబర్ ఉత్పత్తి అవుతుందని, దీనిని వాణిజ్యస్థాయిలో విలువ జోడించేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని సీఎం కోరారు. పీచు వెలికితీతతోపాటు వస్త్ర పరిశ్రమకు ఉపయోగపడే ఉద్యానవన పంటల నివేదికను సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రికి సమర్పించారు. కడప, అనంతపురం, నంద్యాల, పశ్చిమ గోదావరి, కృష్ణా, తూర్పు గోదావరిలాంటి అరటి పండించే జిల్లాలలో పోస్ట్-హార్వెస్ట్ విలువ ఆధారిత ప్రక్రియగా అరటి కాండం పీచు వెలికితీత కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యాన శాఖ సమన్వయంతో స్వయం సహాయక సంఘాల కోసం క్లస్టర్ ఆధారిత మెకానికల్ డెకోర్టికేటర్ యూనిట్లను ప్రోత్సహించేలా సహకారం అందించాలని సీఎం కోరారు. ప్రస్తుతం ఏపీలో 1,29,931 హెక్టార్లలో అరటి సాగవుతోందనీ, పంట కోత తర్వాత కాండం పూర్తిగా వృధాగా పోకుండా సెల్యులోజిక్ పీచు ద్వారా పర్యావరణ అనుకూల ఫైబర్ తయారు అవుతుందని వివరించారు. వస్త్ర పరిశ్రమలో జనపనారతో సమానంగా ఇది ఉపకరిస్తుందని తెలిపారు. హస్తకళలు, జియో టెక్స్‌టైల్స్, ప్రత్యేక పేపర్, ఎగుమతి రకం దుస్తుల తయారీకి వనరుల లభ్యత ఉందని వివరించారు. వస్త్ర పరిశ్రమతో పీపీపీ భాగస్వామ్యాల ద్వారా వెదురుకు సంబంధించిన మెకానికల్ ఫైబర్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని సీఎం ప్రతిపాదించారు. తద్వారా గిరిజన, మెట్ట ప్రాంత రైతులకు 30 ఏళ్లపాటు నిరంతర ఆదాయం లభిస్తుందనీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పోక చెక్క ఆకుల ద్వారా లీఫ్ షీట్స్ తయారీకి అనుబంధ పరిశ్రమలకు అవకాశం ఉందని సీఎం వివరించారు. చాపలు, జియో టెక్స్‌టైల్ రోల్స్, కాంపోజిట్ బోర్డుల తయారీకి అనుకూలంగా ఉంటుందని.. స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా వీటి తయారీకి ఆస్కారం ఉందని తెలిపారు. శ్రీ సత్యసాయి, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, అల్లూరి జిల్లాల్లో ఎక్కువగా లభించే ఈ వనరువల్ల పర్యావరణ అనుకూల ప్యాకేజింగ్, ఫ్లోర్ మ్యాట్స్‌వంటి కుటీర, చిన్న తరహా పరిశ్రమలకు ఊతం లభిస్తుందనీ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత జిల్లాల్లో కొబ్బరి పీచు పరిశ్రమను బలోపేతం చేసేలా ప్రస్తుత కాయిర్ బోర్డ్ డ్వాక్రా నెట్‌వర్క్ ద్వారా మెకనైజ్డ్ హస్క్ ప్రాసెసింగ్ యూనిట్లు, కాయిర్ జియో టెక్స్‌టైల్స్ పరిశ్రమల స్థాపనకు జౌళి శాఖ సహకారం కావాలని సీఎం కోరారు. 1,16,367 హెక్టార్లలో కొబ్బరి సాగవుతోందనీ రాజమహేంద్రవరంలో కాయిర్ బోర్డు ప్రాంతీయ కార్యాలయాలు, శిక్షణ కేంద్రాలుప అందుబాటులో ఉన్నాయనీ.. కొబ్బరి పీచుకు ఉప్పు నీరు, బూజు కీటకాలను తట్టుకునే సహజ గుణం ఉండటంవల్ల తీరప్రాంత జియోటెక్నికల్ అప్లికేషన్లలో దీనికి ఎంతో డిమాండ్ ఉందనీ సీఎం వివరించారు. ఏపీకి ఉన్న వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతంతో పాటు కృష్ణా-గోదావరి డెల్టా పరిధిలో గట్లు బలోపేతానికి, నేల కోత నివారణకు ఈ కాయిర్ జియో టెక్స్‌టైల్స్ ఎంతో కీలకం అవుతాయని సీఎం తెలిపారు. ముడి పీచు ఎగుమతి కంటే జియో-రోల్స్, నీడిల్-ఫెల్ట్‌వంటి విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా 3నుంచి 4 రెట్లు ఎక్కువ ధర లభిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.



### కుప్పంలో పీఎం మిత్రా పార్కు.. అమరావతిలో నిఫ్ట్ ఏర్పాటుకు సహకారం

ఏపీతోపాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల వస్త్ర పరిశ్రమ క్లస్టర్లకు సమీపంలో ఉన్న కుప్పంలో పీఎం మిత్రా పార్కును ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. 35వేల పవర్ లూమ్‌లు, 100కు పైగా స్పిన్నింగ్ మిల్లులు ఉన్నాయని తెలిపారు. ఫైబర్ టు ఫ్యాషన్‌కు అనుకూలించేలా ఈ పీఎం మిత్రా పార్కు 2.0 ఏర్పాటుచేయాలని కోరారు. అమరావతిలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. దీనికి అవసరమైన రూ.280కోట్ల నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. నిఫ్ట్ కోసం అమరావతిలో 10 ఎకరాల భూమిని కేటాయించినట్టు వివరించారు. అలాగే ఏపీలోని వివిధ వస్త్ర పరిశ్రమ క్లస్టర్లలో ఇంటిగ్రేటెడ్ వెట్ ప్రాసెసింగ్ పార్కులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ పార్కుల ద్వారా ఎండ్ టూ ఎండ్ ప్రాసెసింగ్ పెరిగి రవాణా ఖర్చులు తగ్గుతాయని వివరించారు.నేషనల్ న్యూఏజ్ ఫైబర్ మిషన్ కింద ఏపీని ప్రాధాన్యతా రాష్ట్రంగా గుర్తించాలని కోరారు. తద్వారా అరటి పీచులాంటి ఫైబర్‌కు విలువ జోడించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. వివిధ చేనేత క్లస్టర్లలో అరటి ఫైబర్‌తో బ్లెండ్ చేసిన నూలు వినియోగించేందుకు అవకాశం ఉంటుందన్నారు. నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌కింద మంగళగిరిలో 22.36కోట్లతో చేనేత పార్కు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు కోరారు. అలాగే అమరావతిలో చేనేత హస్త కళల మ్యూజియం ఏర్పాటుకు సహకారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ జౌళి మంత్రిత్వ శాఖ తరపున ఏపీకి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# స్వచ్ఛ గోదావరిలో పవిత్ర పుష్కరాలు!

- కాలుష్యరహిత గోదావరి పుష్కర నిర్వహణకు ప్రణాళిక
- ఆరు జిల్లాల్లో 262 పుష్కర పంచాయతీల గుర్తింపు
- మురుగురహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని ఆదేశం
- మురుగు గోదావరిలో కలవకుండా ప్రత్యేక పర్యవేక్షణ
- మున్సిపాలిటీ సామర్థ్యానికి తగిన విధంగా మురుగు శుద్ధి ప్లాంట్లు
- పారిశ్రామిక కాలుష్య నివారణకు నిరంతర తనిఖీలు
- ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూం ద్వారా నిరంతర ప్రత్యక్ష పర్యవేక్షణ
- పర్యావరణ పరిరక్షణ టాస్క్ ఫోర్స్‌కి కంట్రోల్ రూం నిర్వహణ బాధ్యతలు
- అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు



అమరావతి(చైతన్యరథం): కాలుష్యరహిత గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం 'స్వచ్ఛ గోదావరి - పవిత్ర పుష్కరాలు' పేరిట డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కార్యాచరణ ప్రణాళిక ప్రకటించారు. పుష్కరాల నిర్వహణ నిమిత్తం ఆరు జిల్లాల పరిధిలో గుర్తించిన 262 పంచాయతీలను మురుగురహితంగా తీర్చిదిద్దడంతోపాటు గోదావరి నదిలో కాలుష్య కారక వ్యర్థాల విడుదలను నిలువరించేందుకు నిరంతర పర్యవేక్షణా వ్యవస్థలు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో మురుగు నిర్వహణతోపాటు పారిశ్రామిక కాలుష్య పర్యవేక్షణకు ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్‌రూం ఏర్పాటు చేసి, నిరంతర ప్రత్యక్ష పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యవేక్షణ బాధ్యతను ప్రధాన నదుల కాలుష్య నివారణకు ఏర్పాటు చేసిన అత్యున్నత స్థాయి టాస్క్‌ఫోర్స్‌కి అప్పగించనున్నట్లు స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో చేపట్టాల్సిన మురుగు నివారణా చర్యలపై అధికారులకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు కీలక ఆదేశాలు జారీచేశారు. అందుకోసం అవసరం అయితే వీబీ జీ రాం జీ, స్వచ్ఛాంధ్ర, కాలుష్య నియంత్రణ మండలి నిధులను కూడా వినియోగించుకోవాలని తెలిపారు.

### గ్రామాల్లో మ్యాజిక్ డ్రెయిన్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మాణం

గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల పరిధిలో పుష్కరాల నిర్వహణ నిమిత్తం 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు. ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, అటవీ, పర్యావరణ శాఖల ముఖ్యకార్యదర్శి, కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శుల సమన్వయ సమావేశం నిర్వహించి 262పంచాయతీలను పుష్కరాల నాటికి మురుగు విడుదల రహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ప్రతి రోజూ గోదావరిలో గ్రామీణ ప్రాంతాల మురుగు 8.38 మిలియన్ లీటర్లు కలుస్తున్నట్లు గుర్తించారు. ఈ మురుగు నిర్వహణకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.


గృహ వినియోగ మురుగు నీటి నియంత్రణ, నిర్వహణ కోసం వీబీ జీ రాం జీ పథకం కింద మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. బ్లాక్ వాటర్ నిర్వహణ కోసం సామాజిక ఇంకుడు గుంతల తరహా నిర్మాణాలు, ఇండివిడ్యువల్ హౌస్ హోల్డ్ ట్విన్ పిట్స్ చేపట్టాలని తెలిపారు. కాలువలు, డ్రెయిన్ల ద్వారా మురుగునేరుగా గోదావరి నదిలోకి విడుదల కాకుండా పంచాయతీ సిబ్బందితో నిరంతర పర్యవేక్షణా బృందాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

### ప్రమాదకర స్థితికి గోదావరి పరివాహక కాలుష్యం

మున్సిపాలిటీలు, పారిశ్రామిక, గ్రామీణ ప్రాంతాలతోపాటు గోదావరినదిలో కలుపుతున్న ఆక్వా కాలుష్యం ప్రమాదకర స్థితికి చేరినట్టు పీసీబీ అధికారుల పరిశీలనలో తేలింది. ఆరు జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీల నుంచి సుమారురోజుకి 104మిలియన్ లీటర్ల మురుగు నీరు జీవ నదిని కలుషితం చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతి రోజు మరో 8.38 మిలియన్ లీటర్ల మురుగు నీరు, పారిశ్రామిక వ్యర్థాలు కూడా పెద్ద ఎత్తున నదిలో కలిపేస్తున్నారు. అందులో ఒక్క ఆంధ్ర పేపర్ మిల్స్ నుంచే రోజుకి 32 మిలియన్ లీటర్ల వరకు వ్యర్థాలు విడుదల అవుతున్నాయి. కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి నిత్యం విడుదల అవుతున్న 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కాలుష్యం వీటికి అదనం. ప్రజారోగ్యం, భద్రత దృష్ట్యా గోదావరి జలాలను కలుషితం చేస్తున్న మురుగు, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాల రూపంలో వెదజల్లే కాలుష్య నివారణకు అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

### మున్సిపాలిటీల్లో వ్యర్థ జల శుద్ధి కేంద్రాల నిర్మాణం

గోదావరి తీర ప్రాంత పట్టణాల నుంచి విడుదల అయ్యే మురుగు నీటిని శుద్ధి చేయకుండా నేరుగా గోదావరి నదిలో కలిపేస్తున్నట్టు గుర్తించారు. ప్రధాన పట్టణాలు అయిన రాజమహేంద్రవరం కార్పోరేషన్, కొవ్వూరు, నరసాపురం,తణుకు మున్సిపాలిటీలు నుంచి పెద్ద ఎత్తున మురుగు నీరు గోదావరిలోకి విడుదల అవుతోంది. ప్రస్తుతం రాజమహేంద్రవరం కార్పోరేషన్ నుంచి రోజుకి 75 మిలియన్ లీటర్ల మురుగు ఉత్పత్తి అవుతుండగా అందులో 50 మిలియన్ లీటర్లు నేరుగా గోదావరి నదిలోకి విడుదల చేస్తున్నారు. తణుకు మున్సిపాలిటీల నుంచి రోజుకి సుమారు 11.1 మిలియన్ లీటర్లు, భీమవరం నుంచి 14 మిలియన్ లీటర్లు, నరసాపురం నుంచి 8.5 మిలియన్ లీటర్లు, కొవ్వూరు నుంచి 6మిలియన్ లీటర్ల వ్యర్థ జలాలు యనమదుర్రు, గోస్తనీ తదితర డ్రెయిన్ల ద్వారా గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ఇతర మున్సిపాలిటీల నుంచి కూడా గోదావరి నదిలోకి నిత్యం మురుగునీటి విడుదల కొనసాగుతోంది. పట్టణప్రాంతాల నుంచి విడుదలయ్యే మురుగు నీటిని శుద్ధి చేసిన అనంతరం మాత్రమే గోదావరిలోకి విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ఇందుకోసం ప్రతి మున్సిపాలిటీ పరిధిలో సామర్థ్యానికి అనుగుణంగా మురుగు శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే గోదావరి కాలుష్య నియంత్రణ నిమిత్తం కాలుష్య నియంత్రణ మండలి ద్వారా మంజూరు చేసిన రూ.100కోట్ల నిధులతోపాటు అవసరమైతే స్వచ్ఛాంధ్ర నిధులు కూడా వినియోగించుకుంటూ దశలవారీ ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగంపై దశలవారీ నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలుచేయాలని గోదావరి పరివాహక మున్సిపాలిటీలన్నింటిలో ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణహిత ప్రత్యామ్నాయాల వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో ప్రధాన నదుల కాలుష్య నివారణకు ఏర్పాటుచేసిన పర్యావరణపరిరక్షణ టాస్క్ ఫోర్స్‌కు కంట్రోల్ రూం నిర్వహణ బాధ్యతలు అప్పగించనున్నట్టు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.





# షోలింగర్ యోగ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి లోకేష్







షోలింగర్ (చైతన్య రథం): తమిళనాడు రాష్ట్రం రాణిపేట జిల్లా షోలింగర్ పట్టణం లోని ప్రసిద్ధ అమృతవల్లి తాయారు యోగ నరసింహస్వామిని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ దర్శించుకున్నారు. ఈ ఉదయం షోలింగర్‌కు చేరుకున్న మంత్రి లోకేష్‌కు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోప్ వే మార్గంలో కొండపై ఉన్న ఆలయానికి చేరుకుని యోగ నరసింహస్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రికి వేదాశీర్వచనం చేసి శాలువాతో సత్కరించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం యోగ నరసింహస్వామి ఆలయం సమీపంలోనే మరో కొండపై కొలువై ఉన్న శ్రీ యోగ ఆంజనేయస్వామి దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. కాలినడకన 420 మెట్లుఎక్కి యోగ ఆంజనేయస్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరిగి వస్తూ మార్గమధ్యలో భక్తులను మంత్రి లోకేష్ ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పులివర్తి నాని, గురజాల జగన్మోహన్, డాక్టర్ కే.మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.















చైతన్యరథం

# మహానాడు 2026 --- రాజకీయ సమీకరణకు కొత్త నిర్వచనం

- ప్రజాస్వామ్య ఉద్యమంలో కార్యకర్తల కృషి అమోఘం
- మహిళలకు 33శాతం రిజర్వేషన్ ప్రతిపాదన కీలక సంస్కరణ
- రికార్డుస్థాయి భాగస్వామ్యంతో మహానాడు చరిత్ర సృష్టించింది
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వెల్లడి



అమరావతి, మే 29: తెలుగుదేశం పార్టీ (టీడీపీ) చరిత్రలో మహానాడు-2026 ఒక మైలురాయిగా నిలిచిందని రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కొనియాడారు. ఈ కార్యక్రమం అత్యంత ఆశావహమైన అంచనాలను కూడా మించిపోయి, నేటి భారత రాజకీయాల్లో ఒక నిర్ణయాత్మక అధ్యాయంగా ఆవిర్భవించిందని అభివర్ణించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలు, నాయకులు, వాలంటీర్లు, సాంకేతిక బృందాలు మరియు సుహృద్భావులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, మహానాడు-2026 కేవలం ఒక రాజకీయ సమావేశం మాత్రమే కాదని, తెలుగుదేశం కార్యకర్తల సంఘటిత శక్తికి, క్రమశిక్షణకు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగ సామర్థ్యానికి మరియు అచంచలమైన నిబద్ధతకు ప్రత్యక్ష నిదర్శనమని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. "ఈ మహానాడు ప్రపంచ గుర్తింపు పొందే స్థాయిలో విజయం సాధిస్తుందని ముందే చెప్పాను. కానీ వాస్తవంలో జరిగింది ప్రతి అంచనాను అధిగమించింది. మన కార్యకర్తలు కొత్త ప్రమాణాలు నెలకొల్పడమే కాకుండా చరిత్రను సృష్టించారు" అని ప్రశంసించారు.

దేశంలో ఏ ప్రాంతీయ పార్టీ నిర్వహించిన అతిపెద్ద డిజిటల్ రాజకీయ సమావేశాలలో ఇది ఒకటిగా నిలిచిందని పేర్కొంటూ -1,875 క్లస్టర్ల నుండి భాగస్వామ్యం, 12 దేశాల నుండి వేలాది నాయకులు, కార్యకర్తల సమ్మేళనం మరియు దాదాపు 24.5 లక్షలమంది వర్చువల్‌గా పాల్గొనడం.. ఇవన్నీ కలిసి మహానాడు-2026ను అసాధారణ స్థాయికి తీసుకెళ్ళాయని ఆయన పేర్కొన్నారు.

భౌతిక సమ్మేళనాన్ని విస్తృతస్థాయి డిజిటల్ అనుసంధానంతో మేళవించిన ఆవిష్కరణాత్మక హైబ్రిడ్ నమూనా ద్వారా నిర్వహించబడిన ఈ సమావేశం -ప్రజాస్వామిక భాగస్వామ్యాన్ని లోతుగా పెంపొందించడానికి, సంస్థాగత సామర్థ్యాన్ని నిర్వహించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ప్రభావవంతంగా వినియోగించవచ్చో నిరూపించిందని పల్లా అన్నారు. ఈ నమూనా ప్రపంచవ్యాప్తంగా రాజకీయ సంస్థలకు ఒక సూచనాప్రాయ మార్గదర్శిగా నిలుస్తుందని కూడా ఆయన అభిప్రాయపడ్డారు.

### కార్యకర్తలే పార్టీ అతిపెద్ద బలం

టీడీపీ నాలుగు దశాబ్దాల ప్రస్థానాన్ని స్మరిస్తూ, పార్టీ శాశ్వత శక్తి ఎల్లప్పుడూ దాని క్షేత్రస్థాయి కార్యకర్తల నుండే వస్తుందని పల్లా శ్రీనివాసరావు నొక్కిచెప్పారు. "1982లో పార్టీ స్థాపన నుండి నేటి వరకు, ప్రతి సవాలు సమయంలో, ప్రతి విజయ వేళలో పార్టీని నిలబెట్టింది కార్యకర్తలే. సిద్ధాంతం పట్ల, నాయకత్వం పట్ల, ప్రజా సేవ పట్ల వారు చూపించిన అంకితభావం భారత రాజకీయాల్లో అసమానమైనది" అని ఆయన పేర్కొన్నారు. కష్టతరమైన రాజకీయ కాలాల్లో చలించకుండా నిలబడిన వేలాది పార్టీ కార్యకర్తలకు నివాళి అర్పిస్తూ, వారు కష్టాలను, న్యాయ పోరాటాలను, వ్యక్తిగత త్యాగాలను భరిస్తూ పార్టీ సిద్ధాంతాలకు విశ్వస్తంగా నిలిచారని గుర్తించారు. "తెలుగుదేశం పార్టీ నిలబడి ఉన్నది కార్యకర్తల త్యాగాలపై, వారి దృఢ సంకల్పంపై, వారి అచంచల విధేయతపై. వారి సేవను సమగ్రంగా కొలవడం సాధ్యం కాదు" అని ఆయన స్పష్టం చేశారు.

### 'కార్యకర్తే అధినేత' స్ఫూర్తిని చంద్రబాబు ఆచరణలో నిరూపించారు

పార్టీ కార్యకర్తలే సంస్థలో అత్యున్నత స్థానాన్ని ఆక్రమిస్తారనే భావనను టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తన చర్యల ద్వారా మరోసారి నిరూపించారని పల్లా అన్నారు. కార్యకర్తల సంక్షేమ కార్యక్రమాలపై రూ. 160 కోట్లకు పైగా వ్యయం చేయడమే కాకుండా, కార్యకర్తల కుటుంబాలకు విద్య, నైపుణ్యాభివృద్ధి, సామాజిక భద్రత మరియు సాధికారత కల్పించే కార్యక్రమాలు నాయకత్వం పార్టీ శ్రేణులపై పెట్టుకున్న దీర్ఘకాలిక నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయని ఆయన తెలిపారు. "కార్యకర్తే నిజమైన నాయకుడు అనే తత్వం తెలుగుదేశం పార్టీలో కేవలం నినాదం మాత్రమే కాదు; అది సంస్థాగత నిర్ణయ నిర్మాణాన్ని నడిపించే మూల సూత్రం" అని ఆయన వ్యాఖ్యానించారు.

### నారా లోకేశ్ డిజిటల్ రాజకీయాలకు కొత్త నిర్వచనమిచ్చారు

హైబ్రిడ్ మహానాడు నమూనాను విజయవంతంగా రూపొందించి, అమలు చేసిన ఘనత జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్‌కు దక్కుతుందని రాష్ట్ర అధ్యక్షుడు కొనియాడారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని రాజకీయ భాగస్వామ్యంతో నిరాఘాటంగా అనుసంధానించడం ద్వారా, నాయకత్వానికీ, క్షేత్రస్థాయి కార్యకర్తలకూ మధ్య అపూర్వమైన స్థాయిలో ప్రత్యక్ష అనుబంధం నెలకొల్పడం సాధ్యమైందని పేర్కొన్నారు. "సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రతి కార్యకర్తను నాయకత్వానికి దగ్గర చేయడం ద్వారా, భారత రాజకీయ సంభాషణ మరియు సంస్థాగత నిర్వహణలో ఒక కొత్త అధ్యాయం తెరుచుకుంది" అని అన్నారు.

### మహిళా రాజకీయ సాధికారత దిశగా చారిత్రాత్మక అడుగు

మహానాడు-2026లో ఆమోదించిన మైలురాయి నిర్ణయాల్లో, పార్టీ నిర్మాణంలో మరియు ఎన్నికల ప్రాతినిధ్యంలో మహిళలకు 33శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించే ప్రతిపాదన అత్యంత పరివర్తన కరమైనదిగా పల్లా శ్రీనివాసరావు అభివర్ణించారు. ఎన్టీ రామారావు మహిళా సాధికారతకు పునాది వేయగా, చంద్రబాబు నాయుడు వారి ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేశారని, ఇప్పుడు నారా లోకేశ్ ముందు కు తెచ్చిన ఈ ప్రతిపాదన మహిళలకు రాజకీయ నిర్ణయ నిర్మాణంలో నేరుగా ప్రాతినిధ్యం కల్పించడా నికి లక్ష్యంగా పెట్టుకుందని ఆయన వివరించారు. "దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా మహిళా రిజర్వేషన్‌పై చర్చలు జరుగుతూనే ఉన్నాయి.అయితే ఒక రాజకీయ పార్టీ స్వచ్ఛందంగా తన సంస్థాగత మరియు ఎన్నికల వ్యవస్థలో అర్థవంతమైన ప్రాతినిధ్యానికి నిజాయితీగా కట్టుబడటం --- ఇది ఒక ముఖ్యమైన ప్రజాస్వామిక సంస్కరణ" అని ఆయన స్పష్టం చేశారు. ఈ చొరవ కేవలం రిజర్వేషన్ విధానం మాత్రమే కాదని, మహిళలతో రాజకీయ అధికారాన్ని పంచుకోవడానికి, నాయకత్వ అవకాశాలను కల్పించడానికి తీసుకున్న నిర్ణయాత్మక అడుగుగా అభివర్ణించారు.

### ముందు మార్గాన్ని నిర్దేశించే 21 తీర్మానాలు

మహానాడు-2026లో మహిళా సాధికారత, యువతకు ఉపాధి, సామాజిక న్యాయం, వెనకబడిన వర్గాల సంక్షేమం, సాంకేతిక ప్రగతి మరియు సమగ్ర అభివృద్ధి వంటి విస్తృత అంశాలను చర్చించే 21 కీలక తీర్మానాలు ఆమోదించబడ్డాయని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. అలాగే, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు సార్వజనిక జీవితానికి మరియు సామాజిక పరివర్తనకు చేసిన సేవలను గుర్తించి, ఆయనకు భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరే తీర్మానం కూడా సమావేశంలో ఆమోదించబడింది. వివిధ తీర్మానాలపై 88మందికి పైగా నాయకులు, పార్టీ ప్రతినిధులు చర్చలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అత్యంత వాస్తవికమైన మరియు సమగ్రమైన చర్చావేదికగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

### మహానాడు సందేశాన్ని ప్రతి ఇంటికి చేర్చాలి

మహానాడు విజయం పార్టీ నూతన సంస్థాగత ప్రయాణానికి ముగింపు కాదు, నిజానికి ఇది ఒక కొత్త ప్రారంభమని స్పష్టం చేస్తూ, పార్టీ కార్యకర్తలు సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను, పార్టీ విజయాలను, అభివృద్ధి దృక్పథాన్ని మరియు సైద్ధాంతిక నిబద్ధతలను ప్రతి ఇంటికీ తీసుకెళ్ళాలని పల్లా కోరారు.

అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత మరియు యువతకు అవకాశాలకు సంబంధించిన అంశాలపై ప్రజలలో చురుకైన చైతన్యాన్ని కలిగించాలని కార్యకర్తలను ఉత్సాహపరిచారు.

### ప్రపంచ తెలుగుదేశం కుటుంబానికి కృతజ్ఞతలు

తన ప్రసంగాన్ని ముగిస్తూ, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్, పార్టీ నాయకులు, తృణమూల స్థాయి కార్యకర్తలు, సాంకేతిక బృందాలు మరియు ప్రపంచమంతటా ఉన్న తెలుగుదేశం కుటుంబ సభ్యులందరికీ పల్లా శ్రీనివాసరావు హృదయపూర్వక కృతజ్ఞతలు అర్పించారు. వారి సమష్టి కృషే మహానాడు-2026ను చారిత్రాత్మక విజయంగా మలిచిందని ఆయన అన్నారు. "మహానాడు-2026లో ప్రత్యక్షమైన పరిమాణం, స్ఫూర్తి మరియు భాగస్వామ్యం -తెలుగుదేశం ఉద్యమం యొక్క శాశ్వత బలాన్ని మరోసారి పునరుద్ఘాటించాయి. ఈ చారిత్రాత్మక సమావేశాన్ని వాస్తవంగా నిజం చేయడంలో తోడ్పడిన ప్రతి కార్యకర్తకు, ప్రతి సమర్థకుడికి శుభాకాంక్షలు, ధన్యవాదాలు. ఈ విజయం మీ అందరిది" అని పల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు.

---

# ధరల స్థిరీకరణపై దృష్టి

- బహిరంగ మార్కెట్ ధరలపై నిరంతర సమీక్షకు ఆదేశాలు
- ఖరీఫ్ సన్నద్ధతపై వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల సమన్వయం
- ప్రాధాన్య వరి రకాల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు
- ధరల స్థిరీకరణపై మంత్రుల కమిటీ 8వ భేటీ



అమరావతి (చైతన్యరథం): ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటు ధరల్లో లభించేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో ధరల మార్పులను నిత్యం సమీక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ధరల స్థిరీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ 8వ సమావేశం శుక్రవారం సచివాలయంలో జరిగింది. సమావేశంలో మంత్రుల కమిటీ సభ్యులు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ, పప్పులు, బియ్యం, వంట నూనెలు, టమోటా, ఉల్లిపాయల వంటి నిత్యావసర వస్తువుల డిమాండ్, రిటైల్ హోల్‌సేల్ మార్కెట్ ధరల పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ ప్రభావంతో కొంతమేర ధరలు పెరిగినా, వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉందన్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా వంటనూనెల ధరలు పెరిగిన నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజలకు అందుబాటు ధరల్లో లభించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### ఖరీఫ్-2026 సీజన్‌కు ముందస్తు సన్నద్ధత

రాబోయే ఖరీఫ్ సీజన్ దృష్ట్యా వ్యవసాయ, పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నాయని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, మనోహర్ తెలిపారు. రైతులు ప్రాధాన్యత కలిగిన వరి వంగడాలను సాగు చేసేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. డిమాండ్ తక్కువ ఉన్న వరి రకాల సాగువల్ల ధాన్యం కొనుగోళ్ల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 1010, పీఆర్-126 వంటి రకాలలో అధిక శాతం నూక వస్తుండటంతో వినియోగానికి అనుకూలంగా లేక పోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని వివరించారు. ఈ అంశంపై క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తి అవగాహన కల్పించేలా యంత్రాంగానికి సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. వచ్చే మూడు నెలల్లో ధరలను అదుపులో ఉంచేందుకు అవసరమైన ముందస్తు చర్యలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చామని, మార్కెట్ పరిస్థితులను ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని మంత్రులు తెలిపారు. కార్యక్రమంలో ఎక్స్-అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, పౌర సరఫరాల కమిషనర్ కె.కన్నబాబు, పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీ ఎస్ ఢిల్లీ రావు, ఆయిల్ ఫెడ్ ఎండీ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతలో కీలక అడుగు



టీడీపీ మహానాడు సాక్షిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ నోటి నుంచి వెలువడిన మహిళలకు 33శాతం రిజర్వేషన్ విధానం చరిత్రాత్మక ప్రకటన ఏపీలోనే గాక జాతీయ స్థాయి రాజకీయాల్లో కీలక మార్పునకు నాంది పలకబోతోంది. మంత్రి లోకేష్ చేసిన ఈ ప్రకటన ఒక సంచలనం. కేవలం కాగితాలకో, ప్రచారానికో పరిమితం కాకుండా... పార్టీ అంతర్గత నిర్మాణంలో, 2029 సార్వత్రిక ఎన్నికల టికెట్ల కేటాయింపులో దీనిని ఆచరణలో అమలు చేయాలని ఆయన కృతనిశ్చయంతో ఉన్నారు. తాజాగా హైబ్రిడ్ విధానంలో జరిగిన టీడీపీ మహానాడు– 2026 ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన చారిత్రాత్మక నిర్ణయంగా నిలిచిపోతుందనడంలో అతిశయోక్తి లేదు. 'స్త్రీ శక్తి' ప్రధాన థీమ్‌గా జరిగిన మహానాడులో 33శాతం రిజర్వేషన్ల అంశం టీడీపీ నిబద్ధతకు నిదర్శనం. ఇది కేవలం ఒక నినాదంగా కాదు... భారతదేశ భవిష్యత్తుపై ఒక నిబద్ధతగా ఉండాలి. మాకు మరింత మంది మహిళా చట్టసభ సభ్యులు కావాలి.. మరింత మంది మహిళా నాయకులు కావాలి.. మరింత మంది మహిళా విధాన నిర్ణేతలు కావాలి. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును మహిళలు భుజం భుజం కలిపి నడిపిస్తారు. ఇది మా సంకల్పం... ఇది మా బాధ్యత... ఇది మా కమిట్‌మెంట్ అంటూ లోకేష్ చేసిన ప్రసంగం మహిళా లోకంలో గూస్ బంప్స్ తెప్పించింది.

## టీడీపీలోనే మహిళలకు గౌరవం

2024 అసెంబ్లీ ఎన్నికల్లో 22మంది మహిళలను శాసనసభకు పంపడం ద్వారా మహిళలపై తమకున్న అపారమైన గౌరవాన్ని చాటుకుంది. రాష్ట్ర, జాతీయ కమిటీల్లో మహిళలకు ప్రాధాన్యమిచ్చిన పార్టీ లోక్‌సభ నియోజకవర్గాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల నియామకాల్లో సైతం 25 స్థానాలకు గాను 5చోట్ల మహిళలకు అధ్యక్ష పదవులను కట్టబెట్టింది. మహిళలకు ఆర్థికంగా, రాజకీయంగా అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో పార్టీ మహానాడులో ప్రత్యేకంగా మహిళా సాధికారతపై చర్చలు చేపట్టింది. మహిళలను గౌరవించిందీ, అవకాశాలనిచ్చిందీ, ఆత్మస్థైర్యం నింపిందీ తెలుగుదేశం పార్టీనే.



స్త్రీ అంటే వ్యక్తి కాదు... శక్తి అని నమ్మిన పార్టీ టీడీపీయే. మహిళా విశ్వవిద్యాలయం, మహిళలకు ఆస్తిలో వాటా, వితంతువులకు పింఛన్లు, స్థానిక సంస్థలు, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు తీసుకొచ్చిన పార్టీ టీడీపీ. నాడు కావలి ప్రతిభా భారతిని దేశంలోనే తొలి దళిత మహిళా అసెంబ్లీ స్పీకర్‌గా చేసిన ఘనత తెలుగుదేశానికి





చెందుతుంది. 2024 ఎన్నికల్లో 22 మంది మహిళా ఎమ్మెల్యేలకు అవకాశమిచ్చి క్యాబినెట్‌లో మహిళలకు గౌరవప్రదమైన ప్రాతినిధ్యమిచ్చిన పార్టీ తెలుగుదేశం మాత్రమే.

## సాహసోపేతమైన అడుగు

తాజాగా పార్లమెంట్‌లో బిల్లు పాసైనా... అవ్వకపోయినా పార్టీ తరపున వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33శాతం సీట్లు కేటాయిస్తామని లోకేష్ ప్రకటించడం దేశవ్యాప్తంగా ఇతర రాజకీయ పార్టీల్ని ఆలోచింపచేస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా మంత్రి నారా లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయం కచ్చితంగా ఒక కీలకమైన, సాహసోపేతమైన అడుగు. మహిళల రాజకీయ సాధికారతకు ఇది నాంది అనే చెప్పాలి. స్థానిక సంస్థలంటే మున్సిపాలిటీలు, పంచాయతీల్లో మహిళలకు రిజర్వేషన్లు ఉన్నప్పటికీ, చట్టసభల్లో 33% రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించడం సాధారణ విషయం కాదు. టీడీపీ ఈ నిర్ణయాన్ని పూర్తిగా అమలు చేస్తే అది దేశంలోనే ఒక ట్రెండ్ సెట్టర్ అవుతుంది. నేటి రాజకీయాల్లో మహిళా ఓటర్ల పాత్ర అత్యంత కీలకం. పార్టీ పదవుల్లో మహిళలకు పెద్దపీట వేయడం ద్వారా మహిళా లోకంలో పార్టీ పట్ల నమ్మకం మరింత బలపడుతుంది. కేవలం పురుషాధిక్యత ఉన్న స్థానాల్లోకి చదువుకున్న, సమర్థులైన మహిళలు రాజకీయాల్లోకి రావడానికి ఒక గొప్ప అవకాశం అవుతుంది. గతంలో చాలా పార్టీలు ఇలాంటి ప్రకటనలు చేసినప్పటికీ క్షేత్రస్థాయికి వచ్చేసరికి కేవలం నామమాత్రపు పదవులకే మహిళలను పరిమితం చేశాయనే విమర్శలున్నాయి.

## షాడోల నీడ పడొద్దు

కీలకమైన నిర్ణయాత్మక పదవుల్లో సైతం మహిళలకు 33% ఇస్తే దీనికి పూర్తి సార్థకత చేకూరుతుంది. మహిళలకు పదవి ఇచ్చి, వారి వెనుక ఉండి భర్తలో, తండ్రులు వహించే 'షాడో రాజకీయం' జరగకుండా చూసుకోవాలి. రాబోయే ఎన్నికల్లో నిజంగానే 33శాతం సీట్లను మహిళా అభ్యర్థులకే కేటాయించి వారి గెలుపు కోసం పార్టీ గట్టిగా కృషి చేసినప్పుడే ఈ నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుంది. మహానాడులో మంత్రి లోకేష్ ప్రకటించినట్టుగా 33శాతం రిజర్వేషన్లు అమలుచేస్తే ఏపీలో 175 అసెంబ్లీ సీట్లలో 58 సీట్లను మహిళలకు కేటాయించాలి. అదే లోక్‌సభ విషయానికి వస్తే 25 లోక్‌సభ సీట్లలో 8 సీట్లు మహిళలకి కేటాయించాల్సి ఉంటుంది. ఇటీవల పార్లమెంటులో ప్రతిపాదించిన చట్టం ప్రకారం ఆమోదం పొంది ఉంటే 33 శాతం మహిళా రిజర్వేషన్లు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు వర్తించేవి. దురదృష్టవశాత్తు ఆ బిల్లు తిరస్కరణకు గురైంది. దేశవ్యాప్తంగా తదుపరి జరగబోయే నియోజకవర్గాల పునర్విభజన, జనాభా గణన ప్రక్రియ పూర్తయిన తర్వాత మళ్లీ బిల్లు ప్రవేశపెట్టి, పాసైతేనే ఈ రిజర్వేషన్లు కార్యరూపం దాలుస్తాయి. ఇది 2029 సార్వతిక ఎన్నికల్లోగా ప్రాక్టికల్‌గా సాధ్యమయ్యే పరిస్థితులు కనిపించచట్లేదు. ఈ నేపథ్యంలో పార్లమెంటులో చట్టం ఆమోదం పొందినా, పొందకపోయినా తెలుగుదేశం పార్టీ 33శాతం మహిళలకు రిజర్వ్ చేసేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి లోకేష్ చేసిన ప్రకటన యావత్ మహిళాలోకానికి అతి పెద్ద శుభవార్త.

జి.సత్యనారాయణరాజు
జర్నలిస్ట్
9030880709



# మహిళా సాధికారతకు టీడీపీ చారిత్రాత్మక నిర్ణయం

## మహిళలను ఓటర్లుగా కాదు... నాయకత్వ శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యం: హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టీకరణ

అమరావతి (చైతన్య రథం): మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే కట్టుబడి పనిచేస్తోందని, మహిళలకు రాజకీయంగా మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా చట్టసభల్లో 33 శాతం టికెట్లు కేటాయించాలని మహానాడు వేదికగా పార్టీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. శుక్రవారం అమరావతిలో పాత్రికేయులతో మాట్లాడిన ఆమె, మహిళలను కేవలం ఓటర్లుగానే కాకుండా, సమాజ నిర్మాణంలో కీలక భాగస్వాములు, నిర్ణయాధికారులు, నాయకత్వ శక్తిగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో తెలుగుదేశం పార్టీ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.

భారతీయ సంస్కృతిలో మహిళలకు అత్యున్నత స్థానం ఉన్నప్పటికీ, ఒక దశలో మహిళలను వంటింటికే పరిమితం చేయాలనే సంకుచిత భావజాలం సమాజంలో పెరిగిందని ఆమె పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో మహిళలకు సమాన హక్కులు, గౌరవప్రదమైన స్థానం కల్పించేందుకు మహానేత నందమూరి తారక రామారావు చారిత్రాత్మక సంస్కరణలు తీసుకువచ్చారని గుర్తుచేశారు. మహిళలకు కుటుంబ ఆస్తుల్లో సమాన హక్కులు కల్పించిన తొలి నాయకుడు ఎన్టీఆరేనని, అనంతరం దేశవ్యాప్తంగా అదే దిశగా చట్టాలు రావడానికి ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. మహిళా విద్యాభివృద్ధికి ప్రత్యేక మహిళా విశ్వవిద్యాలయాల ఏర్పాటు వంటి నిర్ణయాలు ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే రాజకీయాల్లో కూడా వారికి అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని ఎన్టీఆర్ ఎంతో ముందుగానే గుర్తించారని హోంమంత్రి పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా వేలాది మహిళలు ప్రజాప్రతినిధులుగా ఎదిగే అవకాశాలు లభించాయని తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థిక సాధికారతకు మరింత బలం చేకూర్చారని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా డ్వాక్రా సంఘాల ద్వారా గ్రామీణ మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దారని అన్నారు. నేడు ఏ ప్రభుత్వం వచ్చినా డ్వాక్రా వ్యవస్థను కొనసాగించకుండా ఉండలేని పరిస్థితి ఏర్పడిందంటే, ఆ వ్యవస్థ బలాన్ని అర్థం చేసుకోవచ్చన్నారు. మహిళలు కేవలం ఉద్యోగాలు కోరుకునే స్థాయిలో కాకుండా, ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పంతో పనిచేస్తున్నారని తెలిపారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.

అదే విధంగా మహానాడు వేదికగా ప్రకటించిన చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ నిర్ణయం మహిళల రాజకీయ సాధికారతకు కొత్త దిశను నిర్దేశించిందని హోంమంత్రి స్పష్టం చేశారు. మహిళలు కేవలం ఓటు హక్కు వినియోగించుకునే స్థాయిలోనే కాకుండా, ప్రజా విధానాలను రూపొందించే స్థాయికి ఎదగాలని తెలుగుదేశం పార్టీ ఆకాంక్షిస్తోందన్నారు. మహిళలకు సరైన అవకాశాలు, ప్రోత్సాహం కల్పిస్తే వారు రాజకీయాలు, పరిపాలన, విద్య, వ్యాపారం సహా అన్ని రంగాల్లో అసాధారణ ప్రతిభ కనబరచగలరని ఆమె పేర్కొన్నారు. మహానాడు కేవలం రాజకీయ కార్యక్రమం మాత్రమే కాదని, అది కార్యకర్తల భావోద్వేగాలకు ప్రతీక అని హోంమంత్రి తెలిపారు.

తీవ్రమైన ఎండలను సైతం లెక్కచేయకుండా భారీ




సంఖ్యలో మహిళలు మహానాడులో పాల్గొనడం పార్టీపై మహిళలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. మహిళల గౌరవం, భద్రత, ఆర్థికాభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో కూడా కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

# ప్రజా సంక్షేమమే అజెండాగా.. మహానాడు నిర్వహణపై మంత్రి కొల్లు రవీంద్ర

- మహిళలకు 33 శాతం రిజర్వేషన్ టీడీపీ చిత్తశుద్ధికి నిదర్శనం
- ప్రపంచవ్యాప్తంగా 24 లక్షలమంది హాజరు హర్షణీయం
- అభివృద్ధిపై మేం చర్చిస్తుంటే.. వినాశనంపై జగన్ దృష్టి పెట్టాడు
- ప్రజలు ఛీకొట్టినా.. జగన్‌లో పశ్చాత్తాపం లేదంటూ ఎద్దేవా

మచిలీపట్నం (చైతన్య రథం): రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే అజెండాగా రెండు రోజులపాటు మహానాడు జరిగిందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈమేరకు మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. "స్వర్గీయ నందమూరి తారకరామారావు 44 సంవత్సరాల క్రితం మహానాడుకు శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మూడు రోజులపాటు పండుగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నాం. రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం మహానాడులో చర్చించి తీర్మానాలు చేసుకుంటాం. రెండు రోజులపాటు జరిగిన మహానాడు కార్యక్రమం దిగ్విజయమైంది. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు పొదుపు పాటించడం భాగంగా హైబ్రిడ్ మోడ్‌లో మహానాడు నిర్వహించాం. 1875 క్లస్టర్లలో 21 దేశాల నుండి దాదాపు 24 లక్షల మంది కార్యకర్తలు మహానాడును వీక్షించడం పార్టీపై కార్యకర్తలకున్న నిబద్ధతకు నిదర్శనం. రెండు రోజుల మహానాడులో సుమారు 21 తీర్మానాలు ప్రవేశపెట్టి క్షుణ్ణంగా చర్చించాం"మని మంత్రి కొల్లు వెల్లడించారు.

మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా చేసినా, చేయకున్నా పార్టీపరంగా 33 శాతం సీట్లు కేటాయించాలని నిర్ణయించాం. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ప్రతిపాదన చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, నారా లోకేశ్‌కు ధన్యవాదాలు. రాష్ట్రంలో యువత, రైతు, సాగునీటి రంగం, విద్యారంగం, సంక్షేమ పథకాలు, అభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ అభివృద్ధిపై స్పష్టంగా చర్చించామని వెల్లడించారు. రాష్ట్రం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ మహానాడులో



చర్చించి నిర్ణయాలు తీసుకుంటుంటే.. జగన్ రెడ్డి అదే సమయంలో దుర్మార్గాలకు తెరలేపాడు. క్రిమినల్ మైండ్ సెట్ ఉన్న వ్యక్తి ఏం చేస్తాడో, ఎంతటి పైశాచికత్వాన్ని చాటుకుంటాడో తెలిపేందుకు నిన్న వారి సభ నిర్శనం. వైసీపీ నాయకులతో ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేయించాడు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని తీర్మానం చేస్తే దాని గురించి మాట్లాడడు. ఎందుకంటే.. సొంత తల్లి, చెల్లిని క్షోభపెట్టిన జగన్‌రెడ్డి మహిళల గురించి ఆలోచిస్తాడనుకోవడం పిచ్చితనం. ఇంట్లో ఉన్న ఆడబిడ్డలకే న్యాయం చేయకపోగా, ఎప్పుడు ఏం చేస్తాడోనని ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతుకుతున్నారు. అలాంటి వ్యక్తి రాష్ట్రంలోని మహిళలకు ఏదో మేలు చేస్తాడని ఆలోచించడం అర్థరాహిత్యమని దుయ్యబట్టారు. రాష్ట్రం కోసం చంద్రబాబు, లోకేశ్ నిరతంరం శ్రమిస్తున్నారు. ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ డేటా సెంటర్ ఏపీకి తీసుకొచ్చారు. అర్సెలార్ మిట్టల్ స్టీల్ తీసుకొచ్చారు. ఢిఫెన్స్ ఫైటర్ జెట్స్ తయారీ సంస్థ తెచ్చారు. రాయల్ ఎన్ ఫీల్డ్ తీసుకొచ్చారు. లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి రాష్ట్ర యువతకు లక్షలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు. జగన్ ఏం చేశాడు? ఐదేళ్ల అధికారంలో ఉండి వందలాది పరిశ్రమలను తరిమేయడం తప్ప సాధించింది ఏమైనా ఉందా? అని వైసీపీని మంత్రి కొల్లు నిలదీశారు. "గతంలో అమ్మేయాలి, నాశనం చేయాలని జగన్ రెడ్డి ప్రయత్నించిన విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రూ.11 వేల కోట్లు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడిది. విశాఖ రైల్వే జోన్‌కు భూములు కూడా ఇవ్వకుండా వేధించాడు. కానీ మేము భూములు ఇవ్వడంతో అక్కడ పనులు ప్రారంభించారు. రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబు, లోకేశ్ గురించి మీడియా ముందుకొచ్చి గంటలు మాట్లాడి ఏం సాధిస్తావ్? ప్రపంచం మొత్తం ఏపీవైపు చూసేలా చంద్రబాబు నాయుడు క్వాంటం వ్యాలీకి శ్రీకారం చుట్టారు. గతంలో ఐటీ ద్వారా సైబరాబాద్ నిర్మిస్తే.. నేడు ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ ద్వారా రాష్ట్రాన్ని ప్రపంచ పఠంపై నిలిపే ప్రయత్నం చేస్తుంటే.. మావిగన్ అంటూ దిక్కుమాలిన ఆరోపణలు చేస్తున్నాడంటూ జగన్‌పై మంత్రి కొల్ల విరుచుకుపడ్డారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేశామని, రాష్ట్రంలో తెలుగువారు ఉన్నంత కాలం ఎన్టీఆర్ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటారన్నారు. "వైసీపీ హయాంలో డీఎస్సీ నిర్వహించని జగన్‌రెడ్డి.. ప్రస్తుత డీఎస్సీలో ఏదో జరిగిపోయిందంటూ ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు. డీఎస్సీ నిర్వహించకుండా కోర్టుల్లో రకరకాల అడ్డంకులు సృష్టించినప్పటికీ.. అన్నింటిని అధిగమించి ఉద్యోగాలిస్తే వారి జీవితాలతో ఆడుకునేలా వ్యవహరించడం దిక్కుమాలిన రాజకీయం. ఉద్యోగులను వేధిస్తామంటే ఉపేక్షించం. కానిస్టేబుల్, ఏపీపీఎస్సీ ఉద్యోగాలు కూడా భర్తీ చేసి యువతకు ఉద్యోగాలిస్తామన్న హామీ సాకారం చేశామని మంత్రి కొల్లు పేర్కొన్నారు. ప్రజల్లో చిచ్చు పెట్టడమే జగన్‌రెడ్డి పైశాచిక కుట్ర. గ్రామాల్లో అభివృద్ధిని అడ్డుకోవాలనుకుంటే మాత్రం ప్రజలు సహించరని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. కార్యక్రమంలో కృష్ణా జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఎంఈగా డాక్టర్ విష్ణువర్ధన్ బాధ్యతల స్వీకారం

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర వైద్య విద్యా శాఖ నూతన డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ)గా డాక్టర్ ఎ.విష్ణువర్ధన్ పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని డీఎంఈ కార్యాలయంలో శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఎండీ (అనస్థీషియాలజీ) పూర్తి చేసిన డాక్టర్ విష్ణువర్ధన్ వైద్య విద్యా రంగంలో విశేష అనుభవం సంపాదించారు. ప్రస్తుతం కాకినాడలోని రంగరాయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా సేవలందిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధి, వైద్య సేవల మెరుగుదల కోసం అనేక విధాలుగా కృషి చేశారు. డీఎంఈగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వైద్య విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నాణ్యమైన వైద్య విద్య, ఆధునిక సౌకర్యాల కల్పన, అధ్యాపకులు, విద్యార్థుల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. ప్రభుత్వ బోధనా ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశోధనలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. విష్ణువర్ధన్‌కు ఇశా అధ్యక్షుడు డాక్టర్ చక్రరావు, యూనివర్సిటీ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ సురేష్, ఎస్ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవై రావు, మనోవైద్య నిపుణులు డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ ఠాగూర్, డాక్టర్ కర్నాటి శరత్‌లతో పాటు పలువురు వైద్యులు, అధ్యాపకులు, అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# అమరావతిలో ఇప్పటివరకూ 114 సంస్థలకు భూ కేటాయింపులు

- రాజధాని నిర్మాణ పనులకు డీజిల్ కొరత లేదు
- ఆటంకాలు లేకుండా నిర్మాణాల్లో ముందుకెళ్తున్నాం
- అమరావతిలో భూముల కోసం ముంబయి సినీ పరిశ్రమవాళ్లు వచ్చారు
- భూములు కేటాయింపులకు ఫైనాన్సియల్ షీట్, బ్యాలెన్స్ షీట్ అడుగుతున్నాం
- సచివాలయంలో మీడియాతో మంత్రి నారాయణ



అమరావతి (చైతన్య రథం): అమరావతిలో ఇప్పటివరకూ మొత్తం 114 సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు..వీటిలో చాలా సంస్థలు తమ నిర్మాణాలను ప్రారంభించాయని చెప్పారు..రాజధానిలో భూముల కేటాయింపునకు సంబంధించిన మంత్ర వర్గ ఉపసంఘం ఆన్ లైన్ లో సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు నారాయణ,పయ్యావుల కేశవ్,టీజీ భరత్,కందుల దుర్గేశ్,కొల్లు రవీంద్ర,సంధ్యా రాణి తో పాటు సీఆర్డీఏ కమిషనర్ విజయరామరాజు హాజరయ్యారు. సమావేశం ముగిసిన తర్వాత మంత్రి నారాయణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. "అమరావతిలో ఇప్పటివరకూ 114 సంస్థలకు 1269 ఎకరాలు కేటాయించాం. వీటిలో 70 ప్రభుత్వ సంస్థలు, 44 ప్రైవేటు సంస్థలున్నాయి. భూములు కేటాయించిన వాటిలో బ్యాంకులు 16, ఉద్యోగుల ఇళ్ల కోసం 8 బ్యాంకులకు, విద్యాసంస్థలు 22, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు 13, కేంద్ర ప్రభుత్వ సంస్థలు 17, వైద్య సంస్థలు 7, హోటల్స్ 14, క్రీడా సంస్థలు 2, ఇతర సంస్థలు 5 ఉన్నాయని నారాయణ వివరించారు.

**ఇక నిర్మాణాల దశను చూస్తే..**

20 సంస్థలు నిర్మాణం కొనసాగుతుండగా, 9 సంస్థలు నిర్మాణం పూర్తయ్యాయి. 18 సంస్థలు నగదు చెల్లించే దశలో, 25 సంస్థలు అగ్రిమెంట్ దశలో, మరో 38 సంస్థలు డిజైన్ల దశలో ఉన్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. భూములు కేటాయించిన 114 సంస్థల్లో 3 సంస్థలు వేర్వేరు కారణాలతో రద్దు చేసుకున్నాయి. వీటిలో జీఆర్టీ హోటల్స్, స్పెండర్, ఐఆర్‌సీటీసీ (ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్) సంస్థలున్నాయి. ఐఆర్సీటీసీ కొత్తగా ఎక్కడా నిర్మాణాలు చేపట్టకూడదని తీసుకున్న పాలసీ నిర్ణయంలో భాగంగా కేటాయింపును రద్దు చేసుకున్నట్టు మంత్రి నారాయణ తెలిపారు. ఇక భూముల కేటాయింపు కోసం 16 సంస్థలు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. ఆయా సంస్థలకు కేటాయింపులపై ఆసక్తి వ్యక్తీకరణ లేదా రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ ద్వారా ముందుకు వెళ్తామన్నారు. శుక్రవారం జరిగిన సబ్ కమిటీ సమావేశంలో జీవీ ఎస్టేట్స్ హెటల్స్‌కు గతంలో కేటాయించిన స్థలానికి బదులు వేరే ప్రాంతంలో కేటాయించామని, హైదరాబాద్ ఎడ్యుకేషనల్ అకాడమీకి బ్రాండ్ మార్పునకు ఆమోదం తెలిపినట్లు మంత్రి చెప్పారు. ఏపీహెచ్ఆర్డీఐ, ఏపీ పబ్లిక్ లైబ్రరీస్, తెలుగు కల్చరల్ సెంటర్, సబ్సిడరీ ఇంటిలిజెన్స్ బ్యూరో సంస్థలకు గతంలో కేటాయించిన విస్తీర్ణంలో మార్పులు చేయడంతోపాటు స్థలం కూడా మార్పు చేసినట్లు మంత్రి చెప్పారు..

**డీజిల్ ఎఫెక్ట్ రాజధానిపై లేదు..**

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులతో రాజధాని నిర్మాణానికి ఎలాంటి ఇబ్బంది లేదని మంత్రి నారాయణ స్పష్టం చేసారు. రాజధాని పనుల్లో ఉపయోగిస్తున్న మెషినరీకి డీజిల్ కొరత లేకుండా ఆయా కాంట్రాక్ట్ సంస్థలు చర్యలు తీసుకున్నాయని మంత్రి చెప్పారు.

**అమరావతి నిర్మాణాలకు ఆటంకం లేదు**

దేశంలో భారీ నిర్మాణాలకు కొంత విరామం ఇవ్వాలని మంత్రి నారాయణ అందరికీ సూచించారు. అయితే అమరావతి రాజధాని కాబట్టి కొనసాగిస్తున్నామన్నారు. ఇప్పటికే ఇక్కడ నిర్మాణాల్లో కొన్ని చాలావరకూ పూర్తి కాగా, మరికొన్ని మధ్యలో ఉన్నాయన్నారు. రాజధాని కోసం 29 వేలమంది రైతులు ఎంతో ఆశతో ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు ఇచ్చారని, గత ఐదేళ్లలో అమరావతి ఆగిపోయిందని, ప్రస్తుతం ఎంతో వేగంతో నిర్మాణం కొనసాగుతుందన్నారు.

**అమరావతిలో భూములు కోసం ముంబయి సినీ ప్రముఖులు వినతి**

అమరావతిలో తమకు భూకేటాయింపులు చేయాలని ముంబైనుంచి సంజయ్ దత్‌లాంటి వారు కోరారని మంత్రి చెప్పారు. అయితే ఎవరికి భూములు కేటాయించాలన్నా ముందుగా డీపీఆర్‌తోపాటు వారి ఆర్థిక పరిస్థితి అనగా బ్యాలెన్స్ షీట్, ఫైనాన్సియల్ షీట్ చూసిన తర్వాత నిర్ణయం తీసుకుంటున్నా మన్నారు. ఒకసారి భూకేటాయింపులు చేసిన తర్వాత ఆర్థిక ఇబ్బందులతో నిలిపివేస్తే ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# టెక్స్‌టైల్స్ హబ్‌గా ఏపీ

- కేంద్ర జౌళి మంత్రి గిరిరాజ్ సింగ్
- నార ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహం
- 2030 నాటికి 350 బిలియన్ డాలర్ల టెక్స్‌టైల్స్ ఉత్పత్తుల ఎగుమతుల లక్ష్యం
- బ్రాండింగ్ మాస్టర్ చంద్రబాబు
- మోడి, చంద్రబాబు విజనరీ లీడర్లు: కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీలో అభివృద్ధి పరుగు: మంత్రి సవిత
- గత ప్రభుత్వం రప్పా రప్పా తీసుకొస్తే...
- కూటమి ప్రభుత్వం టెక్స్‌టైల్స్, అపెరల్ పాలసీకి శ్రీకారం చుట్టింది
- చేనేత, హస్త కళాకారులకు 365 రోజులపాటు ఉపాధి కల్పిస్తామని హామీ






విజయవాడ (చైతన్య రథం): ఏపీని టెక్స్ టైల్స్ హబ్‌గా అభివృద్ధి చేయనున్నామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా అభివృద్ధి చేయనుందని కేంద్ర జౌళి మంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు. 2030నాటికి 350 బిలియన్ డాలర్ల టెక్స్ టైల్స్ ఉత్పత్తుల ఎగుమతులను లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బ్రాండింగ్‌కు మాస్టర్ సీఎం చంద్రబాబు అని, ఆయన నేతృత్వంలో అమరావతి నిర్మాణం తథ్యమన్నారు. మోడీ, చంద్రబాబు విజనరీ నాయకులని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రాను నిర్మిస్తామని రాష్ట్ర చేనేత, జౌళి మంత్రి ఎస్. సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం నూతన టెక్స్‌టైల్స్, అపెరల్ పాలసీ తీసుకొస్తే, గత ప్రభుత్వ పాలకులు రప్పా రప్పా పాలసీ అమలు చేశారంటూ వైసీపీని విమర్శించారు. విజయవాడలో ఓ హోటల్‌లో రాష్ట్రంలో చేనేత, జౌళి శాఖ, సెంట్రల్ సిల్క్ బోర్డు అధికారులతో కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో చేనేత, హస్తకళల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. చేనేత, హస్త కళాకారులకు 365 రోజులపాటు ఉపాధి కల్పిస్తూనే, పర్యావరణ పరిరక్షణకు నార ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. అరటి, పైనాపిల్, చెరకు నారలతో ఉత్పత్తుల తయారీకి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఏపీని టెక్స్‌టైల్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలన్న కూటమి ప్రభుత్వ లక్ష్యానికి కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. 2030నాటికి దేశంనుంచి 350 బిలియన్ డాలర్ల టెక్స్ టైల్స్ ఉత్పత్తుల ఎగుమతులను లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

**బ్రాండింగ్ మాస్టర్ సీఎం చంద్రబాబు**

సీఎం చంద్రబాబు అంటేనే గుర్తుకొచ్చేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు. దేశాభివృద్ధిలో చంద్రబాబు పాత్ర ప్రశంసనీయమన్నారు. ప్రధాని నరేంద్రమోడి, సీఎం చంద్రబాబు విజనరీ నాయకులున్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అమరావతి రాజధాని నిర్మాణం తథ్యమన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటోందన్నారు.

**పెట్రోల్ ధరలు మనదేశంలోనే స్వల్ప పెరుగుదల**

పశ్చిమాసియా, రష్యా –ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఇంధన ధరలు అమాంతంగా పెరిగాయని కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లోకంటే ఇండియాలోనే పెట్రోల్, డీజిల్ ధరలు స్వల్పంగా పెరిగాయన్నారు. భారత్‌లో లీటర్‌పై రూ. 10లు పెరిగితే, అమెరికాలో 44 శాతంమేర ధరలు పెరిగాయన్నారు. ఫ్రాన్స్, చైనాలోనూ ఇంధన ధరలు భారీఎత్తున పెరిగాయన్నారు. భారత్‌లో యువత అధికంగా ఉందని, యువ భారత్ అండతో త్వరలోనే విశ్వ గురుగా ఆవిర్భవించనున్నామని కేంద్రమంత్రి ఆశాభావం వ్యక్తంచేశారు.


**కేంద్రం సహకారంతో నార ఉత్పత్తులకు ప్రోత్సాహం: మంత్రి సవిత**

డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏపీలో చేనేత, హస్త కళల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అరటి, చెరకు, పైనాపిల్ నారలతో ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహం అందివ్వడానికి కేంద్ర జౌళి శాఖ ముందుకొచ్చిందన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒకరిని పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా నారా ఉత్పత్తుల తయారీకి ప్రాధాన్యమిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రాను నిర్మిస్తామని మంత్రి సవిత తెలిపారు. గత ప్రభుత్వం రప్పా రప్పా పాలసీని తీసుకొస్తే, తమ ప్రభుత్వం చేనేత, హస్తకళల అభివృద్ధికి టెక్స్ టైల్స్, అపెరల్ పాలసీ తీసుకొచ్చిందన్నారు. అనంతరం కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ ను, మంత్రి సవితను చేనేత, జౌళి శాఖ, సెంట్రల్ సిల్క్ బోర్డు అధికారులు ఘనంగా సత్కరించారు. అంతకుముందు హోటల్‌లో ఏర్పాటు చేసిన చేనేత, హస్తకళల స్టాళ్లను మంత్రి సవితతో కలిసి కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ పరిశీలించారు. చేనేత, హస్త కళారూపాల తయారీ, వాటి ప్రాచుర్యం గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# 20 నెలల్లో వెలిగొండ టన్నెల్స్‌లో 5.2 కి.మీ లైనింగ్ పనులు చేశాం

- టిబిఎం మెషిన్ తొలగించే పనులు చేపట్టాం
- 5నెలల్లో ఫీడర్ కెనాల్ రిటైనింగ్ వాల్ పూర్తి చేశాం
- సీజన్ ఆరంభానికి నల్లమల రిజర్వాయర్ నింపుతాం
- ఆగస్టులో చంద్రబాబు చేతులమీదుగా పోలవరం ఎడమ ప్రధాన కాల్వ ప్రారంభం
- పనుల్లో జాప్యం జరిగితే కఠిన చర్యలు తప్పవు
- నీటి పారుదల మంత్రి నిమ్మల రామానాయుడు
- వెలిగొండ, పోలవరం ఎడమ ప్రధాన కాల్వ పనులపై వీడియో కాన్ఫరెన్స్



అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలోనే వెలిగొండ ప్రాజెక్టు పనుల్లో భాగంగా టన్నెల్-2లో క్లిష్టమైన 5.2 కి.మీ లైనింగ్ పనులు పూర్తి చేశామని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం వెలిగొండ ప్రాజెక్టు, పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల పురోగతిపై అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి చేయాలని, అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులను ఆదేశించారు.

వెలిగొండ ప్రాజెక్టు పనుల్లో భాగంగా హెడ్ రెగ్యులేటర్ల రిటైనింగ్ వాల్, వింగ్స్, రిటర్న్ పనులు పూర్తయ్యాయని, క్రిష్ణా నదికి వరద వచ్చేనాటికి అప్రోచ్ ఛానెల్‌లో ఉన్న లక్షా ఎనభైవేల క్యూబిక్ మీటర్ల మడ్‌తోపాటు, టన్నెల్-1లో ఉన్న మక్ తొలగింపు పనులు సైతం పూర్తి చేయాలని అందుకు తగ్గట్లు మెషినరీ, మేన్ పవర్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. టన్నెల్-2లో మిగిలి ఉన్న బెంచింగ్ పనులు జూన్ 10కల్లా పూర్తికావాలని, మిగిలిన 1.7 కి.మీ లైనింగ్, జూలై చివరి నాటికి పూర్తి చేయాలని ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. టన్నెల్-2లో చిక్కుకున్న 175 మీటర్ల టిబిఎం మెషిన్ తొలగింపు కోసం ఇటీవలే కోర్టు స్టే ఎత్తేయడంతో, ఈ మిషన్ తొలగింపు పనులు చేపట్టామని, రెండు నెలల్లో టిబిఎం మిషన్ తొలగించేలా నిర్దిష్ట ప్రణాళికతో పని చేయాలని సూచించారు.

ఫీడర్ కెనాల్‌లో 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ పనులు జనవరిలో ప్రారంభించి నేటికి 5 నెలల్లో పూర్తి చేశామని తెలిపిన మంత్రి నిమ్మల.. కెనాల్‌లో నత్తనడకన సాగుతున్న 21 కి.మీ లైనింగ్ పనులు వేగవంతం చేయాలని అందుకు తగ్గట్లు మెషినరీ, వాహనాలు సమకూర్చుకోవాలని ఆదేశించారు. తీగలేరు కెనాల్, ఈస్టర్న్ మెయిన్ కెనాల్స్ పనులు తో పాటు పర్మనెంట్ డైవర్షన్ రోడ్డు పనులు సైతం జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేసేలా నిర్దిష్ట ప్రణాళికతో పనులు చేస్తున్నామని అధికారులు మంత్రి నిమ్మలకు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆదేశాల ప్రకారం, ఈ ఏడాది సీజన్ మొదలయ్యే నాటికి నల్లమలసాగర్ రిజర్వాయర్ నింపేలా పనులు జరుగుతున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల్లో భాగంగా నేషనల్ హైవేల క్రాసింగ్ దగ్గర జరుగుతున్న వంతెనల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలించేలా ఆగస్టులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించేనాటికి ఎడమ ప్రధాన కాలువలో పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని, పనుల్లో జాప్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను, ఏజెన్సీల ప్రతినిధులను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, జలవనరుల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, వెలిగొండ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ ప్రాజెక్టుల సిఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఏజెన్సీల ప్రతినిధులు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కామ్‌లో వేళ్లన్నీ తాడేపల్లి ప్యాలెస్ పెత్తందారుల వైపే!

- గొడ్డలి పార్టీ అధ్యక్షుడి చుట్టూవున్న ఇన్నర్ సర్కిల్ పాత్ర ఆధారాలు సహా బట్టబయలు
- జగన్ మాజీ పీఏ కేఎన్ఆర్ పేరిట వందల కోట్ల అక్రమాస్తుల చిట్టా లభ్యం
- కేఎన్ఆర్ భార్య ఖాతాలోకి వైసీపీ హయాంలో రూ.20 కోట్ల నగదు బదిలీ
- చంద్రబాబుది 'పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్' అయితే.. గొడ్డలి పార్టీది 'పవర్, ప్రాపర్టీ, పైసా పార్ట్నర్షిప్'
- సాక్షి పత్రికలో కథనంతో కేఎన్ఆర్ పేరిట ఆస్తులున్న మాట వాస్తవమేనని అంగీకరించినట్లే
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



విజయవాడ (చైతన్య రథం): గత గొడ్డలి పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక భారీ కుంభకోణాల్లో కెల్లా అత్యంత కీలకమైన లిక్కర్ కుంభకోణానికి సంబంధించిన విస్తుపోయే వాస్తవాలు ఒక్కొక్కటిగా ఆధారాలతో సహా బయటపడుతున్నాయని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ధ్వజమెత్తారు. రాజ్ కసిరెడ్డి మొదలుకొని గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి చుట్టూ ఉండే ఇన్నర్ సర్కిల్ కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, గోవిందప్ప బాలాజీల పాత్ర ఇప్పటికే స్పష్టమైందని, తాజాగా జగన్‌రెడ్డికి 'షాడో'లాంటి మరో కీలక వ్యక్తి పాత్ర వెలుగులోకి వచ్చిందని వెల్లడించారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గొడ్డలి పార్టీలో ఎవరిని అడిగినా జగన్‌రెడ్డి నీడ ఎవరంటే చెప్పే ఏకైక సమాధానం 'కేఎన్ఆర్' అన్నారు. ప్రాథమిక విచారణలోనే లిక్కర్ కుంభకోణం విలువ దాదాపు రూ.3,500 కోట్లుగా తేలిందని, ఇన్ని వేల కోట్ల ప్రజాధనం రకరకాల వ్యక్తుల ఖాతాల్లోకి ఎలా మళ్లిందో ఆధారాలు బయటపడ్డాయన్నారు. నాడు ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా అన్నీ తానై వ్యవహరించిన వాసుదేవరెడ్డి ఖాతాల్లోకి వెళ్లిన సొమ్ముల వివరాలు కూడా లభ్యమయ్యాయన్నారు. జగన్ ఆత్మ కేఎన్ఆర్ ఆస్తుల చిట్టా, ఆయన.. ఆయన భార్య బ్యాంకు ఖాతాల్లో జరిగిన లావాదేవీలు చూస్తే ఎవరికైనా కళ్లు బైర్లు కమ్మడం ఖాయమన్నారు. నారా చంద్రబాబు నాయుడు పేదరికంలేని సమాజ నిర్మాణానికి పీ-4 ('పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) పథకాన్ని తెస్తే.. గొడ్డలి పార్టీ అక్రమాస్తుల కోసం పీ-4 ('పవర్, ప్రాపర్టీ, పైసా పార్ట్నర్షిప్') పథకం అమలు చేసి.. అడ్డగోలుగా ఆస్తులు సంపాదించారని దుమ్మెత్తిపోశారు. కేఎన్ఆర్ భార్య బ్యాంక్ ఖాతా పరిశీలిస్తే.. 2019 నుండి 2024 మధ్య కాలంలోనే దాదాపు రూ.20 కోట్లమేర భారీ లావాదేవీలు జరిగాయని, వీటన్నింటికీ త్వరలోనే పూర్తి సమాధానం చెప్పాల్సి ఉంటుందని పట్టాభిరామ్ హెచ్చరించారు. ప్రస్తుతం ఈ వ్యవహారంపై 'సిట్' విచారణ జరుపుతోందన్నారు. ఇదే కాదు, 2019-24 మధ్యకాలంలో జగ్గయపేట పరిసరాల్లో 40 ఎకరాలకు పైగా, తిరుపతిలో 10 ఎకరాలతోపాటు దర్శి, భోగాపురంవంటి ప్రాంతాల్లో ఎకరాలకు ఎకరాలు భూములు కొల్లగొట్టారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కెఎన్నార్ అక్రమ సామ్రాజ్యం విస్తరించింది. బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, కడప, తిరుపతివంటి నగరాల్లో హైక్లాస్ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, ఇళ్లు కొనుగోలు చేశారు. గ్రాములు కాదు.. ఏకంగా 2 కిలోల బంగారం ఈయన తవ్వకాల్లో బయటపడింది. వాళ్ల అవినీతి రోత పత్రిక సాక్షిలో.. 'కేఎన్ఆర్ 2003లోనే జర్నలిస్ట్‌గా, ఎడిషన్ ఇంచార్జ్‌గా చేస్తూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవారని, ఆ వ్యాపారాల ద్వారానే చట్టబద్ధంగా ఆస్తులు కొన్నారు' అని రాశారు. అంటే, కేఎన్ఆర్ ఖాతాల్లోకి రూ.20 కోట్లు రాలేదనికానీ, తిరుపతి, జగ్గయపేట, భోగాపురంలో భూములు లేవనికానీ, నగరాల్లో విల్లాలు, ఫ్లాట్లు లేవనికానీ ఆ పత్రిక ఎక్కడా ఖండించలేదు. దీనర్థం ఆ ఆస్తులన్నీ ఉన్నాయని వాళ్లే ఒప్పుకున్నట్టు. నెలకు రూ.10 నుండి 15 వేల జీతానికి పని చేసే ఒక జర్నలిస్టు, కేవలం ఐదేళ్ల పీఏ పదవిని అడ్డం పెట్టుకుని ఇన్ని వందల కోట్ల రూపాయల క్యాష్, విల్లాలు, అపార్ట్‌మెంట్లు, కిలోల కొద్దీ బంగారం ఎలా పోగేస్తాడని పట్టాభిరామ్ ప్రశ్నించారు. ఈ పకోడీ పేపర్ రాసే రాతలను నమ్మడానికి ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. లిక్కర్ కుంభకోణం ద్వారా వచ్చిన దోపిడీ సొమ్మే పీఏల ఖాతాల్లోకి చేరిందని, దీనిపై 'సిట్' విచారణలో మరిన్ని నిజాలు బయటకు వస్తాయని స్పష్టం చేశారు.

ఒక జర్నలిస్టు జీతానికి పనిచేస్తూ.. ఇన్ని ఆస్తులు ఎలా సంపాదించాలో కేఎన్ఆర్‌ను విజయవాడ ప్రెస్ క్లబ్‌కు పిలిపించి రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులందరికీ 'ట్రైనింగ్' ఇప్పించమనండి. తప్పు చేసి దొరికిపోయాక సమర్థించుకోవడానికి కొంచెమైనా సిగ్గుండాలని ధ్వజమెత్తారు. కేఎన్ఆర్ చేసిన ఆ 'చిన్న చిన్న వ్యాపారాలు' ఏంటో చెప్పాలని నిలదీశారు. "ఆయన ఏమైనా తాడేపల్లి ప్యాలెస్ గేటు బయట పునుగుల బండి పెట్టాడా? లేక సాయంత్రం పూట బజ్జీలు, పకోడీలు అమ్మి రూ.20 కోట్ల క్యాష్ సంపాదించాడా? ఏం వ్యాపారాలు చేసి ఇవన్నీ కొట్టేసారు?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆస్తులన్నీ అకస్మాత్తుగా 2019-2024 మధ్య కాలంలోనే ఎలా వచ్చాయని పట్టాభి ప్రశ్నించారు. జగన్‌రెడ్డి చేసిన ప్రతి అవినీతిలో, ప్రతి పాపంలో కేఎన్ఆర్ భాగస్వామి అని.. చీప్ లిక్కర్ స్కామ్, గంజాయి దందా, భూకబ్జాలు, తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా జరిగిన ప్రతి దందా సొమ్మే కేఎన్ఆర్ భార్య ఖాతాలోకి చేరిందని, అందుకే ఇప్పుడు సిట్ అధికారులు మనీ ట్రైల్ లావాదేవీలను ఆధారాలతో సహా బయటపెడుతుంటే గొడ్డలి పార్టీ నేతలెవ్వరూ కిక్కురుమనడం లేదని ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి పీఏ కేఎన్ఆర్ 2019 తర్వాత అకస్మాత్తుగా దేశంలోనే అత్యధికంగా కార్లు అమ్మే ఒక లగ్జరీ హై-ఎండ్ కంపెనీ కార్ల షోరూమ్‌కే యజమాని అయిపోయాడని విమర్శించారు. ఇవన్నీ తాడేపల్లి ప్యాలెస్ బినామీ సామ్రాజ్యానికి నిదర్శనాలని, సిట్ విచారణలో ఈ పాపాల చిట్టా అంతా త్వరలోనే పూర్తిగా తేలుతుందని స్పష్టం చేశారు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పీఏల పదవులకు కొత్త అర్థాలు వచ్చాయని పట్టాభిరామ్ విమర్శించారు. కేఎన్ఆర్ అంటే పొలిటికల్ అసిస్టెంట్, పర్సనల్ అసిస్టెంట్ కాదు.. ఆయన తాడేపల్లి కొంపలో ఒక 'పర్సెంటేజ్ అసిస్టెంట్'! పెద్దబాస్ జగన్ రెడ్డి చాంబర్ తలుపు తీసేది ఈయనే. లోపలికి ఎవరైనా వెళ్లాలంటే ముందు బయట ఉన్న ఈ పూజారిని, ఈ 'ఆత్మ'ను ప్రసన్నం చేసుకోవాలి. 'నా పర్సెంటేజ్ నాది.. లోపలికి వెళ్లి నీ లెక్క నువ్వు చూసుకో' అంటూ బయట కూర్చొని వసూళ్లకు పాల్పడ్డారు. తాడేపల్లి ప్యాలెస్‌లో ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలతోపాటు నేనూ ఉన్నానంటూ కేఎన్ఆర్ లిక్కర్ సిండికేట్ దగ్గరనుండి భారీగా లాగాడని ఆరోపించారు. అలా లాగి ఇవాళ అడ్డంగా దొరికిపోయాడన్నారు. దేశాన్నే కుదిపేస్తున్న ఈ భారీ లిక్కర్ కుంభకోణాన్ని తవ్విన కొద్దీ.. అవినీతి వేళ్లన్నీ తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నాయని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీలో రోజు మొరిగే నేతలకు తాము ఒకటే హెచ్చరిక చేస్తున్నామని, ఈ వ్యవహారం కేవలం పీఏ కేఎన్ఆర్‌తో ఆగిపోయేది కాదని పట్టాభి హెచ్చరించారు.

కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వంలా అడ్డగోలుగా అక్రమ కేసులు పెట్టదని.. సిట్ అధికారులు చాలా పద్ధతి ప్రకారం, స్టెప్ బై స్టెప్ అన్ని ఆధారాలు, మనీ ట్రైల్ సేకరిస్తున్నారని చెప్పారు. అతి త్వరలోనే ఈ అవినీతి విచారణ పీఏను దాటి, వెనుక ఉన్న అసలు బాస్ జగన్‌రెడ్డి మెడకు చుట్టుకోవడం ఖాయమని కొమ్మారెడ్డి హెచ్చరించారు. కేఎన్ఆర్ అక్రమాస్తులన్నీ ఆన్ పేపర్ రికార్డయి ఉన్నాయి. ఆయన, ఆయన భార్య బ్యాంకు ఖాతాల్లోకి డబ్బు ఎలా వచ్చిందో 'మనీ ట్రయల్' స్పష్టంగా ఎస్టాబ్లిష్ అయింది. ప్రతి ఒక్క ప్రాపర్టీకి సంబంధించిన డాక్యుమెంట్లు అధికారుల చేతిలో ఉన్నాయి. నిన్న సిట్ అధికారులు కూర్చోబెట్టి అడిగేసరికి కేఎన్ఆర్ సమాధానం చెప్పలేకపోయాడు. అందుకే వాళ్ల పత్రికలో 'చిన్న చిన్న వ్యాపారాలంటూ దిక్కుమాలిన బిల్డప్‌లు ఇస్తూ సిట్ దర్యాప్తును వాళ్లే సర్టిఫై చేశారు. గత ఐదేళ్ల కాలంలో గొడ్డలి పార్టీ తెచ్చిన నాసిరకం మద్యంవల్ల కొన్ని వేలమంది పేదలు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. "కేఎన్ఆర్ ఖాతాల్లోకి చేరిన ఆ రూ.20 కోట్లు సాదాసీదా సొమ్ము కాదు.. వేలాది ప్రజల ప్రాణాలను గాలిలో కలిపేసి విషపూరిత మద్యం స్కాంలో సంపాదించిన 'రక్తపు సొమ్ము'. ప్రజల రక్తంతో తడిసిన ఆ పాపపు సొమ్ముకు కచ్చితంగా కఠినమైన శిక్షలు పడి తీరాల్సిందే. ఈ పాపాత్ములను అస్సలు వదలవద్దని రాష్ట్ర ప్రజలంతా ముక్తకంఠంతో కోరుకుంటున్నారు" అని ఆయన అన్నారు. ఆధారాలతో సహా తాము వేస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక గొడ్డలి పార్టీ నేతలు ఇంకా ఊరికే మొరుగుతున్నారని పట్టాభిరామ్ దుయ్యబట్టారు. ఇకనైనా ఆ మొరగడం మానేసి చేసిన పాపాలను ఒప్పుకోవాలని హితవు పలికారు. ఈ భారీ లిక్కర్ కుంభకోణంలో అన్ని ఆధారాలు దొరికిపోయినందున, త్వరలోనే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. పీఏ కేఎన్ఆర్ ఖాతాలోకి వెళ్లిన సొమ్ము వెనుక ఉన్న అసలు సూత్రధారి గొడ్డలి పార్టీ అధ్యక్షుడేనని.. ఆధారాలన్నీ చూపడం లేదా? అని కొమ్మారెడ్డి ప్రశ్నించారు.

# విద్యతోనే పేదరికాన్ని జయించగలం

- **పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సంక్షేమం, భద్రతకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు**
- **విద్యా శాఖలో మంత్రి లోకేశ్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు**
- **పి-4 ద్వారా పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం సీఎం చంద్రబాబు అహర్నిశలూ శ్రమిస్తున్నారు**
- **సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**




విజయవాడ (చైతన్యరథం): పేద విద్యార్థుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో సాంఘిక సంక్షేమ హాస్టల్స్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాల విద్యార్థులు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, సిబ్బందికి 2025-26 సంవత్సరానికి ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకులు సాధించినందుకు సన్మాన కార్యక్రమాన్ని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పించి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చదువే జీవితాన్ని మార్చగల శక్తివంతమైన సాధనమన్న మంత్రి, అభివృద్ధికి కులాలు అడ్డంకి కావని, విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాస్టళ్లలో శానిటేషన్, నాణ్యమైన ఆహారం, వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యా శాఖలో మంత్రి లోకేష్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని... ఆయన ప్రవేశపెట్టిన '100 డేస్ యాక్షన్ ప్లాన్' ఫలితంగా గురుకులాలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల ఆడపిల్లలకు సురక్షిత వాతావరణంలో నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియట్‌ల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన 165 మంది రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులను, 132 మంది హాస్టల్ విద్యార్థులను ప్రభుత్వం ఘనంగా సన్మానించిందని చెప్పారు.

విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని... 3.53 లక్షల మంది ఎస్సీ విద్యార్థులకు రూ.917 కోట్లు, 2.51 లక్షల మంది ప్రీ-మెట్రిక్ విద్యార్థులకు రూ.320 కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. హాస్టళ్ల మరమ్మతులు, అదనపు మరుగుదొడ్లు, కొత్త భవనాల నిర్మాణానికి వందల కోట్ల రూపాయలు కేటాయించినట్టు తెలిపారు. విద్యార్థుల భద్రత కోసం హాస్టళ్లలో సీసీ కెమెరాలు, శానిటేషన్ కోసం ప్రత్యేక అవుట్ సోర్సింగ్ వ్యవస్థ, ఆరోగ్య పరిరక్షణ కోసం ఆధునిక సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. హెడ్ ఆఫీస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ఐఐటీ, నీట్ కోచింగ్ కేంద్రాల సంఖ్యను 3 నుంచి 10కి పెంచి కొత్తగా ఎక్సలెన్స్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది 187 మంది విద్యార్థులు వివిధ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించారన్నారు. గీతం ఇన్‌స్టిట్యూట్స్ సహకారంతో 600 మంది సోషల్, ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులకు ఉన్నత విద్య, వసతి, ఫీజులను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలియజేశారు. విద్య ద్వారానే సమాజంలో పేదరికాన్ని రూపుమాపగలమన్నారు. పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. పి-4 ద్వారా సమాజంలో పేదరిక నిర్మూలనకు సీఎం కృషి చేస్తున్నారని వివరించారు.

రాష్ట్ర స్థాయిలో మొదటి, రెండు, మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో పాటు వరుసగా రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు నగదు బహుమతులు అందజేశారు. జిల్లా స్థాయి టాపర్లను కూడా ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో సత్కరించారు. అత్యుత్తమ ఫలితాల సాధనకు విశేష కృషి చేసిన అధికారులు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులను ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర, జిల్లా స్థాయి టాపర్లు, అధికారులు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు తదితరులు కలిపి మొత్తం 297 మందికి అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం చేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎంఎం నాయక్, APSWREIS కార్యదర్శి వి.ప్రసన్న వెంకటేష్, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.లావణ్యవేణి, అడిషనల్ డైరెక్టర్ సునీల్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సెకండరీ ఆసుపత్రుల కోసం 238 మంది వైద్యుల నియామకం

- **148 మంది స్పెషలిస్టులు, 90 మంది జనరల్ వైద్యుల నియామకానికి మంత్రి ఆమోదం**
- **నెలరోజుల్లో భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం**



అమరావతి (చైతన్యరథం): వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల ఖాళీలను భర్తీ చేయడంపై దృష్టి పెట్టిన కూటమి ప్రభుత్వం మరో 238 మంది వైద్యులను సెకండరీ ఆసుపత్రుల్లో నియమించాలని నిర్ణయించింది. సామజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రుల్లో వీరి నియామకాలకు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం ఆమోదం తెలిపారు. డైరెక్టర్ అఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబుతో వివిధ ఆసుపత్రుల అవసరాలను జిల్లాల వారీగా మంత్రి చర్చించారు. ప్రాధాన్యతల మేరకు 148 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు (స్పెషలిస్టులు) మరో 90 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు (జనరల్)ను తక్షణం నియమించాలని మంత్రి నిర్ణయించారు.

డీఎస్సీల ద్వారా భర్తీ: స్థానికంగా పనిచేయడానికి ఉత్సాహంతో భర్తీ ప్రక్రియకు స్పందన బాగా ఉంటుందన్న ఉద్దేశంతో ఈ 238 మంది వైద్యులను జిల్లాల వారీగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో పనిచేసే డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ (డీఎస్సీ)ల ద్వారా ఈ నియామకాలను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

వేతన వివరాలు: ఈ 238 మంది వైద్యులను సంవత్సర కాలం పాటు కాంట్రాక్ట్ పద్ధతిన నియమిస్తారు. పీజీ చేసిన స్పెషలిస్ట్ వైద్యులకు నెలకు రూ.1,10,000, జనరల్ ఎంబీబీఎస్ వైద్యులకు నెలకు రూ.61,960/- ప్రభుత్వం చెల్లిస్తుంది.

జిల్లాల వారీగా చేపట్టనున్న వైద్యుల నియామకాల వివరాలు

నెల్లూరు, శ్రీసత్యసాయి, అనంతపురం: ఒక్కొక్క జిల్లాకు 13 మంది చొప్పున. పోలవరం, కోనసీమ, ఏలూరు జిల్లాలు: 11మంది చొప్పున, పార్వతీపురం, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, తిరుపతి: 10మంది చొప్పున, తూర్పు గోదావరి, ప్రకాశం, మార్కాపురం, కర్నూలు: 9 మంది చొప్పున, అల్లూరి సీతారామరాజు, చిత్తూరు, అన్నమయ్య: 8 మంది చొప్పున, అనకాపల్లి, పశ్చిమ గోదావరి, పల్నాడు, నంద్యాల: ఏడుగురు చొప్పున, శ్రీకాకుళం, కాకినాడ, కడప: ఆరుగురు చొప్పున... విజయనగరం జిల్లాలో ఐదుగురు, గుంటూరు జిల్లాలో నలుగురు, విశాఖపట్నం జిల్లాలో ఒకరిని నియమిస్తారు.

## దోష రహిత ఓటర్ల జాబితా ధ్యేయంగా 'సర్'

- **ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ఆరోగ్యకర ఓటర్ల జాబితా కీలకం**
- **అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటం 'సర్' ప్రక్రియ ప్రాథమిక ఉద్దేశం**
- **క్షేత్రస్థాయిలో ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్ల పాత్ర ముఖ్యం**
- **'సర్' స్ఫూర్తికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది నిబద్ధతతో సేవలందించాలి**
- **ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) కార్యదర్శులు సంతోష్‌కుమార్ దూబే, నవీన్‌కుమార్**



విజయవాడ (చైతన్యరథం): ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ఆరోగ్యకర ఓటర్ల జాబితా కీలకమని, దోష రహిత ఓటర్ల జాబితా లక్ష్యంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రణాళికాయుత కృషి జరుగుతోందని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) కార్యదర్శులు సంతోష్‌కుమార్ దూబే, నవీన్‌కుమార్ పేర్కొన్నారు. 'సర్' ప్రక్రియ సన్నద్ధత, సమీక్షా సమావేశం శుక్రవారం విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ఆడిటోరియంలో జరిగింది. ఇందులో ఈసీఐ కార్యదర్శులు సంతోష్‌కుమార్ దూబే, నవీన్‌కుమార్, అండర్ సెక్రటరీ శీష్‌రామ్, రాష్ట్ర సీఈవో కార్యాలయ అడిషనల్ సీఈవో ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశతో పాటు ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల జాయింట్ కలెక్టర్లు, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు పాల్గొన్నారు. 'సర్' ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై ఈసీఐ సెక్రటరీలు దిశానిర్దేశం చేశారు. 'సర్' ప్రక్రియకు సన్నద్ధత, అధికారులు, సిబ్బందికి శిక్షణ, రాజకీయ పార్టీలతో సమావేశాలు, ఎన్యూమరేషన్ ఫారాల (ఈఎఫ్) జనరేషన్, ప్రింటింగ్, ఈఎఫ్‌ల అందజేత, బీఎల్‌వో కిట్లు గురించి వివరించారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, ఓటర్ల మ్యాపింగ్ గురించి తెలియజేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి జూన్ 5 నుంచి 14వ తేదీ వరకు సన్నద్ధత కార్యకలాపాలు జరుగుతాయని... జూన్ 15 నుంచి జులై 14 వరకు బీఎల్‌వోల ద్వారా ఇంటింటి సర్వే జరుగుతుందని వివరించారు. జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని.. ఆ తర్వాత వీటిని పరిష్కరించి ఈ ఏడాది సెప్టెంబరు 22న తుది జాబితాను ప్రచురిస్తామని చెప్పారు.

### 'సర్' ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

ఈసీఐ సెక్రటరీ సంతోష్‌కుమార్ దూబే మాట్లాడుతూ అర్హులను ఓటరు జాబితాలో ఉండేలా చేయడంతో పాటు అనర్హులు, మృతులు, శాశ్వతంగా వలసవెళ్లిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉండటం వంటి వారి ఓట్లను తొలగించి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా లక్ష్యంగా 'సర్' ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి పారదర్శకతకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీలు, భాగస్వామ్యపక్షాల సహకారంతో ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) తప్పనిసరిగా ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలన్నారు. సర్వే సమయంలో బీఎల్‌వోలు తమ వద్ద తగినన్ని ఫారం-6, 7, 8 తదితరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం గరిష్ఠంగా 1,200 మంది ఓటర్లకు మాత్రమే పరిమితం కావాలని.. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై నిబంధనల ప్రకారం హేతుబద్ధీకరణ జరగాలన్నారు. ఈ సమగ్ర సవరణ ప్రక్రియను గడువులోగా ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు.

### అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలి

ఈసీఐ సెక్రటరీ నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలను లోపరహితంగా, పారదర్శకంగా తీర్చిదిద్దడమే 'సర్' ప్రక్రియ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ ప్రక్రియను పరిమితమైన కాల వ్యవధితో పూర్తిచేయాల్సి ఉన్నందున అధికారులు, సిబ్బంది పూర్తి సమర్థతతో, బాధ్యతాయుతంగా పనిచేసి నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి చిన్న పొరపాట్లకు కూడా తావు లేకుండా అత్యంత కచ్చితత్వంతో ఈ ప్రక్రియను నిర్వహించాలన్నారు.

రాష్ట్ర సీఈవో కార్యాలయ అదనపు సీఈవో ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా 'సర్' ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కొత్త జిల్లాల ఏర్పాటు దృష్ట్యా ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు చొరవ చూపుతున్నామన్నారు. తుది ప్రతిపాదనలను త్వరలోనే ఎన్నికల సంఘం ఆమోదానికి పంపిస్తామన్నారు. 'సర్' ప్రక్రియ సజావుగా సాగేందుకు వీలుగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ముమ్మరంగా జరుగుతోందన్నారు. ఈ బృహత్తర కార్యక్రమం కోసం నియమితులైన ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లకు ఇప్పటికే సమగ్రమైన శిక్షణ ఇచ్చామన్నారు. బీఎల్‌వోలకు ఐడీ కార్డుల పంపిణీ పూర్తయిందన్నారు. ఈ ప్రక్రియపై ఇప్పటికే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారి సహకారం కోరామన్నారు. పౌరులు, రాజకీయ పార్టీలు 'సర్' ప్రక్రియ జయప్రదం కావడానికి సహకరించాలని, ఏవైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ నెంబరు 1950ని సంప్రదించాలని కోరామన్నారు.

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి సర్వసన్నద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇది చాలా కీలకమైన ప్రక్రియ అని, ఈసీఐ ఎంతో ప్రతిష్టాత్మకంగా, సమగ్రమైన రీతిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై దీని ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని నిబద్ధతతో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# యువత భవిష్యత్తును చీకట్లోకి నెట్టిన చరిత్ర జగన్ కుటుంబానిది

- **కూటమి ప్రభుత్వంపై బురదజల్లడమే జగన్ రెడ్డి ఏకైక లక్ష్యం**
- **నిరుద్యోగుల్లో గందరగోళం సృష్టించడానికే టీచర్ నియామకాలపై జగన్ కొత్త డ్రామా**
- **రాష్ట్రంలో యువత బాగుపడటం చూడలేకే జగన్ తన పార్టీ నేతలను విద్యా శాఖ డైరెక్టర్ మీదకు దాడికి పంపారు**
- **వైఎస్సార్ హయాంలో 2006 డీఎస్సీలో ఓఎంఆర్ షీట్లు దిద్ది కోట్ల రూపాయల కుంభకోణానికి తెరలేపింది జగన్ కుటుంబం కాదా?**
- **జగన్ హయాంలో గ్రూప్-1 పరీక్ష పేపర్లను ఇళ్లల్లో పనిచేసే వాళ్లు, ఆటో డ్రైవర్లతో దిద్దించి 160 మంది అధికారుల భవిష్యత్తును అంధకారం చేశారు**
- **కడప జడ్పీలో ఫేక్ కారుణ్య నియామకాల స్కామ్ చేసి 15 మంది అక్రమ ఉద్యోగుల తొలగింపునకు కారణమైంది వైఎస్సార్‌సీపీనే**
- **ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

మంగళగిరి (చైతన్యరథం): 'ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయిన మొదటి రోజు నుంచే వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అశాంతి, అనిశ్చితి సృష్టించాలని కుట్రలు పన్నుతున్నారు. మళ్లీ ఎప్పుడు అధికారంలోకి వచ్చి దోపిడీ చేయాలా, లక్షల కోట్లు సంపాదించాలా అనే ఆలోచనతోనే ఆయన బతుకుతున్నారు' అని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో లబ్ధి పొందడం కోసం జగన్ మతాల మధ్య, కులాల మధ్య గొడవలు పెట్టాలని చూశారు. కానీ ఏ కులం, ఏ మతం వారూ ఆయన మాటలు నమ్మలేదు, రెచ్చిపోలేదన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

'ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో లక్షలాది ఉద్యోగాలు తెచ్చి నిరుద్యోగులను ఆదుకోవాలని చూస్తుంటే.. వారిలో గందరగోళం సృష్టించడానికి జగన్ కొత్త డ్రామా మొదలుపెట్టారని విమర్శించారు. దాదాపు సంవత్సరం క్రితం 16,347 మంది ఉపాధ్యాయుల నియామకాలు పూర్తయి వారంతా విధుల్లో ఉన్నారు. అవినీతి జరిగితే 10, 20 రోజుల్లోనే బయటపడేది. ఏడాది తర్వాత కూడా పేద, మధ్య తరగతి అభ్యర్థులు నీతిగా ఉద్యోగాలు చేస్తుంటే, వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా గత 3-4 రోజులుగా జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. "ఈ 16,347 మందిలో ఎవరైనా ఒకరు.. మేము లంచం ఇచ్చి లేదా రాజకీయ రికమండేషన్‌తో ఉద్యోగం సాధించామని మీతో అన్నారా?" అని జగన్మోహన్



రెడ్డిని రాంభూపాల్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు.

విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కేవలం 148 రోజుల్లోనే ఈ మెగా నియామక ప్రక్రియను పూర్తి చేశారు. ప్రజల మధ్య, అభ్యర్థుల కుటుంబ సభ్యుల సమక్షంలో పండుగ వాతావరణంలో నియామక పత్రాలు ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జరిగిన ఈ పారదర్శక ప్రక్రియ చూసి రాష్ట్రం పులకించిపోయింది. ఉద్యోగాలు రాని మిగతా నిరుద్యోగుల్లో కూడా "లోకేష్‌బాబు నాయకత్వంలో ఖాళీలన్నీ భర్తీ అవుతాయి, కష్టపడి చదివితే మాకూ ఉద్యోగం వస్తుంది" అనే నమ్మకం, ఆశ చిగురించింది. రాష్ట్రంలో యువత బాగుపడటం చూడలేకనే జగన్ తన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను విద్యా శాఖ డైరెక్టర్ మీద దాడికి పంపించారని మండిపడ్డారు. నిరుద్యోగులపై జగన్‌కు ఎంత కక్ష ఉందో దీని ద్వారా అర్థమవుతోందన్నారు. గతంలో వైఎస్సార్ హయాంలో జరిగినట్లుగా కాకుండా, ఈసారి పరీక్షలను అత్యంత రహస్యంగా, సమర్థవంతంగా 'కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్' పద్ధతిలో నిర్వహించామని స్పష్టం చేశారు. ఎక్కడా చిన్న పేపర్ లీక్ గానీ, కాపీయింగ్ గానీ జరగడానికి ఆస్కారం లేకుండా నిర్వహించిన ఈ పరీక్షలపై మార్కుల వివరాలు ఇవ్వలేదని అబద్ధాలు ప్రచారం చేయడం సిగ్గుచేటని భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

మొదటి ర్యాంక్ వచ్చిన 'నవీన్' అనే అభ్యర్థికి ఉద్యోగం ఇవ్వలేదంటూ చేస్తున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. మిగతా అభ్యర్థుల మాదిరిగానే నవీన్‌కు కూడా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం విద్యాశాఖ అధికారులు మెసేజ్ పంపారు. కానీ సదరు అభ్యర్థే వెరిఫికేషన్‌కు రాలేదు. రాని వ్యక్తికి ప్రభుత్వం ఎలా ఉద్యోగం ఇస్తుంది? ఇదే విషయాన్ని గ్రీవెన్స్ కమిటీకి, అటు కోర్టుకు కూడా విద్యా శాఖ స్పష్టంగా వివరించింది. అభ్యర్థి రానప్పుడు దానికి ప్రభుత్వం ఎలా బాధ్యత వహిస్తుందని ప్రశ్నించారు. స్పోర్ట్స్ కోటాలో అవకతవకలు జరిగాయంటూ ఏదో ఒక 'కాల్ రికార్డ్' పట్టుకుని తప్పుడు కూతలు కూస్తున్న వారికి రాంభూపాల్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. స్పోర్ట్స్ కోటా కింద ఎంతమంది క్రీడాకారులకు టీచర్ ఉద్యోగాలు ఇచ్చామో ఆ లిస్ట్ మొత్తాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెడతాం. వారిలో ఒక్కరంటే ఒక్కరైనా నకిలీ (ఫేక్) సర్టిఫికెట్‌తో ఉద్యోగం సాధించారని నిరూపించగలరా? నిరూపిస్తే మేం సమాధానం చెబుతాం, దమ్ముంటే వెరిఫై చేసుకోండి అని ఛాలెంజ్ చేశారు. ప్రతిపక్షాలు చూపిస్తున్న ఆడియో కాల్‌లోని 'బొంతా రోశయ్య' అనే వ్యక్తి పెద్ద మోసగాడని, ఒక హ్యాబిచువల్ క్రిమినల్ అని ఆధారాలతో సహా బయటపెట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ నోటిఫికేషన్ ఇచ్చినా.. నిరుద్యోగులను ట్రాప్ చేయడం ఇతని నైజం. "నాకు ఢిల్లీలో తెలుసు, రాష్ట్రంలో పెద్దలు తెలుసు" అని నమ్మించి ఒక్కొక్కరి దగ్గర లక్షలు వసూలు చేయడం ఇతని అలవాటు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన 'సచివాలయం ఉద్యోగాల' సమయంలోనూ ఇతగాడు ఇలాగే అభ్యర్థులకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశాడు. అప్పట్లో శ్రీకాకుళం జిల్లా అధికార యంత్రాంగం ఇతనిపై కేసు పెట్టి జైల్లో కూడా వేసింది. ప్రస్తుత టీచర్ నియామకాల్లో రాయన సురేష్ అనే వ్యక్తికి ఫోన్ చేసి 15 లక్షలు డిమాండ్ చేసిన విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం సీరియస్ అయింది. 25-08-2025 నాడే ఫిర్యాదు నమోదు చేసి, కాల్ డేటాను సమగ్రంగా పరిశీలించి, సదరు క్రిమినల్‌పై కేసు పెట్టి రిమాండ్‌కు పంపాం. ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశాం.

2004 నుంచి 2009 వరకు జగన్మోహన్ రెడ్డి తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2006లో రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ పరీక్షలు నిర్వహించారు. కడప జిల్లాలో పరీక్షలు ముగిసి, ఓఎంఆర్ షీట్ల మూల్యాంకనం పూర్తయిన తర్వాత... అభ్యర్థుల జీవితాలను నాశనం చేస్తూ మీ మేనమామలు, సమీప బంధువులు, రక్తసంబంధీకులు కోట్లాది రూపాయల కుంభకోణానికి తెరలేపింది వాస్తవం కాదా? అని సూటిగా ప్రశ్నించారు. ఈ దారుణమైన కుంభకోణంపై కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నెం.12/07 నమోదైంది. ఇద్దరు డిప్యూటీ డీఈవోలు (ఎల్లారెడ్డి, సత్యనారాయణమూర్తి), ముగ్గురు ఉపాధ్యాయులతో కలిపి మొత్తం ఐదుగురు ప్రభుత్వ ఉద్యోగులపై కేసులు పెట్టారు. అప్పుడు మీ తండ్రే ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి ఆ అధికారాన్ని అడ్డం పెట్టుకుని కేవలం ఉద్యోగులను మాత్రమే బలిపశువులను చేసి... వెనుక ఉండి నడిపించిన మీ కుటుంబ సభ్యులను, మేనమామలను కేసుల నుంచి లీగల్‌గా తప్పించుకునేలా చేశారని ఆరోపించారు.

2018లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రూప్-1 నోటిఫికేషన్ ఇస్తే... ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. పేపర్లను ఏ విధంగా దిద్దించారో చూసి ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదు, భారతదేశంలోని అఖిల భారత సర్వీస్ అధికారులు కూడా ముక్కున వేలేసుకున్నారు. దీంతో ఈ రోజు 160 మందికి పైగా గ్రూప్-1 అధికారుల భవిష్యత్తు అంధకారంలో పడింది. కోర్టు ఆదేశాల ప్రకారం వారిని నాన్-ఫోకల్ పోస్టులకు బదిలీ చేయాల్సి వచ్చింది. ఆయా కుటుంబాల్లో గందరగోళానికి కారణం జగన్మోహన్ రెడ్డి కాదా? జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగానే కడప జిల్లా పరిషత్‌లో జరిగిన కారుణ్య నియామకాల్లో మరో దారుణమైన స్కామ్‌కు తెరలేపారు. ఆయా కుటుంబాల్లో ఎవరూ చనిపోకపోయినా... మీ పార్టీ మంత్రులు, శాసనసభ్యుల అండదండలతో, అధికారుల వత్తాసుతో 15 మందికి ఫేక్ కారుణ్య నియామకాలు ఇచ్చారు. ఒక్కొక్కరి దగ్గర 10 నుంచి 20 లక్షల రూపాయల వరకు లంచాలు దండుకుని ఈ అక్రమ ఉద్యోగాలు కట్టబెట్టారు. దీనిపై సమగ్ర విచారణ జరగడంతో... సదరు అక్రమ ఉద్యోగులందరినీ మూడు రోజుల క్రితమే ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేశారు.

2024 ఎన్నికలకు కొద్దిరోజుల ముందు నాటి వైసీపీ విద్యా శాఖ మంత్రి, ప్రభుత్వం కలిసి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దాదాపు 2వేల మంది టీచర్ల బదిలీలకు డైరెక్ట్ ఆర్డర్లు ఇచ్చారు. ఈ బదిలీల వెనుక ఏకంగా 50 కోట్ల లంచాలు చేతులు మారాయి. కానీ అంతలోనే ఎన్నికల కోడ్ రావడంతో ఆ ఆర్డర్లు ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిపై సమగ్ర పరిశీలన జరపగా... విద్యా శాఖను ఎంతలా భ్రష్టు పట్టించారో, ఏ స్థాయిలో డబ్బులు వసూలు చేశారో ఆధారాలతో సహా దొరికిపోయారని ఆయన వెల్లడించారు. వైసీపీ హయాంలో కడపలో పెట్టిన ఆర్కిటెక్చర్ యూనివర్సిటీకి ఎలాంటి కనీస అనుమతులు తీసుకోలేదు. దాంతో అక్కడ చేరిన వందలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారి, వారు అనాథలుగా మిగిలిపోయారు. ఈ సమస్యను గుర్తించిన మంత్రి లోకేష్ గారు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, 'ఆర్కిటెక్చర్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా' నుంచి ఆ సంస్థకు అధికారిక అనుమతులు తీసుకొచ్చి విద్యార్థుల భవిష్యత్తును కాపాడారు. ట్రిపుల్ ఐటీల సమస్యలను కూడా అదే రీతిన పరిష్కరిస్తున్నారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు వస్తుంటే ఓర్వలేక ప్రతిపక్షం చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలంతా కలిసి ఛేదించాలని ఆయన పిలుపునిచ్చారు.

వైసీపీ నేతలు నిన్న విద్యా శాఖ కార్యాలయం దగ్గరకు పోయి రచ్చ చేశారు. ఏ ఒక్క నిరుద్యోగి అయినా మీతో వచ్చాడా? అర్హత ఉండి అన్యాయం జరిగిన ఒక్క అభ్యర్థినైనా మీరు మీడియా ముందుకు తీసుకురాగలిగారా? లేదు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మహానాడు జరుగుతుంటే... దాన్నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే మీరు అధికారుల దగ్గరకు చీమలదండులా పోయి వారిని బెదిరిస్తూ రచ్చ చేశారు. ఇది సభ్యత కాదు, సంస్కారమూ కాదు. చేతనైతే రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి కల్పించడం నేర్చుకోండి. అది చేతకాక, కష్టపడి ఉద్యోగాలు సాధించిన యువతలో అభద్రత సృష్టించాలని చూస్తే సమాజం, నిరుద్యోగ యువత మిమ్మల్ని ఛీకొట్టడం ఖాయమని రాంభూపాల్ రెడ్డి హెచ్చరించారు.


# ఏపీటీడీసీ పురోభివృద్ధియే లక్ష్యం

**సమీక్షా సమావేశంలో ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ**

విజయవాడ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రగతి, రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా విజయవాడలోని బెరమ్ పార్క్‌లో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఏపీటీడీసీ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంస్థ బలోపేతానికి, పర్యాటకులకు అందించే సేవల నాణ్యతను పెంచడానికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉదయం 10:30 నుండి రాత్రి వరకు సుదీర్ఘంగా సాగిన మెగా సమీక్షలో రాష్ట్రంలోని 7 డివిజన్ల డివిజనల్ మేనేజర్లు, 58మంది యూనిట్ మేనేజర్లు మరియు ఇంజనీరింగ్ విభాగ అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా అడుగులు

ఈ సందర్భంగా ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఒక్క అధికారి,




ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేసి సంస్థ ప్రతిష్టను పెంచాలి. పర్యాటకులకు అంతర్జాతీయస్థాయి వసతులు, మెరుగైన సేవలు అందించడమే మన మొదటి ప్రాధాన్యత కావాలి" అన్నారు.

సమావేశంలో ముఖ్యాంశాలు, ఆదేశాలు

ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట: సంస్థ అభివృద్ధిలో భాగస్వాములైన ఉద్యోగుల సంక్షేమానికి ఏపీటీడీసీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఛైర్మన్ స్పష్టం చేశారు. ఉద్యోగులకు ఎలాంటి అన్యాయం జరగనివ్వబోమని హామీ ఇస్తూ, ఇప్పటికే రూ.2 కోట్లకు పైగా వ్యయంతో ఉద్యోగుల సంక్షేమం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు వెల్లడించారు.

గడువులోగా పనులు పూర్తి కావాలి: ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న టూరిజం ప్రాజెక్టులు మరియు అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా, ఎక్కడా నాణ్యత లోపించకుండా పూర్తి చేయాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు.

పర్యాటకుల ఆకర్షణే ధ్యేయం: రాబోయే రోజుల్లో పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు, హోటళ్లు మరియు పర్యాటక ప్రాంతాలలో వినూత్న సేవలను అందుబాటులోకి తీసుకురావాలని మేనేజర్లకు సూచించారు. విస్తృత స్థాయి సమీక్షా సమావేశంలో ఏపీటీడీసీ ఎండీ (ఇన్‌చార్జ్) పద్మావతి, ప్రాజెక్ట్స్ ఈడీ మేక శేషగిరి, చీఫ్ ఇంజనీర్ రమణ, ఎస్.ఈ. బి. ఈశ్వరయ్య, జీఎం (హోటల్స్) హేమమాలిని, పార్థసారథి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### పోలవరం జిల్లా సమీప అడవుల్లో

# పులి సంచారంపై నిరంతర పర్యవేక్షణ

- హనుమాన్ బృందాలను అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశం
- క్షేత్రస్థాయి పర్యవేక్షణకు అటవీ శాఖ ఉన్నతాధికారులు
- అత్యాధునిక సాంకేతికత సహకారంతో పులి కదలికలపై నిఘా
- అటవీ శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష

అమరావతి (చైతన్య రథం): పోలవరం జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతంలో పెద్ద పులి సంచారం పట్ల నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అటవీ శాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. పులి కదలికలపై ఆధునిక సాంకేతికతతో కూడిన పర్యవేక్షణ వ్యవస్థలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలకు ఎప్పటికప్పుడు పులి కదలికల సమాచారం చేరవేస్తూ, అప్రమత్తం చేయాలని తెలిపారు. బుధవారం రాత్రి అటవీ సరిహద్దు చికిలింత పంచాయతీ పరిధిలోని పశువుల కొట్టాల్లో దూడలపై పులి దాడి చేసిన సంఘటనపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు అటవీ అధికారులతో సమీక్షించారు. పులి దాడిలో తొమ్మిది దూడలు మృతి చెందడం పట్ల విచారం వ్యక్తం చేశారు. పోలవరం జిల్లా పరిధిలోని అటవీ ప్రాంతంలో పులి సంచారం ఉన్నట్టు ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు తెలియజేశారు. ప్రస్తుతం తిమ్మాపురం రిజర్వ్ ఫారెస్ట్ లో పులి కదలికలను గుర్తించినట్టు, ప్రస్తుతం అటవీ ప్రాంతంలో సంచరిస్తూనే, గ్రామాలకు సమీపంగా వస్తున్నట్టు అధికారులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. అలాంటి పరిస్థితుల్లోనే అడవికి కేవలం 300 మీటర్ల దూరంలోని ఆయిల్ ఫాం తోటలో ఉన్న పశువుల పాకపై దాడి చేసినట్టు తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "పులి కదలికలపై క్షేత్ర స్థాయి సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. ఎప్పటికప్పుడు సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలి. మనుషులు, పశువుల ప్రాణాలకు ఎలాంటి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. గతంలో పులి జనారణ్యంలోకి వచ్చిన సందర్భంగా అటవీ సిబ్బంది ఎంతో చాకచక్యంగా వ్యవహరించారు.

**హనుమాన్ బృందాలతో 24 గంటల పర్యవేక్షణ**

పులి సంచరిస్తున్న అటవీ సమీప గ్రామాల్లో హనుమాన్ బృందాలతో 24 గంటల పర్యవేక్షణ ఏర్పాటు చేయండి. అవసరం అయితే అదనపు హనుమాన్ టీంలను రంగంలోకి దించండి. తీసుకుంటున్న చర్యల పట్ల



అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ స్వీయ పర్యవేక్షణ ఉండాలి. ఈ మొత్తం ఆపరేషన్ పర్యవేక్షణకు అవసరమైన పక్షంలో అటవీశాఖ కేంద్ర కార్యాలయం నుంచి సీనియర్ అధికారిని ఘటనా స్థలికి పంపాలి. అధునాతన సాంకేతికత సాయంతో ప్రతి అడుగును ట్రాక్ చేసే ఏర్పాటు చేయాలి. వన్య ప్రాణి సంరక్షణ నిబంధనల అనుగుణంగా చర్యలు ఉండాలి.

**పులి సంచార పరిసర గ్రామాల్లో అవగాహనా శిబిరాలు**

పులి సంచారం నమోదైన అటవీ పరిసర గ్రామాల్లో క్షేత్ర స్థాయి సిబ్బంది సహకారంతో నిరంతరం అవగాహన శిబిరాలు నిర్వహించాలి. గ్రామస్తులు అవసరం లేకుండా అడవుల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పశువులను అటవీ ప్రాంతానికి సమీపంగా కట్టి ఉంచడం, నిర్లక్ష్యంగా వదిలేయడం చేయకుండా రైతులకు సూచనలు ఇవ్వాలి. వన్య ప్రాణుల సంచారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాల ప్రజలతో అధికారులు సున్నితంగా, మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. బాధితులకు సకాలంలో సహాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలి. సమాచారాన్ని చేరవేయడం, ఫిర్యాదులపై స్పందించే అంశంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పశువుల ప్రాణ నష్టానికి తక్షణ పరిహారం కింద ఇప్పటికే రైతులకి కొంత మొత్తం అందజేశాం. పశు వైద్యుల నివేదిక వచ్చిన వెంటనే పూర్తి స్థాయి పరిహారం అందించే ఏర్పాటు చేస్తాం"న్నారు.

## క్రీడా రంగంలో నూతన సాంకేతిక ఆవిష్కరణలకు ప్రోత్సాహం

**స్వదేశీ సాంకేతికతతో తయారుచేసిన డెక్స్‌పాడ్స్ పరికరాన్ని ఆవిష్కరించిన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి**




అమరావతి (చైతన్యరథం): విశాఖపట్నం కేంద్రంగా పని చేస్తున్న బాట్‌ఫోర్జ్ రోబోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ క్రీడాకారుల కోసం అభివృద్ధి చేసిన డెక్స్‌పాడ్స్ పరికరాన్ని రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం సచివాలయంలోని తన చాంబర్లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సంస్థ చీఫ్ సేల్స్ ఆఫీసర్ శీలం శ్రీహర్ష మాట్లాడుతూ... రియాక్షన్ ట్రాకింగ్, స్పోర్ట్స్ పనితీరు అంచనా, శాస్త్రీయ శిక్షణ విధానాలు, ప్రతిభ గుర్తింపు క్రీడాకారుల సమగ్ర అభివృద్ధిలో డెక్స్‌పాడ్స్ వంటి ఆధునిక సాంకేతిక పరికరాలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా పూర్తిస్థాయి స్వదేశీ సాంకేతికతతో ఈ పరికరాన్ని రూపొందించామని, దేశంలోనే ఈ తరహా వినూత్న క్రీడా సాంకేతిక పరికరాల్లో ఇది ప్రత్యేకమైనదని తెలిపారు. క్రీడాకారులు, కోచ్‌లు, స్పోర్ట్స్ అకాడమీలు, విద్యా సంస్థలు, శిక్షణ కేంద్రాలకు ఈ సాంకేతికత ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రతినిధులు పేర్కొన్నారు. క్రీడల అభివృద్ధికి దోహదపడే వినూత్న సాంకేతిక పరిజ్ఞానాలను ప్రభుత్వం ప్రోత్సహించే దిశగా సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సీఈవో రాజేష్, సీటీవో చైతన్య, సీవోవో సెల్వేందర్ పాల్గొన్నారు.

# 120 ఏళ్ల నాటి వట్టి చెరుకూరు గ్రామ సమస్యకు పరిష్కారం

- శతాబ్ద కాలంగా 22(ఎ) నిషేధిత జాబితాలో ఉన్న మొత్తం గ్రామానికి మోక్షం
- 515 కుటుంబాలకు, 5వేల మంది జనాభాకు పెద్ద ఊరట
- రెవెన్యూ మంత్రి అనగాని చొరవ, సీఎం చంద్రబాబు ఆదేశాలతో తీరిన సమస్య
- ఏళ్ల తరబడి పెండింగులో ఉన్న అనేక రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తున్నామన్న మంత్రి సత్యప్రసాద్



అమరావతి (చైతన్యరథం): 120 ఏళ్ల నుంచీ 22(ఎ) నిషేధిత జాబితాలో ఉన్న గుంటూరు జిల్లాలోని మండల కేంద్రమైన వట్టిచెరుకూరు గ్రామ సమస్యను కూటమి ప్రభుత్వం పరిష్కరించింది. 1906 ఆర్ఎస్ఆర్‌లో పొరపాటుగా ఊరి ముందరి చెరువుగా పేర్కొనబడి 1908 నుంచీ రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఎ(1)(బి) ప్రకారం నిషేధిత జాబితాలో ఉన్న గ్రామం మొత్తాన్ని ఆ జాబితా నుంచి తొలగించాలని ఆదేశిస్తూ రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

వట్టి చెరుకూరు మండల కేంద్రంలోని సర్వే నెం.241-3&5(LPM NO.1101)లో గల 25.37 ఎకరాల స్థలంలో 515 కుటుంబాలు, దాదాపు 5వేలకు పైగా జనాభా వందల ఏళ్ల నుంచి ఇళ్లు నిర్మించుకుని తరతరాలుగా జీవిస్తున్నారు. వట్టిచెరుకూరు గ్రామం క్రీ.శ.1134 నుంచి ఉనికిలో ఉందని ఈ ఊర్లో ఉన్న దేవాలయాల ద్వారా వ్యక్తమైన చారిత్రాత్మక రికార్డులు తెలుపుతున్నాయి. కాకతీయ ప్రభువు ప్రతాపరుద్ర మహారాజు ఈ ఊళ్లోని రెండు దేవాలయాలైన శ్రీబ్రహ్మేశ్వర స్వామి, శ్రీగోపాలస్వామి ఆలయాలకు ఉత్సవాలు, ధూప, దీప నైవేద్యాల నిర్వహణకు నాలుగు కుంచాలు దానం చేసినట్టు క్రీ.శ.1318 నాటి ఆలయాల చారిత్రాక ఆధారాల ద్వారా తెలిసింది. 1931లో వట్టి చెరుకూరు గ్రామ పంచాయితీగా ఏర్పడింది. ఎప్పట్నుంచో నివాసం ఏర్పరుచుకుని ఉన్నవారంతా అప్పటి నుంచీ ఇంటి పన్ను కడుతూనే ఉన్నారు. అయితే 2006 ఆర్ఎస్ఆర్‌లో అంతకు ముందునుండి ఉన్న గ్రామాన్ని పరిగణలోకి తీసుకోకుండా 241 సర్వే నెంబరు కింద ఉన్న మొత్తం 112 ఎకరాలను ఊరి ముందరి చెరువుగా పేర్కొన్నారు. దీన్ని ఆధారంగా చేసుకుని రిజిస్ట్రేషన్ చట్టం 1908 ప్రకారం ఈ మొత్తం భూమిని 22ఎ(1)(బి) కింద నిషేధిత జాబితాలో ఉంచారు. అయితే గ్రామం మొత్తాన్ని నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని, రుణాలు తీసుకోవడానికి గానీ, ఆస్తులు అమ్ముకోవడానికి గానీ సమస్యగా ఉందంటూ గ్రామస్తులు చాలా కాలం పాటు వివిధ ప్రభుత్వాలకు విన్నవించుకున్నారు.

2023లో ఈ గ్రామంలో రీ సర్వే జరిగినప్పుడు గ్రామం మొత్తం 25.37 ఎకరాల్లో విస్తరించి ఉందని, ఇందులో 515 ఇళ్లతో పాటు పంచాయతీరాజ్ బిల్డింగ్, రోడ్లు ఎంపీడీవో ఆఫీసు, లైబ్రరీ, వెటర్నరీ హాస్పిటల్, హోమియోపతి హాస్పిటల్, శశ్మానవాటిక, తాగునీటి ట్యాంక్ ఇతర ప్రజావసర వసతులు కూడా నిర్మించబడి ఉన్నాయని తేల్చారు. సర్వే నెం.241లో 108.38 ఎకరాలు మాత్రమే ఉన్నాయని నిర్ధారించి గ్రామంతో పాటు ఇతర ప్రజా, ప్రభుత్వ వినియోగ భవనాలు ఉన్న 25.37 ఎకరాలను సర్వే నెంబర్లు 241-3&241-5(LPM NO.1101)గా సబ్ డివిజన్ చేశారు. మిగిలిన 83.01 ఎకరాల భూమికి వేరే సర్వే నెంబర్లు కేటాయించారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత వట్టిచెరుకూరు గ్రామ ప్రజలు తమ సమస్యను రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. 120 ఏళ్ల క్రితం నాడు జరిగిన తప్పును సరిదిద్దాలని ఆయన సంకల్పించి ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు.. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచనలతో అధికారులు వట్టిచెరుకూరు సమస్యపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదించారు. గ్రామం విస్తరించి ఉన్న సర్వే నెంబర్లు 241-3&241-5(LPM NO.1101)లో ఎటువంటి నీటి వనరులు లేవని, అక్కడ వ్యవసాయం గానీ, నీటి ఆయకట్టు గానీ లేదని, ఆ ప్రాంతంలో చిన్న నీటిపారుదల చెరువు ఏదీ లేదని, ఆ ప్రాంత నీటిపారుదల శాఖ పరిధిలో లేదని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సర్టిఫై చేసింది. 2006లో అక్కడ అప్పటికే ఉన్న గ్రామాన్ని పరిగణలోకి తీసుకోకుండా పొరపాటున సర్వే నెం.241 మొత్తాన్ని ఊరి ముందరి చెరువుగా పేర్కొన్నారని పరిశీలనలో తేలింది. కాగా గ్రామాన్ని అనుకుని ఉన్న 83.01 ఎకరాల భూమి మాత్రం చెరువుగా ఉందని పేర్కొన్నారు. దీంతో అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా వట్టిచెరుకూరు గ్రామం మొత్తం ఉన్న 25.37 ఎకరాలకు చెందిన సర్వే నెంబర్లు 241-3&241-5(LPM NO.1101)ను గ్రామ కంఠం/ గ్రామ ప్రాంత పోరంబోకుగా మార్చాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ రెండు సర్వే నెంబర్లను 22ఎ(1)(బి) నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కూడా ఉత్తర్వులు ఇచ్చారు.

**ఏళ్ల తరబడి ఉన్న రెవెన్యూ సమస్యలకు కూటమి ప్రభుత్వ పాలనలో పరిష్కారం: మంత్రి అనగాని**

జగన్ రెడ్డి అరాచక పాలనలో అస్తవ్యస్తమైన రెవెన్యూ వ్యవస్థను ఒకవైపు సంస్కరించుకుంటూ పోతూనే ఏళ్ల తరబడి ప్రజలను, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. 120 ఏళ్ల నాటి వట్టి చెరుకూరు గ్రామ సమస్యకు తమ ప్రభుత్వం పరిష్కారం చూపిందన్నారు. తీపి లేని చెరుకు పండే ప్రాంతానికి వట్టిచెరుకూరుగా పేరు స్థిరపడిందని, 120 ఏళ్లుగా ఆ గ్రామ ప్రజల జీవితాల్లో నిజంగానే తీపి లేదన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వం ఆ గ్రామ ప్రజలు తీపిని పంచుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. ఇలాగే తిరుపతి జిల్లాలోని శెట్టిపల్లి గ్రామంలోనూ 380 ఎకరాల భూమికి ఉన్న అడ్డంకులను తొలగించి 2111 మంది కుటుంబాల్లో సంతోషం నింపామన్నారు. సత్యసాయి జిల్లాలోని నల్లమడ మండలం గోపేపల్లి గ్రామంలో 20 ఏళ్లుగా పెండింగులో ఉన్న 305 ఎకరాల భూమికి పరిష్కారం చూపి రైతుల కళ్లల్లో ఆనందం నింపామన్నారు. అన్ సెటిల్డ్ ఎస్టేట్, ఈనాం గ్రామాల సమస్యలను కూడా పరిష్కరిస్తామని చెప్పారు. ఇప్పటికే 1.66 లక్షల గ్రామ సర్వీసు ఈనాం భూములు, షరతులుగల పట్టా భూములకు విముక్తి కల్పించామని, 1.9 లక్షల చుక్కల భూములకు కూడా అతి త్వరలో పరిష్కారం చూపుతామని మంత్రి సత్యప్రసాద్ చెప్పారు.

## అడవుల్లో ఉచ్చులు, ట్రాప్‌లను

# నిర్వీర్యం చేసిన అటవీ సిబ్బంది

**క్షేత్రస్థాయి అటవీ సిబ్బంది పనితీరుకు డిప్యూటీ సీఎం ప్రశంస**







రంపచోడవరం (చైతన్య రథం): 'హనుమాన్ ఫౌండేషన్ స్ఫూర్తితో వన్యప్రాణుల సంరక్షణకు అటవీ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేస్తున్నారు. ఇటీవల రంపచోడవరం అటవీ ప్రాంతంలో దుండగులు ఏర్పాటు చేసిన ఉచ్చులు, ట్రాప్‌లను పెద్ద ఎత్తున నిర్వీర్యం చేసి వన్యప్రాణుల ప్రాణాలకు పొంచి ఉన్న ముప్పును తొలగించారు' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్షేత్రస్థాయి అటవీ సిబ్బందిని ప్రశంసించారు. మూడు రోజులపాటు కఠినమైన పరిస్థితుల మధ్య శ్రమించి 242 ఉచ్చులు, 10 ఫుట్ ట్రాప్‌లు, 10 కిలోమీటర్ల పొడవున్న కరెంటు తీగలు తొలగించిన మిగిలిన సిబ్బందికి స్ఫూర్తినిస్తుంది అన్నారు. అడవుల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ పట్ల సిబ్బంది నిరంతర అప్రమత్తత, అంకితభావం ఉండాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. వేటగాళ్లనుంచి వన్యప్రాణులను రక్షించడం కూడా ఒక రెస్క్యూ ఆపరేషన్‌తో సమానమనీ, ఈ దిశగా అటవీ సిబ్బంది ఎంతో నిబద్ధతతో ముందుకు వెళ్ళాలన్నారు. రంపచోడవరం సిబ్బంది చేసిన ఈ ఆపరేషన్‌ను ఉన్నతాధికారులు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అటవీ శాఖ ఉన్నతాధికారులతో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "అటవీ సరిహద్దు ప్రాంతాల్లో నివసించే గిరిజనులు అడవులు, వన్యప్రాణుల సంరక్షణ బాధ్యతను తరతరాలుగా సంప్రదాయంగా ముందుకు తీసుకువెళ్తున్నారు. అటవీ సంపద, వన్యప్రాణుల ప్రాణాలతో ఆటలాడుకునే వ్యక్తులపట్ల కూడా గిరిపుత్రులు అప్రమత్తతతో వ్యవహరించి అటవీ శాఖకు సహకరించాలి. ఎక్కడైనా ఉచ్చులు, ట్రాప్‌లు, అనధికారికంగా ఏర్పాటు చేసిన కరెంటు వైర్లు గుర్తిస్తే తక్షణమే ఆ సమాచారాన్ని అటవీ శాఖ సిబ్బంది దృష్టికి తీసుకురావాలి. వన్యప్రాణుల వేట జీవ వైవిధ్యాన్ని, అటవీ పర్యావరణ సమతుల్యతను దెబ్బ తీస్తుంది. జీవ వైవిధ్యానికి నిలయమైన మన అటవీ వారసత్వ సంపదను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఈ దిశగా ప్రజలంతా అటవీ శాఖకు సహకరించాలని కోరుతున్నాను. ఇందులో భాగంగా అటవీ శాఖ సిబ్బంది స్థానికులతో స్నేహపూర్వకంగా మెలగాలి" అన్నారు.

# జూన్ 2న డాక్టర్ డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ 29, 30 కాన్వకేషన్లు




విజయవాడ (చైతన్యరథం): డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, విజయవాడ 29, 30 వార్షిక కాన్వకేషన్లను జూన్ 2వ తేదీ ఉదయం 11 గంటలకు విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళా క్షేత్రంలో సంయుక్తంగా నిర్వహించనున్నట్టు విశ్వ విద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ పేర్కొ న్నారు. శుక్రవారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ గవర్నర్, డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ చాన్సలర్ ఎస్.అబ్దుల్‌నజీర్ ముఖ్య అతిథిగా హాజరై ముఖ్య ప్రసంగం చేయడంతో పాటు విద్యార్థులకు డిగ్రీ పట్టాలు, బంగారు పతకాలు ప్రదానం చేస్తారన్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే కాన్వకేషన్ మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందన్నారు.

వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించిన ఇద్దరు ప్రముఖ కార్డియాలజిస్టులకు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టర్ ఆఫ్ సైన్స్ (ఐ.సా.) పురస్కారాలను ప్రదానం చే స్తామన్నారు. హైదరాబాద్ ఏఐజీ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ ఎలక్ట్రోఫిజియాలజిస్ట్, సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సి.నరసింహన్, అపోలో హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పి.సి. రథ్ ఈ గౌరవానికి ఎంపికయ్యారయ్యారన్నారు. 29, 30వ కాన్వకేషన్లకు సంబంధించి మొత్తం 122 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు 162 పతకాలు ప్రదానం చేస్తామన్నారు. వీటిలో 123 బంగారు, 39 వెండి పతకాలు ఉన్నాయన్నారు. అదనంగా 37 ఎండోమెంట్ బహుమతులను కూడా అందజేయనున్నారన్నారు.

కొవిడ్-19 మహమ్మారి కారణంగా విద్యా సంవత్సరాల్లో ఏర్పడిన జాప్యం నేపథ్యంలో గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా రెండు కాన్వకేషన్లను కలిపి నిర్వహిస్తున్నట్లు వైస్ చాన్సలర్ తెలిపారు. వచ్చే ఏడాది నుంచి యథావిధిగా ఒకే కాన్వకేషన్ నిర్వహిస్తామని వెల్లడించారు. కాన్వకేషన్‌కి ముందు రోజు జూన్ 1వ తేదీ సాయంత్రం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్రీ-కాన్వకేషన్ గెట్-టుగెదర్ డిన్నర్ నిర్వహించనున్నామన్నారు. ఇందులో యూనివర్సిటీ డీన్లు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు పాల్గొంటార న్నారు. ఈ చారిత్రాత్మక కాన్వకేషన్‌ను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్టు ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్ తెలియజేశారు. అనంతరం కాన్వకేష న్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. పాత్రికేయుల సమావేశం లో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సాయిసుధీర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సీహెచ్ శ్రీకాంత్, డైరెక్టర్ ఆఫ్ పబ్లికేషన్స్ డాక్టర్ సుధ, జాయింట్ రిజిస్ట్రార్ (అడ్మిన్) కె.నీలిమ, జాయింట్ రిజిస్ట్రార్ (అడ్మిన్) పి.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖలో హెచ్‌ఆర్ పాలసీని

# 30 ఏళ్లకోకసారి పునస్సమీక్షించాలి

- **రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనరు వీరపాండియన్**
- **ఏపీలో జీరో వెకెన్సీ ద్వారా ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తున్నాం**
- **డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్‌బాబు**
- **విజయవాడలో జరిగిన ప్రత్యేక కార్యశాలలో హెచ్‌ఆర్ పాలసీపై సమీక్ష**



విజయవాడ (చైతన్యరథం): వైద్య, ఆరోగ్య శాఖలో మానవ వనరుల వినియోగ విధానం (పాలసీ) అమలును కనీసం 30 ఏళ్లకోకసారి పునస్సమీక్షించి ఆనాటి అవసరాలకు తగ్గట్టు మార్చాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనరు జి.వీరపాండియన్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత మానవ వనరుల విధానం (పాలసీ)లో పేర్కొన్న మార్గదర్శకాలను అనుసరించడంలో పలు సందర్భాల్లో ప్రతిబంధకాలను ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో మానవ వనరుల కొరత తీవ్రంగా కనిపించిందని తెలిపారు. దశాబ్దాల కిందట తీవ్రంగా ఉన్న కుష్టు వంటి రోగాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ప్రస్తుతం కుష్టు ప్రభావం లేదని, కానీ అప్పట్లో సృష్టించిన కేడర్లు ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నాయని తెలిపారు.

**ఏడు రాష్ట్రాల్లో హెచ్‌ఆర్ పాలసీ అమలుపై కేంద్రం పునస్సమీక్ష**

కేంద్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మానవ వనరుల వినియోగ (హెచ్‌ఆర్ పాలసీ) విధానం అమలు తీరును పునస్సమీక్షించాలని కేంద్రం నిర్ణయించింది. వైద్య సేవలు, జాతీయ కార్యక్రమాల అమలుకు తగ్గట్టు వైద్య సేవలు ఎలా? వైద్య కళాశాలలు, ఆసుపత్రులు ఎన్ని ఉన్నాయి? వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది అవసరాలకు తగ్గట్లు ఉన్నారా? కొరత ఉంటే ఏ స్థాయిలో ఉందన్న వివరాలపై కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఒడిశా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, గోవా రాష్ట్రాల్లో హెచ్‌ఆర్ పాలసీ అమలును సమీక్షిస్తోంది. ఇందుకు ప్రపంచ బ్యాంకు నుంచి టెక్నికల్ సపోర్టు తీసుకుంటోంది. ఈ క్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలోని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్, జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో హెచ్‌ఆర్ పాలసీ అమలు తీరును విజయవాడలో జరిగిన ప్రత్యేక కార్యశాల ద్వారా కేంద్ర ప్రత్యేక బృందం తెలుసుకుంది. అధికారులతో చర్చించింది. తుదిగా ప్రస్తుత హెచ్‌ఆర్ పాలసీని హేతుబద్ధీకరించి, ఆయా రాష్ట్రాల వారు మార్పులు చేసుకునే విధంగా మార్గదర్శకాలు రూపొందిస్తుంది.

**విధి నిర్వహణలో నైపుణ్యాలు పెంచుకోవాలి**

కార్యశాలలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనరు వీరపాండియన్ మాట్లాడుతూ, హెచ్‌ఆర్ పాలసీ పటిష్టంగా ఉండేందుకు గౌతమ బుద్ధుడు పేర్కొన్న అష్టాంగ మార్గాలను ఆరోగ్య రంగంలో అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యులు, ఉద్యోగోన్నతులు, ఇంక్రిమెంట్లు, ఇతర కార్యకలాపాలు మానవ జోక్యం లేకుండా ఆన్‌లైన్‌లో జరిగిపోవాలని, ప్రస్తుత విధానంలో కొన్ని పోస్టులకు కేటాయించిన విధుల్లో కొన్ని ఒకేలా ఉన్నందున సవరించాలని పేర్కొన్నారు. జాబ్ చార్ట్, హెచ్ ఆర్ వ్యవస్థ ఎలా ఉండాలన్న దానిపై పలు సూచనలు చేశారు.

డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్‌బాబు మాట్లాడుతూ విధుల్లో చేరిన వారు నిత్య విద్యార్థిగా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. వైద్యులు కూడా ఇదే విధానాన్ని కొనసాగించాలని అప్పుడే రోగుల నుంచి స్పందన కనిపిస్తుందన్నారు. వైద్య, ఆరోగ్య శాఖలో చేరిన వారు ఆరోగ్య సంరక్షణలో ఇతరులకు స్ఫూర్తిగా ఉండాలన్నారు. ఏఐ ఆధారిత సేవలు అందుబాటులోనికి వస్తున్నప్పటికీ విధి నిర్వహణలో నైపుణ్యాన్ని పెంపొందించేసుకోవడం ద్వారా ఎటువంటి సమస్యలు ఉండవని తెలిపారు. రాష్ట్రంలో టీఎన్‌జీ విభాగాలు జరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోందన్నారు. దేశంలోనే జీరో వెకెన్సీ విధానంలో వైద్య, ఆరోగ్య శాఖలో ఖాళీ అయ్యే పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తున్నామన్నారు. కార్యశాలలో డీఎంఈఓ రఘునందన్, వైద్య, ఆరోగ్య శాఖకు చెందిన ప్రధాన కార్యాలయాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కేంద్ర బృందంలో ప్రపంచ బ్యాంక్ సీనియర్ కన్సల్టెంట్ గణేశ్, ఎయిమ్స్ భువనేశ్వర్ డాక్టర్ వినోద్కుత్రో, ఐఐఎం అహ్మదాబాద్ పరిశోధకుడు ప్రశాంత్ రోహిత్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## థ్యాంక్స్ లోకేష్ సార్... కేక్ కట్ చేసి మహిళల హర్షం



విజయనగరం (చైతన్యరథం): మహానాడు వేదికగా మహిళలకు 2029 సార్వత్రిక ఎన్నికలలో 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రకటించడం పట్ల విజయనగరం జిల్లా తెలుగు మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం విజయనగరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి "థ్యాంక్యూ లోకేష్ సార్"... అంటూ నినానాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. "థ్యాంక్యూ లోకేష్ సార్" ప్లకార్డులను ప్రదర్శిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

## సింహాచలంలో వైభవంగా శ్రీనృసింహ హెూమం



సింహాచలం (చైతన్యరథం): శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆవిర్భావతార స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని విశాఖ జిల్లా సింహాచలం క్షేత్రంలో శుక్రవారం శ్రీ నృసింహ హోమం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో వైదికులు హోమాన్ని జరిపించారు. ఆలయ ఉత్తర గోపురం ఎదురుగా ఉన్న ప్రాంగణంలో యాగశాల ఏర్పాటు చేసి స్వామి అమ్మవార్లను వేదికపై అధిష్ఠింపజేశారు. సుదర్శన మూర్తిని హోమగుండం ఎదుట కొలువుతీర్చి వేదమంత్రాలు, నృసింహ మూలమంత్ర సహితంగా హోమం నిర్వహించారు. హోమం ద్రవ్యాలను యజ్ఞ గుండంలో సమర్పించి పూర్ణాహుతి జరిపించారు. వేలాది మంది భక్తులు పాల్గొని యాగశాల ప్రదక్షిణం చేశారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి యజ్ఞ ప్రసాదం, శేష వస్త్రాలు అందజేశారు. దేవస్థానం ఈవో జల్లేపల్లి వెంకటరావు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణమే స్పందించాలి

**●మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశం**



విజయనగరం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ పరిష్కారం చూపాలని అధికారులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. బొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా అధికార యంత్రాంగం ఉండాలని సూచించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించరాదని అధికారులును హెచ్చరించారు. ముఖ్యంగా విద్యుత్ లోవోల్టేజ్ సమస్య పరిష్కరించాలని వివిధ గ్రామాల ప్రజలు, రైతులు అర్జీలు ఇచ్చారన్నారు. దీనిపై స్పందించిన మంత్రి.. లో వోల్టేజ్ సమస్య ఉన్న ప్రదేశాలను గుర్తించి రూ.5 కోట్లతో నియంత్రికలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రీ సర్వే డేటాను పరిశీలించి పాత వన్ బి ప్రకారం కొత్తగా పాస్ పుస్తకాలు ఇవ్వాలని పలువురు రైతులు విన్నవించగా.. సమస్య పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.

## నారా లోకేష్‌కు తెలుగు మహిళల హృదయపూర్వక కృతజ్ఞతలు

కాకినాడ (చైతన్యరథం): మహానాడు 2026 సదస్సులో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, నారా లోకేష్ 2029 ఎన్నికల్లో మహిళలకు 33% సీట్లు కేటాయిస్తామని ప్రకటించిన చారిత్రాత్మక తీర్మానానికి మద్దతుగా, శు క్రవారం కాకినాడలో సుంకర పావని తిరుమల కుమార్ అద్వర్యం లోకృతజ్ఞతలు తెలియజేస్తు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి, నారా లోకేష్‌కి జేజేలు పలికిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర పావని తిరుమల కుమార్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణ, మాజీ శాసనసభ్యురాలు మరియు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వనమాడి సుస్మిత ఉమ శంకర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తుమ్మల సునీత రమేష్, టీడీపీ రాష్ట్ర మహిళ కార్యదర్శి కలగా శివరాణి మాజీ కార్పొరేటర్ పాలిక ఉష రాణి, తుని,పెద్దాపురం తెలుగు దేశంపార్టీ మహిళా నాయకురాళ్లు అధికసంఖ్యలో మహిళలు పాల్గున్నారు.

## మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

అమరావతి (చైతన్యరథం): మహానాడు-2026 వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ గారు 2029 ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ప్రకటించడం మహిళా సాధికారత దిశగా ఒక చారిత్రాత్మక నిర్ణయమని ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన, మహిళల రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంపొందించేందుకు తెలుగుదేశం పార్టీ ఎప్పటి నుంచో కట్టుబడి ఉందని తెలిపారు. మహానాడు-2026లో నారా లోకేష్ చేసిన 33 శాతం రిజర్వేషన్ల ప్రతిపాదన మహిళలకు నాయకత్వ అవకాశాలు కల్పించే దిశగా ఒక విప్లవాత్మక అడుగని అన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఇంకా చర్చలు కొనసాగుతున్న తరుణంలో, చట్టబద్ధ అమలుతో సంబంధం లేకుండా పార్టీ పరంగా మహిళలకు 33 శాతం టికెట్లు కేటాయించాలని లోకేష్ ప్రకటించడం మహిళల పట్ల టీడీపీకి ఉన్న నిబద్ధతను చాటుతోందని ఆయన పేర్కొన్నారు. మహానాడు వేదికగా ప్రకటించిన ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని అన్నారు. మహిళలు కుటుంబ, సామాజిక, ఆర్థిక రంగాల్లోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా కీలక పాత్ర పోషించాలన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు ఓ వరం : ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం (చైతన్యరథం): ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సలకు దూరమవుతోన్న పేద, మధ్యతరగతి వర్గాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద అందజేస్తోన్న సాయం ఒక వరంగా మారిందని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ అన్నారు. విశాఖపట్నం టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ధరకాస్తు చేసుకున్న 9 మంది లబ్దిదారులకు మొత్తం రూ.3,78,816 లను చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ... ప్రజలకు అత్యవసర సమయాల్లో ప్రభుత్వం అండగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధిని ఒక ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. పేద కుటుంబాలు వైద్య ఖర్చుల భారంతో ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా తమ కార్యాలయం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోందన్నారు.

## 33 శాతం రిజర్వేషన్ హామీపై మహిళాలోకం హర్షాతిరేకం

**●థ్యాంక్యూ సీఎం, థ్యాంక్యూ లోకేష్ అంటూ నినాదాలు... మహిళా పక్షపాతి కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే కోళ్ల**



విశాఖపట్నం (చైతన్యరథం): మహిళలకు ఎల్లప్పుడూ సముచిత స్థానం కల్పిస్తూ, వారి ఆర్థిక స్వావలంబన కోసం నిరంతరం శ్రమిస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం, కూటమి ప్రభుత్వమని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి స్పష్టం చేశారు. శుక్రవారం విశాఖ పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మహిళా నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ మహానాడులో చారిత్రక ప్రకటన చేసినందుకు గాను, మహిళా లోకమంతా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలుపుతూ "థ్యాంక్యూ సీఎం సర్, థ్యాంక్యూ లోకేష్ సార్" అంటూ వినూత్న రీతిలో ప్లకార్డులతో ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాడు స్వర్గీయ ఎన్టీఆర్ హయాం నుండి నేటి చంద్రబాబు, నారా లోకేష్ వరకు మహిళలకు దక్కాల్సిన గౌరవం దక్కుతూనే ఉందన్నారు. ఒక సాధారణ మహిళ అయిన తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి చట్టసభకు పంపిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని గుర్తుచేశారు. గత ఎన్నికల్లో 25 మంది మహిళలకు సీట్లు కేటాయిస్తే 23 మందిని గెలిపించి అసెంబ్లీకి పంపడమే కాకుండా, రాష్ట్ర చరిత్రలోనే అత్యంత కీలకమైన హోంమంత్రి పదవిని మహిళకు కట్టబెట్టడం చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనమన్నారు. అలాగే టీటీడీ బోర్డుతో పాటు ప్రతి ట్రస్ట్ బోర్డులోనూ మహిళలకు పెద్దపీట వేసి కూటమి ప్రభుత్వం గౌరవించిందని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వివరించారు. ముఖ్యంగా యువనాయకులు, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో 'తల్లికి వందనం' పథకం కింద సుమారు 43 లక్షల మంది మహిళల ఖాతాల్లో రూ.15 వేల చొప్పున రూ.8,700 కోట్లు అందజేసిన ఘనత వారికే దక్కుతుందన్నారు.

## 33 శాతం మహిళా రిజర్వేషన్‌తో మహిళా సాధికారతకు బలమైన పునాది



పార్వతీపురం (చైతన్యరథం): మహానాడు వేదికగా 33 శాతం మహిళా రిజర్వేషన్ ప్రకటించడం ద్వారా మహిళా సాధికారతకు బలమైన పునాది పడిందని, ఇందుకు ఆంధ్రప్రదేశ్‌లోని యావత్ మహిళా లోకం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటుందని పాలకొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పడాల భూదేవి అన్నారు. శుక్రవారం పార్వతీపురం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సూచనల మేరకు పార్వతీపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొట్టాపు గౌరీతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహానాడులో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. మహిళా సాధికారతను మాటల్లో కాకుండా చేతల్లో చూపించిన పార్టీగా తెలుగుదేశం పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని ఆమె పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లు, మహిళలకు ప్రాధాన్యత వంటి అంశాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా వాస్తవ రూపం దాల్చేలా మహానాడులో తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు. మహిళలకు రాజకీయ స్వేచ్ఛ, సముచిత స్థానం కల్పించేందుకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు. గతంలో మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం నుంచి సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రోత్సహించడం వరకు ప్రతి దశలోనూ తెలుగుదేశం పార్టీ పోషించిన పాత్రను ప్రతి మహిళ గుర్తుంచుకుంటుందని తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించే నిర్ణయం అనేక మంది మహిళలకు గృహాలకే పరిమితం కాకుండా ప్రజా సేవలో భాగస్వాములు అయ్యే అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం, తొలి మహిళా స్పీకర్‌ను నియమించడం, డ్వాక్రా సంఘాలను రాష్ట్రానికి పరిచయం చేసి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం వంటి సంస్కరణలకు చంద్రబాబు నాయుడే శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు.

# నానీలిద్దరూ సంస్కారహీనులు... పేర్ని, కొడాలిపై వీరంకి గురుమూర్తి ఆగ్రహం



మచిలీపట్నం (చైతన్యరథం): వైసీపీ నాయకులు సంస్కారహీనులుగా తయారయ్యారని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి అన్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో టీడీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం రాత్రి జరిగిన మీడియా సమావేశంలో వీరంకి గురుమూర్తి, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్, టీడీపీ కార్యాలయ సెక్రెటరీ, మాజీ కౌన్సిలర్ బత్తిన దాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ... రెండు రోజులు పాటు జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం ఎంతో దిగ్విజయంగా జరిగిందన్నారు. అలాంటి కార్యక్రమంపై వైసీపీ నాయకులు మాజీ మంత్రులు పేర్ని నాని, కొడాలి నాని అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. ఫలితంగా సంస్కారహీనులుగా ప్రజలు వారిని గుర్తిస్తున్నారన్నారు. గతం కంటే వైవిధ్యంగా ఈసారి రెండు రోజులు పాటు జరిగిన డిజిటల్ మహానాడుకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించింది అన్నారు. కృష్ణాజిల్లాలో 74 క్లస్టర్లు ఈ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగిందన్నారు. పార్టీ ప్రతి నాయకుడు, కార్యకర్త తన సొంత ఇంటి పండుగలాగా మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేశారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని చూసి వైసీపీ నాయకులు తమ కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారన్నారు. కడుపుబ్బుతో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. బియ్యం దొంగ పేర్ని నాని ఆయనకు తోడుగా బూతుల నాని మాట్లాడుతున్న మాటలకు జనం నవ్వుకుంటున్నారన్నారు. అజ్ఞానంతో మాట్లాడుతున్న పేర్ని కొనాలి నానీలకు ఇంకా బుద్ధి జ్ఞానం రాలేదని తెలిసిపోతుందన్నారు.

# మహిళ రిజర్వేషన్ చరిత్రాత్మకం... లోకేష్‌కు తెలుగు మహిళల ధన్యవాదాలు



పశ్చిమగోదావరి (చైతన్యరథం): మహానాడు వేదికగా మహిళా రిజర్వేషన్‌కు బలమైన పునాది వేసిన తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ సమన్వయ అధ్యక్షులు నారా లోకేష్‌లకు పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళలు ధన్యవాదాలు తెలిపారు. భీమవరంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా తెలుగు మహిళ సమావేశంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ... మహిళా సాధికారికత అనేది మాటల్లో కాకుండా చేతల్లో చూపించిన తెలుగుదేశం పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని పార్లమెంట్ బిల్లుతో సంబంధం లేకుండా ఏపీ రాష్ట్రంలోని మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడం పట్ల హర్షం ప్రకటిస్తున్నామన్నారు. టీడీపీ రాష్ట్ర అంగన్వాడి డ్వాక్రా సంఘాల ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ తెదేపా ఆవిర్భావం తర్వాతే మహిళలకు సమాన ఆస్తి హక్కు కల్పించి సామాజికంగానూ రాజకీయంగాను ప్రోత్సహించి నేడు 33 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం ఆనందదాయకమన్నారు. తెలుగు మహిళ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ మాట్లాడుతూ విద్య ఉద్యోగాలలో 33% రిజర్వేషన్లు కల్పించి తొలి మహిళా స్పీకర్‌ను నియమించి రాష్ట్రానికి డ్వాక్రా సంఘాలను పరిచయం చేసిన ఘనత చంద్రబాబు దక్కుతుందన్నారు. ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఏం.డి షబీనా మాట్లాడుతూ... మహిళ సాధికారతే టీడీపీ లక్ష్యంమని మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు 12 లక్షల డ్వాక్రా గ్రూపులను బలోపేతం చేసి 1.12 కోట్ల మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించడం జరిగిందన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి దుర్గేష్



నిడదవోలు (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నిరుపేద ప్రజల ఆరోగ్య భద్రతకు ఒక గొప్ప వరమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శుక్రవారం నిడదవోలులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు రూ.14,75,129 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీ పత్రాలను మంత్రి స్వయంగా అందజేశారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్, ఎల్వోసీ, ప్రత్యేక ఆర్థిక సాయం ద్వారా మొత్తం 873 మంది బాధితులకు రూ.6,07,81,560 విలువైన ఆర్థిక సహాయం అందించి లబ్ధి చేకూర్చామన్నారు. ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిరుపేదలకు ప్రతి 15 రోజులకు ఒకసారి సీఎంఆర్ఎఫ్ సాయం అందిస్తుండడం గొప్ప విషయమన్నారు. ఇది ఒక నిరంతర ప్రక్రియ అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో నిరుపేదలకు సైతం అత్యాధునిక కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం పని చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.

# యువతరం క్రమశిక్షణ, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల

**●ఎన్టీఆర్ స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ విజయవంతం**



గుడివాడ (చైతన్యరథం) : యువతరం క్రీడలతో పాటు క్రమశిక్షణ, ఫిట్‌నెస్‌పై కూడా దృష్టి పెట్టాలనీ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్-2026 విజయవంతంగా ముగిసింది. ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. క్లోజింగ్ సెలబ్రేషన్స్‌లో వందలాది చిన్నారి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి ఉత్సాహాన్ని చూసిన ఎమ్మెల్యే రాము సరదా మాటలతో చిన్నారుల్లో మరింత జోష్ నింపారు. 28 రోజులపాటు జరిగిన సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో 15 క్రీడాంశాలలో ప్రతిరోజు వెయ్యి మంది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చినట్లు స్టేడియం కమిటీ పెద్దలు తెలిపారు. ముగింపు సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ మహానుభావుడు అన్న ఎన్టీఆర్ గుడివాడ నడిబొడ్డున నెలకొల్పిన స్టేడియంలో నేడు వేలాదిమంది క్రీడాకారులు శిక్షణ పొందుతుండడం సంతోషకరమన్నారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా క్రీడల అభివృద్ధి, ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. టాలెంట్ ఉన్న చిన్నారులకు ప్రోత్సాహం లేక వారు ముందుకు వెళ్లడం లేదని,వారికి సరైన వేదిక, శిక్షణ ఇస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారన్నారు. స్టేడియంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని, ప్రభుత్వం తరపున క్రీడాకారులకు అన్ని విధాలా అండగా ఉంటాం" అని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

# "మహానాడు మహోత్సవం... కార్యకర్తల శక్తితో టీడీపీ జైత్రయాత్ర"

**●హర్షం వ్యక్తం చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు**



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 2026 మహానాడు వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా, ఉత్సాహభరితంగా జరిగాయని జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ మహానాడు ద్వారా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే అసలైన అధినేతలని మరోసారి స్పష్టమైందన్నారు. పాలకొల్లులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి నిమ్మల మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపుకు స్పందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్లలో కార్యకర్తలు భారీగా పాల్గొని మహానాడును విజయవంతం చేశారని మంత్రి పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కనిపించిన ఉత్సాహం పార్టీ బలాన్ని ప్రతిబింబించిందన్నారు. అధికారం కోల్పోయిన తరువాత కూడా ప్రత్యర్థి పార్టీ కుట్రలు, కుతంత్రాలు ఆపలేదని విమర్శించారు. గతంలో పరదాల మాటున పాలన సాగిందని, కానీ ఇప్పుడు ప్రజల ఇళ్ల వద్దకే వెళ్లి సంక్షేమ పథకాలు అందిస్తూ పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో దెబ్బతిన్న రాష్ట్రాన్ని, చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ నాయకత్వంలో అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వంపై రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేక ప్రతిపక్షం అడ్డదారుల్లో అధికారం కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టిస్తూ రాష్ట్ర ప్రగతిని దెబ్బతీయాలని చూస్తోందని విమర్శిస్తూ, అలాంటి శక్తులను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# యువతకు అంతర్జాతీయ స్థాయి ఉద్యోగ కల్పనే లక్ష్యం : ఎమ్మెల్యే యార్లగడ్డ

**●లక్షల రూపాయల జీతాలతో కూడిన ఉద్యోగాలు పొందేలా యువతకు శిక్షణ**

**●గన్నవరం నియోజకవర్గం కేసరపల్లిలో దేశంలోనే తొలి ఏఐ శిక్షణ కేంద్రం**



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్రంలో గన్నవరం నియోజకవర్గాన్ని మోడల్ నియోజవర్గంగా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులోని అబ్దుల్ కలాం నగర్ కాలనీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న పబ్లిక్ - ప్రైవేట్ - పీపుల్ పార్ట్‌నర్‌షిప్ పీ -4 కార్యక్రమంలో భాగంగా సుమారు రూ. కోటి వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు స్వర్ణాంధ్ర పీ 4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ చెరుకూరి కుటుంబరావు, ప్రత్యేక అధికారి షేక్ షాహిద్ బాబు, ఎస్ఎల్‌వీ గ్రూప్ చైర్మన్ పెనుమాత్స శ్రీనివాసరాజులతో కలసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... రోడ్డు నిర్మాణానికి సహకరించిన ఎస్ఎల్వీ చైర్మన్ రాజుకి ధన్యవాదాలు తెలిపారు. తన సొంత నిధులు కోటి రూపాయలతో పీ-4లో భాగంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. గన్నవరం నియోజకవర్గ యువతకు అంతర్జాతీయ స్థాయి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా హెచ్‌సిఎల్ సంస్థ సహకారంతో దేశంలోనే తొలిసారిగా ఏఐ శిక్షణ కేంద్రాన్ని కేసరపల్లిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. టెక్నికల్, నాన్-టెక్నికల్ యువతకు ఈ శిక్షణ ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, లక్షల రూపాయల జీతాలతో ఉద్యోగాలు పొందే స్థాయికి యువతను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో సుమారు 7,500 నుంచి 8,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని, భవిష్యత్తులో ప్రతి నెలా స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. యువత ఆదాయం పెరిగితేనే నియోజకవర్గం, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములపై అన్యాక్రాంతం చేశారని మండిపడ్డారు. విజయవాడ రూరల్ మండలంలో 39 ఎకరాలు, బాపులపాడు మండలంలో 60 ఎకరాలకు పైగా ఆక్రమణలో ఉన్న భూములను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య రంగ అభివృద్ధిపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, సిహెచ్‌సి కేంద్రానికి సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ.4 కోట్లు తీసుకువచ్చి అభివృద్ధి చేశామని తెలిపారు. అదనంగా మరో రూ.5 కోట్లతో ప్రత్యేక ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు చెప్పారు. రామవరప్పాడు, ప్రసాదంపాడు వంటి ప్రాంతాల్లో జనాభా ఆధారంగా కొత్త పిహెచ్‌సి కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

చైతన్యరథం

## ఇబ్రహీంపట్నంలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ పరిశీలించిన మంత్రి నారాయణ

**●కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



విజయవాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్‌ను పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ పరిశీలించారు. కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సైతం ప్లాంట్‌ను సందర్శించారు. ప్లాంట్ పనితీరు, నిర్వహణపై అధికారులకు మంత్రి నారాయణ పలు సూచనలు చేశారు. సుస్థిర వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి దిశగా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి నారాయణ తెలిపారు. రాష్ట్రంలోని ప్రధాన పట్టణ కేంద్రాలలో 5 కంప్రెస్డ్ బయో-గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.59.85 కోట్లు మంజూరు చేసింది. రాజమహేంద్రవరం, నెల్లూరు, గుంటూరు, ఒంగోలులలో నూతన ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. విజయవాడ(ఇబ్రహీంపట్నం)లో ఇప్పటికే ఉన్న ప్లాంట్‌ను పునరుద్ధరించి, ఉన్నతీకరించనున్నట్లు మంత్రి వెల్లడించారు. మొత్తం 5 ప్లాంట్ల సంయుక్త ప్రాసెసింగ్ సామర్థ్యం రోజుకు 125 టన్నులుగా ఉంటుంది. ప్రతి యూనిట్‌ను రోజుకు 25 టన్నుల సామర్థ్యంతో రూపొందించారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్కో నూతన ప్లాంట్‌కు రూ.12.60 కోట్లు ఖర్చవుతుంది. విజయవాడ (ఇబ్రహీంపట్నం) ప్లాంట్ ఆధునీకరణకు రూ.9.45 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఈ ప్రాజెక్టులకు కేంద్రం, రాష్ట్రం, పట్టణ స్థానిక సంస్థలు, ప్రైవేట్ డెవలపర్లు నిధులు సమకూరుస్తారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నోడల్ ఏజెన్సీగా అమలును పర్యవేక్షిస్తుంది. పురపాలక వ్యర్థాలను స్వచ్ఛమైన శక్తిగా మార్చడం ద్వారా పట్టణ వ్యర్థాల నిర్వహణలో విప్లవాత్మక మార్పు వస్తుందన్నారు. ఈ ప్రాజెక్ట్ డంపింగ్ యార్డుల భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని మంత్రి నారాయణ పేర్కొన్నారు. పట్టణ ఇంధన భద్రత బలోపేతం అవుతుందన్నారు. దీర్ఘకాలిక పర్యావరణ, ఆర్థిక సుస్థిరతకు ఈ ప్లాంట్లు దోహదపడతాయని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనలో భాగంగా సీబీజీ ప్లాంట్ల ఏర్పాటు చేపట్టామని వివరించారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టించడమే కూటమి ప్రభుత్వ విధానమని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణతో పాటు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ఈ ప్లాంట్లు ఉపయోగపడతాయన్నారు.

## నున్నలో పేద విద్యార్థుల కోసం ఆశాదీపం

**●భారీ హాస్టల్ భవన నిర్మాణానికి ముమ్మర సన్నాహాలు**

**●అనుమతుల కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేస్తా**

**●ఎంపీ సానా సతీష్ బాబు హామీ**



విజయవాడ (చైతన్యరథం) గ్రామీణ ప్రాంతాల నుంచి విజయవాడ వంటి నగరాలకు ఉన్నత చదువుల కోసం వచ్చే పేద, మధ్యతరగతి విద్యార్థుల వసతి సమస్యలను తీర్చేందుకు 'రాయల్ సర్వీస్ ట్రస్ట్' ఒక బృహత్తర ప్రాజెక్టును చేపట్టింది. ఎన్టీఆర్ జిల్లా నున్న గ్రామ పరిధిలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్రతిష్టాత్మక హాస్టల్ భవనాన్ని నిర్మించేందుకు ఈ ట్రస్ట్ నడుం బిగించింది. ఈ నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ, ట్రస్ట్ ప్రతినిధులు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కీలక ప్రతిపాదన వెనుక మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ మార్గదర్శకత్వం ఎంతో ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ, "చదువుకోవాలనే తపన ఉన్నా, వసతి లేక ఎంతోమంది ప్రతిభావంతులైన గ్రామీణ విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేస్తున్నారు. వారిని ప్రోత్సహించడం కోసం అన్ని రకాల భద్రతా ప్రమాణాలతో కూడిన వసతిని కల్పిస్తూ ఈ హాస్టల్‌ను నిర్మిస్తున్నాం. ప్రభుత్వం నుంచి వచ్చే అనుమతులు సకాలంలో అందేలా ఎంపీకి విన్నవించాము. ట్రస్ట్ ప్రతినిధుల విన్నపాన్ని సానుకూలంగా పరిశీలించిన ఎంపీ సానా సతీష్ బాబు, విద్యా రంగంలో ట్రస్ట్ చేస్తున్న ఈ కృషిని అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, హాస్టల్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత శాఖలకు సిఫార్సు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం ఇంతటి గొప్ప సేవా కార్యక్రమాన్ని చేపట్టిన రాయల్ సర్వీస్ ట్రస్ట్ సభ్యులను ఆయన ప్రశంసించారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, "గ్రామీణ విద్యార్థులకు కేవలం వసతి మాత్రమే కాకుండా, నాణ్యమైన భోజనం, చదువుకోవడానికి ప్రశాంతమైన వాతావరణం, భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించాం. దీనివల్ల వందలాది మంది పేద విద్యార్థులకు భరోసా కలుగుతుంది," అని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పెటేటి పుల్లయ్య, సీతాళం రాంబాబు, పెడన మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులు పరిష్కారంపై దృష్టి సారించాలి

**●ప్రజాదర్బార్‌లో ప్రభుత్వ చీఫ్ జీవి ఆంజనేయులు ఆదేశం**



వినుకొండ (చైతన్యరథం): ప్రజా సమస్యలను నిర్ణీత గడువులోగా వెంటనే పరిష్కరించాలని, ప్రజాదర్బార్ వేదికగా ప్రజలు సమర్పించిన ప్రతి ఒక్క అర్జీని పూర్తి చేసి ఆ విషయాన్ని వారికి తెలియజేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. వినుకొండ పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు పెద్దఎత్తున తరలిరావడంతో అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా వివిధ వర్గాల ప్రజల నుండి గ్రామాల్లో పింఛన్లు, సైడ్ డ్రైన్లు, సిసి రోడ్లు, భూసమస్యలు, తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి మొత్తం 35 అర్జీలు వచ్చాయి. ప్రతి ఒక్కరి సమస్యను పరిశీలించిన జీవి ఆంజనేయులు, దర్బార్ వేదిక నుండే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సుపరిపాలన, సమన్యాయం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా తీసుకెళ్తూ ప్రజా ప్రభుత్వంగా మన్ననలు పొందుతున్నామని ఆయన వివరించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా పారదర్శక సేవలు అందించడమే ధ్యేయమని, ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పెద్ద సంఖ్యలో సేవలు అందుబాటులోకి వచ్చాయని, ప్రజలు ఇంటి వద్ద నుంచే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆలోచనల ప్రకారం సేవలలో నాణ్యత, సమయపాలన కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ, నిత్యం వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించినప్పుడే పాలనా యంత్రాంగంపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని జీవి ఆంజనేయులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ రోడ్లపైకి త్వరలో 750 ఎలక్ట్రిక్ బస్సులు

**●ప్రధానమంత్రి ఎలక్ట్రిక్ బస్సు సేవ ద్వారా కేటాయింపులు**

**●కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిధులు... సంబంధిత అధికారులతో పెమ్మసాని సమీక్ష**



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునీకరించే దిశగా కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఎలక్ట్రిక్ బస్సుల ప్రవేశానికి కీలక అడుగులు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ, ట్రాన్స్కో తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం పెమ్మసాని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ప్రధానమంత్రి ఎలక్ట్రిక్ బస్సు సేవ పథకం ద్వారా అందనున్న ఈ ఎలక్ట్రిక్ బస్సులకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో నిధులను అందిస్తున్నాయి. తద్వారా ఆంధ్రప్రదేశ్లోని 11 నగరాలకు ఈ ఎలక్ట్రిక్ బస్సులు మంజూరయ్యాయి. అందులో 12 మీటర్ల వైశాల్యంతో, 35+1 సీటింగ్ గల బస్సులు 621, 9 మీటర్ల వైశాల్యంతో 25+1 సామర్థ్యంతో మరో 129 బస్సులు, వెరసి 750 బస్సులను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురాబోతున్నారు. ఎలక్ట్రిక్ బస్సుల వివరాలు, మౌలిక వసతుల ఏర్పాటు, ఛార్జింగ్ స్టేషన్లు, విద్యుత్ సరఫరా అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు పర్యావరణహిత, సౌకర్యవంతమైన మరియు ఆధునిక రవాణా సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తున్నాయని సమావేశంలో పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ఈ ఎలక్ట్రిక్ బస్సులు ఉపయోగపడనున్నాయని అధికారులు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా బస్సుల నిర్వహణకు అవసరమైన డిపోలు, ఛార్జింగ్ మౌలిక వసతులు, విద్యుత్ లోడ్ సామర్థ్యంపై ట్రాన్స్కో అధికారులు వివరాలు సమర్పించారు. త్వరితగతిన అన్ని ప్రక్రియలు పూర్తి చేసి, 2026 ఏడాది చివరికల్లా ఈ – బస్సులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రజా రవాణా రంగంలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని, భవిష్యత్తులో మరిన్ని గ్రీన్ మొబిలిటీ ప్రాజెక్టులకు ఇది మార్గదర్శకంగా మారుతుందని సమావేశంలో అభిప్రాయపడ్డారు.

## లోకేష్ తీసుకున్న 33% రిజర్వేషన్ నిర్ణయంపై జాతీయ స్థాయిలో చర్చ

**●ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ**



విజయవాడ (చైతన్యరథం): మహానాడులో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించేలా టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, లోకేష్ సాహసోపేత నిర్ణయంపై జాతీయ స్థాయిలో చర్చ జరుగుతుందని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం విజయవాడ ఆటోనగర్‌లోని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ కార్యాలయంలో మహిళలకు 33శాతం సీట్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్న లోకేష్‌కు ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు. థాంక్స్ లోకేష్ అంటూ ప్లేకార్డులు ప్రదర్శించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో గద్దె అనురాధ మాట్లాడారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ... లోకేష్ నిర్ణయాన్ని మహిళా లోకం గర్వంగా స్వాగతిస్తోందని తెలిపారు. జాతీయ స్థాయిలో ఎంతోమంది నాయకులు ఉన్నప్పటికీ, మహిళా రాజకీయ సాధికారత కోసం ఇంత ధైర్యంగా నిర్ణయం తీసుకున్న నాయకుడు లోకేష్ మాత్రమేనని కొనియాడారు. తెలుగుజాతి గర్వకారణమైన యుగపురుషుడు నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించి, మహిళా విశ్వవిద్యాలయాల ఏర్పాటు వంటి సంచలన నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. ఆ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ చంద్రబాబునాయుడు స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక అక్షరాస్యత నేర్పించి, స్వయం ఉపాధి దిశగా తీసుకెళ్లిన నాయకుడు చంద్రబాబేనన్నారు. ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం, మహిళలకు ఆర్టీసీలో కండక్టర్లుగా అవకాశాలు ఇవ్వడం, ప్రభుత్వ పథకాలు మహిళ పేరుతోనే అమలు అయ్యే విధంగా వ్యవస్థను రూపొందించడం చంద్రబాబుకు మహిళా సంక్షేమంపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం "స్త్రీ శక్తి" ద్వారా మహిళాభివృద్ధిని మరింత బలోపేతం చేస్తోందని తెలిపారు. మహిళలకు రాజకీయంగా రాజ్యాధికారం కల్పించాలనే ఉద్దేశంతో లోకేష్ చేసిన 33 శాతం ప్రతిపాదనను చంద్రబాబు ఆమోదించడం పార్టీ మహిళా సాధికారతపై ఉన్న నిబద్ధతను స్పష్టంగా చూపిస్తోందన్నారు.

# నెల్లూరులో తెలుగు మహిళల సింహగర్జన

## మహానాడు వేదికగా మహిళా రిజర్వేషన్ ప్రకటనపై నాటి ఎన్టీఆర్, నేటి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకు జేజేలు



నెల్లూరు (చైతన్యరథం): మహానాడు వేదికగా నారీమణులకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న యువనేత నారా లోకేశ్ చారిత్రాత్మక ప్రతిపాదన పట్ల నెల్లూరు జిల్లా తెలుగు మహిళా విభాగం పెన్నమ్మ వరదలా ఒప్పొంగింది. నర్తకీ సెంటర్ వేదికగా ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్న ఎన్టీఆర్, సీఎం నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేశ్ చిత్రపటాలకు నారీమణులు భక్తిశ్రద్ధలతో పాలాభిషేకం నిర్వహించి, భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మహిళా పక్షపాత టీడీపీ వర్ధిల్లాలి.. చంద్రబాబు, లోకేశ్ నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో నెల్లూరు నగరం హోరెత్తిపోయింది. మొదటినుంచి మహిళా అభ్యున్నతికే కట్టుబడిన పార్టీ టీడీపీ అని, నాడు మహిళలకు చట్టసభల్లో అవకాశం ఇచ్చి, ఆస్తిలో భాగం కల్పించడంతో పాటు సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని, వితంతు పెన్షన్లను ప్రవేశపెట్టిన ఘనత అన్న ఎన్టీఆర్ కే దక్కుతుందని ఈ సందర్భంగా మహిళా లోకం ఘనంగా స్మరించుకుంది. ఇదే వేదికపై నుంచి టీడీపీ పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి మాజీ మంత్రి రోజాపై సింహగర్జన చేశారు. తాము రోజాలాగా పూటకో పార్టీ మారే వలస పక్షులం కాదన్నారు. అధినేత చంద్రబాబు నాయుడు, స్థానిక మంత్రి నారాయణ ఆదేశాల మేరకు తాము నెల్లూరు అభివృద్ధి పనుల్లో దూసుకుపోతుంటే.. అధికారం కోల్పోయినా అహంకారం తగ్గకుండా, ఇంకా ఆ మదంతోనే విర్రవీగుతూ మహానాడుపై రోజా అడ్డగోలు కూతలు కూస్తోందని రేవతి ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తాసిన్, కార్పొరేటర్లు రేష్మా, సఫీయా, స్టేట్ మహిళా నాయకురాలు భూలక్ష్మి, క్లస్టర్స్ శైలమ్మ,అన్నపూర్ణ, 3వ డివిజన్ అధ్యక్షురాలు విజయమ్మ, మహిళా క్లస్టర్స్ శ్రీలక్ష్మి, శిల్ప, గౌసియా, చందన , పెద్ద ఎత్తున మహిళా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రజాదర్బార్‌లో సమస్యల సత్వర పరిష్కారం

యర్రగొండపాలెం (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం మండలంలోని ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించగా, వాటిని స్వయంగా పరిశీలించిన ఎరిక్షన్ బాబు తక్షణమే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించి, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన వినతులపై కూడా వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని అధికారులను సూచించారు. ప్రతి వినతి పత్రాన్ని ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంగోలులో కదం తొక్కిన తెలుగు మహిళ




ఒంగోలు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ మహానాడులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీర్మానం చేసిన సందర్భంగా ఒంగోలు టీడీపీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా స్త్రీశక్తి సంబరాలు జరిగాయి. తెలుగు మహిళలు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం, ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జిల్లా టీడీపీ అధ్యక్షులు ఉగ్ర నరసింహారెడ్డి, దర్శి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కార్పొరేషన్ చైర్మన్ పొడపాటి తేజస్విని, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ ముప్పవరపు సుచిత్ర ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ చట్టసభల్లో 33శాతం మహిళ రిజర్వేషన్ బిల్లు అమలు చేస్తానని మంత్రి లోకేష్ చేసిన ప్రకటన చారిత్రాత్మక నిర్ణయమని యావత్ మహిళల లోకం తరుపున ఆయనకు జేజేలు పలుకుతున్నామని పేర్కొన్నారు. ఆనాడు స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు మహిళల సాధికారికత కోసం ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డ్వాక్రా గ్రూపులను బలోపేతం చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించారు. అదే బాటలో తాతకు తగ్గ మనవడుగా మన లోకేష్ మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పిస్తానని ప్రకటించడం భారతదేశ చరిత్రలో అపూర్వమైనదన్నారు. ఈ నిర్ణయం ప్రతి మహిళ ఇంట్లో ప్రతి మహిళ గుండెల్లో ధైర్యం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా లోని వివిధ హోదాల్లో ఉన్న తెలుగు మహిళలు జిల్లా మహిళా కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# మహిళలకు 33 శాతం రిజర్వేషన్ నిర్ణయం చారిత్రాత్మకం

## పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు వెల్లడి




రాజంపేట (చైతన్యరథం): మదనపల్లి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా గారు, రాష్ట్ర టీడీపీ నాయకురాలు పర్వీన్ తాజ్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ గారు, మహిళా నాయకురాళ్లు, మహిళామణులతో కలిసి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. నిన్న జరిగిన మహానాడులో నారా లోకేష్ 2029 సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించే ప్రతిపాదనను ప్రవేశపెట్టి ఆమోదింపజేయడం పట్ల మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ, మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే కట్టుబడి ఉందన్నారు. 1982లో పార్టీ స్థాపించిన అనంతరం అన్న నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించి వారి అభ్యున్నతికి మార్గం సుగమం చేశారని తెలిపారు. అనంతరం 1995 లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం సమృద్ధి సాధించేలా చేశారని కొనియాడారు. ప్రస్తుతం నారా లోకేష్ మహిళలకు రాజకీయ అవకాశాలు పెంచే దిశగా 33 శాతం సీట్ల కేటాయింపు నిర్ణయం తీసుకోవడం మహిళా సాధికారతలో మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ ప్రాధాన్యత కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో మహిళామణులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొల్ల నరసింహా యాదవ్



తిరుపతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ 44 సంవత్సరాల నుండి ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా భారీ ఎత్తున మహానాడు నిర్వహిస్తున్నామని, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి నరసింహ యాదవ్ అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరోనా విపత్తు సమయంలో కూడా మహానాడు ను జూమ్ యాప్ ద్వారా నిర్వహించామన్నారు. ప్రస్తుతం యుద్ధం నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఇందున పొదుపు చేయాలని ఉద్దేశంతో, 10875 కస్టర్ల కు సంబంధించి వాళ్ల వాళ్ల ముఖ్య నాయకులతో 27 28 తేదీలలో మహానాడు ను ఆన్లైన్ ద్వారా, ఆఫ్లైన్ ద్వారా, ఘనంగా నిర్వహించామని, భారీ ఎత్తున సక్సెస్ అయిందని తెలిపారు. మహానాడు ఎప్పుడు నిర్వహించిన ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, వారి కోరిక అనుగుణంగా తీర్మానాలు చేయడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ఈ మహానాడు నూతనంగా టీడీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆధ్వర్యంలో జరగడం ప్రాధాన్యతను సంతరించుకున్నదని పేర్కొన్నారు. 17 లక్షల పైగా కార్యకర్తలు నాయకులు కస్టర్ల సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. గతంలో ఎన్టీఆర్ మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చారని, ఆస్తిలో సమాన హక్కును కల్పించాలని, ఇప్పుడు నారా లోకేష్ పార్లమెంటు,అసెంబ్లీ, స్థానాలకు మహిళలకు భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టిడిపి 33% మహిళా రిజర్వేషన్ ఇచ్చేందుకు కృషి చేస్తున్నదని మహానాడు వేదికగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో వ్యవస్థలను నాశనం చేశారని, నీ వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని, సంక్షేమ పథకాలు ప్రజలకు అందకుండా లూటీ చేసి, దోపిడీ రాజ్యంలో వాళ్ళ జేబులు నింపుకున్నారని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో 9 సార్లు విద్యుత్ బిల్లులు పెంచారని అన్నారు. కోటమీ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్ బిల్లులు పెంచబోమని చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నామని మహా వేదికగా మా నాయకులు చెప్పారన్నారు. బీసీ నాయకుల అందరితో సమావేశమై, చర్చించి, ఆదరణ త్రీ కింద అందరికీ పథకాలు అందేలా చేస్తామని తెలిపారు. సభ్యత్వం ఉన్న టిడిపి కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కోసం 160 కోట్ల ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని మహానాడు సందర్భంగా తెలిపారు అన్నారు. ఆంధ్రప్రదేశ్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 నెలలలో సాధించామన్నారు. 23 లక్షల ఉద్యోగాల కల్పన చేసి, ప్రతి సంవత్సరం జనవరి నెలలో డీఎస్సీని నిర్వహిస్తున్నామని వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ తెలిపారు అన్నారు. రాజారెడ్డి కుటుంబ పాలనలో ఎవరైతే నష్టపోయిన బాధితులు వాళ్ల బాధలు చెప్పుకుంటున్నారని, వాళ్ళు చేసినా అరాచకాలు ప్రజలకు తెలియజేస్తున్నారని చెప్పారు. ప్రజల సంక్షేమ అనుగుణంగానే పథకాలు రూపొందుతున్నాయని వెల్లడించారు.

# మహిళా సాధికారతకు టీడీపీ చారిత్రాత్మక హామీ

## భారీ ప్రదర్శనలతో తెలుగు మహిళల జేజేలు



చిత్తూరు (చైతన్యరథం): పార్లమెంట్‌లో బిల్లు పాస్ అవుతుందా? కాదా? అని ఎదురు చూడకుండా... మహిళలకు రాజకీయ అధికారంలో భాగస్వామ్యం కల్పించాలన్న ధైర్య నిర్ణయం తీసుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని మహిళాలకోం జేజేలు పలుకుతోంది. శుక్రవారం చిత్తూరు జిల్లా మహిళలు ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించిన అధినేతలకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. మహిళలను కేవలం ఓటర్లుగా కాకుండా... ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, నిర్ణయాలు తీసుకునే నాయకులుగా చూడాలన్న ఆలోచన టీడీపీకే ఉంది. నాడు ఎన్టీఆర్ మహిళలకు కుటుంబ ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చి చరిత్ర సృష్టిస్తే... ఇప్పుడు నారా లోకేష్ రాజకీయ అధికారంలో 33 శాతం భాగస్వామ్యం ఇచ్చి మరో చరిత్రకు శ్రీకారం చుడుతున్నారు. మహిళల గౌరవం గురించి మాట్లాడేవారు చాలా మంది ఉన్నారు... కానీ మహిళలకు అధికారం ఇచ్చేది టీడీపీ మాత్రమే మహిళా రిజర్వేషన్ గురించి దశాబ్దాలుగా దేశ రాజకీయాల్లో చర్చ జరుగుతోంది. కానీ ఆచరణలో అమలు చేసేందుకు ముందుకు వచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ. చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలను ఆర్థికంగా నిలబెట్టారు... ఇప్పుడు లోకేష్ మహిళలను రాజకీయంగా బలపరుస్తున్నారు. పసుపు-కుంకుమ, వడ్డీ లేని రుణాలు, మహిళా భద్రత, స్వయం ఉపాధి కార్యక్రమాలు... ఇవన్నీ టీడీపీ మహిళల కోసం చేసిన సేవలకు నిదర్శనం. ఇప్పుడు 33 శాతం సీట్ల ప్రకటనతో మహిళల రాజకీయ భవిష్యత్తుకు టీడీపీ బలమైన బాట వేసింది. ఇతర పార్టీలు మహిళలను సభలకు పరిమితం చేస్తే... టీడీపీ మహిళలను శాసనసభలకు తీసుకెళ్తోంది. మహిళలకు టికెట్లు ఇవ్వడంలో చాలామంది వెనక్కి తగ్గుతారు. కానీ లోకేష్ మాత్రం ధైర్యంగా ముందుకు వచ్చి "ఇది మా కమిట్‌మెంట్" అని ప్రకటించడం గొప్ప విషయం. మహిళలు నిర్ణయాత్మక స్థానాల్లో ఉంటేనే కుటుంబం బలపడుతుంది... సమాజం బలపడుతుంది... రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం అంటే కేవలం సీట్లు ఇవ్వడం కాదు... అది సమానత్వానికి ఇచ్చే గౌరవం. నారా లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల గ్రామ స్థాయి నుంచి అసెంబ్లీ వరకు మహిళా నాయకత్వానికి కొత్త అవకాశాలు తెరుచుకుంటాయి. మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచే నిర్ణయం ఇది... యువతుల్లో రాజకీయాలపై ఆసక్తి పెంచే నిర్ణయం ఇది. మాటల్లో కాదు... చేతల్లో మహిళా సాధికారత" అనే దానికి టీడీపీ మరోసారి నిదర్శనంగా నిలిచిందని పేర్కొన్నారు.



మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ

# వర్చువల్‌గా మహానాడు విజయవంతం

## ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



ఒంగోలు (చైతన్యరథం): రాష్ట్ర నలుమూలలకు వ్యాపించే విధంగా నిర్వహించిన మహానాడు విజయవంతమైందని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 24 లక్షల మంది పాల్గొన్నారని, జిల్లాలో కూడా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఒంగోలు రాంనగర్ 2వ లైన్‌లోని ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కార్యాలయంలో కమిటీ సభ్యులతో కలిసి ఆయన పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మే 27, 28 తేదీలలో ఒంగోలు పార్లమెంట్ పరిధిలో క్లస్టర్ల వారీగా నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ ఇన్‌చార్జీలు, మహిళా నాయకులు, యువత, పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అన్న నందమూరి తారక రామారావు పార్టీ ఆవిర్భావ సమయంలోనే మహిళలకు సమాన హక్కులు కల్పించాలని ఆశయంగా పెట్టుకున్నారని గుర్తు చేశారు. అదే విధంగా మహానాడులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను "శ్రీశక్తి" పథకం ద్వారా అమలు చేయనున్నట్లు ప్రకటించడంపై మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.





మహానాడు వేదికగా 33శాతం మహిళా రిజర్వేషన్లకు బలమైన పునాది వేసి మహిళా సాధికారతకు బాటలు వేసిన యువ నాయకుడు నారా లోకేష్‌కు తిరుపతి పట్టణంలో తెలుగు మహిళల ధన్యవాదాలు

# మహిళా సాధికార కల్పనా సారథి సీఎం చంద్రబాబు

## కర్నూలు జిల్లా టీడీపీఅధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

కర్నూలు (చైతన్యరథం): ఈనెల 27 28 తేదీలలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు లో రానున్న ఎన్నికలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇది పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందినా కాకున్నా మన రాష్ట్రంలో మాత్రం కచ్చితంగా అమలు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం పట్ల తెలుగుదేశం పార్టీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ , తెలుగు మహిళ పార్లమెంటును కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కర్నూలు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి స్థానిక విశ్వేశ్వర సర్కిల్‌లో మహిళలు 33 శాతం రిజర్వేషన్లకు మద్దతుగా ఆలూరు నియోజకవర్గం పార్టీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి, బొజ్జమ్మ, పద్మలతారెడ్డి సంజీవ లక్ష్మి, ఎస్ జికియ అక్సారి, కోట్ల కవితమ్మ మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మహిళా సాధికారత అనేది మాటల్లో కాకుండా చేతల్లో చూపించిన ఏకైక పార్టీ తెలుగుదేశం చరిత్రలో నిలిచిపోయే నిర్ణయాలు తీసుకున్న అధినేత చంద్రబాబు నాయుడు వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నిలుస్తారన్నారు. మహిళా రిజర్వేషన్లు మహిళ సాధికారత పేపర్లకే పరిమితం కాకుండా చేతుల్లో చూపించారని ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయంగా పేర్కొన్నారు. మహిళలకు రాజకీయ స్వేచ్ఛ సముచిత స్థానం కల్పించి వారిని ప్రోత్సాహిస్తున్నది తెలుగుదేశం పార్టీ ఒక్కటేనని గుర్తు చేసుకున్నారు . మహిళలకు అస్తి హక్కు సామాజికంగా రాజకీయంగా ప్రోత్సహించడం వంటి వాటిలో తెలుగుదేశం పార్టీని మించినది మరే పార్టీ లేదని చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ కూడా తెలుగుదేశం పార్టీని తెలిపారు. విద్య ఉద్యోగాల్లో పై మూడు శాతం




రిజర్వేషన్లు కల్పించింది మొట్టమొదటిసారిగా శాసనసభ స్పీకర్ ఒక మహిళకు అవకాశం కల్పించింది కూడా తెలుగుదేశం పార్టీని అన్నారు. మహిళా సాధికారతే టిడిపి లక్ష్యం మహిళలకు ఆర్థికంగా స్వావలంబన కల్పించే దిశలో భాగంగా 12 లక్షల డ్వాక్రా గ్రూపులను బలోపేతం చేసి 1.12 కోట్ల మంది మహిళలకు ఆదాయ అవకాశాలు కల్పించింది తెలుగుదేశం పార్టీ బ్యాంక్ లింకేజీ ద్వారా ఇప్పటివరకు 68 వేల ఎనిమిది వందల ముప్పై కోట్లు ఆర్థిక సహాయం అందించింది రాష్ట్రంలో ఐదు లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేసింది మహిళలకే అత్యధికంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ సామాజిక భద్రతా పెన్షన్లు ప్రతినెల 32.92 లక్షల మందికి ఒక వెయ్యి 594 కోట్ల పెన్షన్ పంపిణీ జరుగుతుంది శ్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించగా ఇప్పటివరకు 60 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయన్నారు. తల్లికి వందనం ద్వారా 43 లక్షల మంది తల్లుల ఖాతాలో 8745 కోట్ల రూపాయలను జమ చేయడం జరిగింది దీపం మరియు దీపం 2.0 పథకాల ద్వారా మహిళల వంటింటి కష్టాలకు చేర్పెడుతూ గతంలో ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందివ్వడం జరుగుతుంది. మహిళలపై అత్యాచారాలకు పాల్పడితే అదే చివరి రోజు అవుతుందని మహిళలకు భద్రత కల్పించడంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ముందుందని తెలియజేశారు వేధింపులు దాడులు అన్యాయాలపై ఎలాంటి రాజు లేకుండా చట్టం తన పని తాను చేసుకుని వెళుతుందని నమ్మం నమ్మకం కలిగించినది చంద్రబాబు నాయుడు గారు మాత్రమేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్తలు బి.చిన్నమ్మి, విజయ లక్ష్మి, మాలిని మొదలగు వారితో పాటు మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్రీమాంట్‌లో అంబరాన్నంటిన పసుపు సంబరాలు

## అన్న ఎన్టీఆర్‌కు ప్రముఖుల నివాళులు... యూత్ ఐకాన్ లోకేష్‌పై ప్రశంసల వర్షం











**ఫ్రీమాంట్ (కాలిఫోర్నియా):** తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక, తెలుగు తేజం నందమూరి తారక రామారావు 103వ జయంతి, మినీ మహానాడు వేడుకలను కాలిఫోర్నియా బే ఏరియా ఫ్రీమాంట్లోని గోదావరి రుచులు బ్యాంకెట్ హాల్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో ఎన్‌ఆర్‌ఐ తెలుగు ప్రజలు, టీడీపీ అభిమానులు, పార్టీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శ్రీకాంత్ దొడ్డపనేని ఆధ్వర్యాన సభా ప్రాంగణం అంతా పసుపుజెండాలతో కళకళలాడుతూ పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా భారత పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు... ఎన్టీఆర్ ఆశయాలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వం, తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావిస్తూ సందేశం పంపారు. రాష్ట్ర చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు, ఎన్నారై శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గౌతు శిరీష, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాంప్రసాద్, ఏపీ ప్రభుత్వ సలహాదారు, ఏపీఎన్ఆర్టీఎస్ అధ్యక్షుడు డాక్టర్ రవి వేమూరి, ఎస్.కోట నుంచి గొంప కృష్ణ తదితరులు జూమ్‌లో పాల్గొన్నారు. తెలుగు ప్రజల ఐక్యత, అభివృద్ధి, ఎన్టీఆర్ వారసత్వం, తెలుగుదేశం పార్టీ భవిష్యత్ దిశపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

**టీడీపీలో ఎన్‌ఆర్‌ఐలకు గౌరవం**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి జయరాం కోమటి మాట్లాడుతూ... సీఎం చంద్రబాబునాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మునుపెన్నడూ లేని విధంగా ఎన్‌ఆర్‌ఐల సేవలను గుర్తించి ప్రోత్సహిస్తోందన్నారు. మనలో అనేక మంది ఏపీలో ఎమ్మెల్యేలు, ఎంపీలుగానే కాకుండా వివిధ పదవుల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారన్నారు. మనతో కలిసి పనిచేసిన చంద్రశేఖర్ పెమ్మసాని కేంద్ర మంత్రిగా ఉన్నారన్నారు.

విజయవాడ నుంచి ఆంధ్ర రాష్ట్ర ఎన్‌ఆర్‌ఐ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వర్చువల్‌గా మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఐ టీడీపీ సేవలను, ఎన్‌ఆర్‌ఐలను ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటుంది. ఎన్‌ఆర్‌ఐ మంత్రిగా నేను ఎప్పుడూ మీ గురించే పని చేస్తూ ఉన్నాను, రాబోయే రోజుల్లో ఎన్‌ఆర్‌ఐల పాత్ర మరింత పెరగాలన్నారు. ఏపీఎన్‌ఆర్‌టీఎస్ చైర్మన్ రవి వేమూరి మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఐల కోసం ఇంపోర్ట్-ఎక్స్పోర్ట్ రంగాల్లో అవకాశాలు కలిగించేలా కొత్త పథకాలు తీసుకు వచ్చామని, వాటిని ఎన్‌ఆర్‌ఐలు వినియోగించుకోవాలన్నారు.

**యువ నేత లోకేష్‌కు అభినందనలు**

ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు యువ నేత నారా లోకేష్ నాయకత్వ సామర్థ్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. పార్టీని తదుపరి స్థాయికి తీసుకెళ్లగల దూరదృష్టి, యువతలో ఆయనకున్న విశేష ఆదరణ, కొత్త తరం ఆలోచనలతో ముందుకుసాగే Gen-Z నాయకత్వ లక్షణాలను కొనియాడారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో నైపుణ్యం, యువతను ఆకర్షించే నాయకత్వ గుణాలు, పార్టీ భవిష్యత్తును బలోపేతం చేసే శక్తి నారా లోకేష్‌ను యూత్ ఐకాన్‌గా నిలబెడుతున్నాయని అభిప్రాయపడ్డారు. అమెరికా బే ఏరియా నుంచి యూఎస్ కాంగ్రెస్‌కు పోటీ చేస్తున్న రాఖీ ఇస్రాని కూడా ఈ మహానాడు కార్యక్రమానికి హాజరై ఎన్టీఆర్ విశిష్ట నాయకత్వాన్ని స్మరించుకుంటూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన సేవలను ప్రశంసించారు. జయరాం కోమటిని శ్రీకాంత్ దొడ్డపనేని, భక్తా భల్లా, సుబ్బా యంత్ర, వెంకట్ అడుసుమిల్లి సత్కరించారు. కార్యక్రమంలో వెంకట్ అడుసుమల్లి, మురళి గొడవర్తి, భక్త బల్లా, సురేష్ పోతినేని, భరత్ ముప్పిరాల, వెంకట్ కొల్లా, సుధీర్ వున్నం, చంద్ర గుంటుపల్లి, సందీప్ ఇంటూరి, రాజశేఖర్, ఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబును కలిసిన
# 'ఆటా' నాయకులు
### 19వ మహాసభలకు ఆహ్వానం

**అమరావతి (చైతన్యరథం):** అమెరికా తెలుగు సంఘం (ఆటా) నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి బాల్టిమోర్‌లో జరగనున్న 19వ ఆటా మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా, మాజీ అధ్యక్షుడు భువనేష్ బూజాల, కాన్ఫరెన్స్ నేషనల్ డైరెక్టర్ శరత్ వేముల, కాన్ఫరెన్స్ లోకల్ కో-ఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి మును కుంట్ల చంద్రబాబును కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా 'ఆటా' నాయకులు ప్రవాసాంధ్రులకు సంబంధించిన పలు అంశాలపై ముఖ్య మంత్రితో చర్చించారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు సమాజం సాధిస్తున్న అద్భుతమైన విజయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. వ్యాపార, సాంకేతిక, ప్రజా సేవా రంగాల్లో తెలుగువారు మరింతగా రాణించి ప్రపంచంలోనే అత్యుత్తమ గ్లోబల్ కమ్యూనిటీగా ఎదగాలని ఆకాంక్షించారు. 'ఆటా' మహాసభలకు తనను ఆహ్వానిం చిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి కాన్ఫరెన్స్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. తన షెడ్యూల్‌ను బట్టి మహాసభలకు హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు.

# మహిళా సాధికారతకు ఆద్యుడు అన్న ఎన్టీఆర్

### ఆయన ఆశయాలను కొనసాగిస్తున్న చంద్రబాబు, లోకేష్
### యూఎస్ఏ ఎన్ఆర్ఐ టీడీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు శివాని







**అట్లాంటా:** మహిళ బలపడితేనే కుటుంబం, రాష్ట్రం, సమాజం బలపడుతుందని ఎన్టీఆర్ బలంగా నమ్మారు... అందుకే అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని యూఎస్ఏ ఎన్ఆర్ఐ మహిళా విభాగం అధ్యక్షురాలు శివాని పేర్కొన్నారు. మహానాడు సందర్భంగా అన్న నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని యూఎస్ఏ ఎన్ఆర్ఐ మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక జూమ్ సమావేశం నిర్వహించారు. ఇందులో పలువురు అమరావతి మహిళలు, ఉపాధ్యాయినులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. మహిళల అభ్యున్నతికి ఎన్టీఆర్ చేసిన సేవలను స్మరించుకుంటూ... "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో మహిళల పాత్ర" అనే ముఖ్య ఎజెండాపై విస్తృతంగా చర్చించి తీర్మానం ఆమోదించారు.

ఈ సందర్భంగా యూఎస్ఏ ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం అధ్యక్షురాలు శివాని మాట్లాడుతూ... మహిళలను రాజకీయాల్లో నాయకత్వ స్థాయిలో ప్రోత్సహించిన దూరదృష్టి గల నేత మహనీయుడు ఎన్టీఆర్. మహిళలు కేవలం కుటుంబానికే పరిమితం కాకుండా సమాజాభివృద్ధిలో ప్రధాన భాగస్వాములు కావాలని ఆకాంక్షించిన నాయకుడు ఆయన. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నేత నారా లోకేష్‌లకు ఎన్ఆర్ఐ టీడీపీ మహిళా విభాగం తరపున కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో 100 మందికి పైగా మహిళలు పాల్గొని విజయవంతం చేశారు. సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు పంపించారు. లక్ష్మి మొవ్వ, రూప బోడేపూడి, సుష్మ మానుకొండ, భార్గవి గొల్లపూడి, చరిత, గొట్టిపాటి లక్ష్మి, ప్రియా, డాక్టర్ సుస్మిత, డాక్టర్ పద్మజ, డాక్టర్ నీలిమ, రాజి రాయపాటి, అరుణా నల్లూరి తదితర ప్రవాసాంధ్ర మహిళలు పాల్గొన్నారు. అమరావతి నుంచి గోవిందు, శిరీష, వరలక్ష్మి సహా మొత్తం 20 మంది మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ యూఎస్ఏ ఎన్ఆర్ఐ టీడీపీ మహిళా విభాగం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# కేరళలో మరోసారి 'వందేమాతరం'పై వివాదం

## అసంపూర్తిగా పాడడంపై గవర్నర్ అసంతృప్తి



కేరళ రాజకీయాల్లో మరోసారి 'వందేమాతరం'పై వివాదం చోటుచేసుకుంది. యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) పాలసీ అడ్రస్ సందర్భంగా అసెంబ్లీలో 'వందేమాతరం' గేయాన్ని పూర్తిస్థాయిలో పాడకపోవడంపై గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ శుక్రవారం అసంతృప్తి వ్యక్తం చేసారు. అసెంబ్లీ నుంచి బయటకు వస్తూ మీడియాతో ఆయన మాట్లాడారు. అధికారిక కార్యక్రమాల్లో గవర్నర్ ఎప్పుడు హాజరైనా సరైన ప్రోటోకాల్ పాటించాల్సి ఉంటుందని అన్నారు. కేరళ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ముందు, తరువాత ఒక బ్యాండ్ టీమ్ 'వందేమాతరం' గేయంలోని మొదటి చరణాలను మాత్రమే ప్లే చేసింది. దీనిపై గవర్నర్ మాట్లాడుతూ, గవర్నర్ ఎప్పుడు హాజరైనా వందేమాతర గేయాన్ని పూర్తిగానే పాడాల్సి ఉంటుందని అన్నారు. 'గేయాన్ని ఆలపించలేదు, ప్లే మాత్రమే చేశారు' అని చెప్పారు. అసెంబ్లీ స్పీకర్ తిరువాంచూర్ రాధాకృష్ణన్‌తో తాను ఇప్పటికే మాట్లాడానని, ఏం జరుగుతోందో చూద్దామని అన్నారు. గవర్నర్‌ను అమానించడమే.. కాగా, ప్రభుత్వ విధానాలపై గవర్నర్ శుక్రవారంనాడు ప్రసంగించిన సమయంలో వందేమాతరం గేయాన్ని పూర్తిస్థాయిలో ఆలపించకపోవడాన్ని బీజేపీ తప్పుపట్టింది. ఇది లోక్‌భవన్, గవర్నర్‌ను అవమానపరచడమేనని పేర్కొంది. గవర్నర్ ఎప్పుడు హాజరైనా జాతీయగేయం వందేమాతరాన్ని పూర్తి స్థాయిలో వినిపించాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలున్నాయని బీజేపీ సీనియర్ నేత, కాలకూట్టం ఎమ్మెల్యే వి.మురళీధరన్ తెలిపారు. అయితే కేరళ ప్రభుత్వం కేంద్రం ఆదేశాలను పాటించలేదన్నారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తవుతున్న సమయంలో ఇలా చేయడం జాతీయగేయానికే అవమానమని విమర్శించారు. వీడీ సతీశ్ సారథ్యంలోని యూడీఎఫ్ ప్రభుత్వం జమాతే ఇస్లామీ, సీపీఎం అభిప్రాయాలకు తలొగ్గుతోందని ఆరోపించారు. జాతీయగేయం సెక్యులర్ లైన్స్‌లో లేదంటూ ఆ పార్టీలు చేస్తున్న వాదనతో ప్రభుత్వం ఏకీభవించినట్లు స్పష్టమవుతోందని అన్నారు.

# కర్ణాటక కొత్త సీఎంగా డీకే శివకుమార్



## సిద్ధరామయ్య రాజీనామాతో 1న పట్టాభిషేకానికి సన్నాహాలు

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామాతో డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టడానికి రంగం సిద్ధమయింది. నాయకత్వ మార్పు నేపథ్యంలో తన కుమారుడు, ఎమ్మెల్యే యతీంద్ర సిద్ధరామయ్యకు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని పార్టీ అధిష్ఠానాన్ని సిద్ధరామయ్య కోరినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. కీలకమైన సీఎల్పీ నేత ఎన్నిక శనివారంనాడు జరుగనుంది. సీఎల్పీ నేతగా డీకే ఎన్నికైన అనంతరం ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. జూన్ 1న డీకే సర్కార్ ప్రమాణస్వీకారం చేయనుంది. అంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య కొనసాగుతారు. కాగా, మంత్రివర్గ కూర్పుపై ఢిల్లీలో సిద్ధరామయ్య, డీకే పార్టీ అధిష్ఠానంతో వరుస సమావేశాలు జరుపుతున్నారు. ఈ సమావేశంలో సిద్ధరామయ్య తన డిమాండ్లను అధిష్ఠానం ముందుంచినట్టు చెబుతున్నారు. యతీంద్ర సిద్ధరామయ్యకు ఉపముఖ్యమంత్రి పదవిని సిద్ధరామయ్య ఆశిస్తున్నారు. దీనితో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు కేజే జార్జి, జి.పరమేశ్వరలకు క్యాబినెట్‌లో చోటు కల్పించాలని సిద్ధరామయ్య కోరినట్టు తెలుస్తోంది. ఆ ఇద్దరూ కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) అధ్యక్ష పదవిని ఆశించడం లేదని ఆయన వివరించినట్టు తెలిసింది.

### రేపు సీఎల్పీ సమావేశం

కాగా, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం శనివారంనాడు జరుగనున్నట్టు మీడియాతో మాట్లాడుతూ శివకుమార్ తెలిపారు. కేంద్ర నాయకులు వస్తున్నారని, పార్టీ ఎమ్మెల్యేలంతా బెంగళూరులోనే ఉండాల్సిందని కోరామని ఆయన చెప్పారు. ఖర్గేను కలిసిన సిద్ధరామయ్య

మరోవైపు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఆయన నివాసంలో సిద్ధరామయ్య కలిసారు. కర్ణాటక మంత్రులు ప్రియాంక్ ఖర్గే, కేసీ జార్జ్, యతీంద్ర సిద్ధరామయ్య ఆయన వెంట ఖర్గేను కలిసిన వారిలో ఉన్నారు. దీనికి ముందు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, విపక్ష నేత రాహుల్ గాంధీని 10 జన్‌పథ్‌లో సిద్ధరామయ్య కలిసారు. మర్యాదపూర్వకంగానే కేంద్ర నేతలను సిద్ధరామయ్య కలిసినట్టు కర్ణాటక కాంగ్రెస్ ఇన్‌చార్జి రణ్‌దీప్ సూర్జేవాలా తెలిపారు. కాంగ్రెస్ అధిష్ఠానం సూచనల మేరకు సిద్ధరామయ్య తన పదవికి గురువారంనాడు రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ఆమోదించేందుకు, మంత్రిమండలిని రద్దు చేసేందుకు గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ లాంఛనంగా అంగీకరించారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంత వరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాల్సిందిగా సిద్ధరామయ్యకు గవర్నర్ సూచించారు.



# మహారాష్ట్రలో మహా విషాదం

## పదకొండు మందిని బలితీసుకున్న కల్తీ మద్యం : సీఎం ఫడ్నవీస్ సీరియస్

మహారాష్ట్రలోని పుణె జిల్లాలో కల్తీ మద్యం విషాదం చోటుచేసుకుంది. పుణె, పింప్రి, చింఛ్వాడ్ జంట నగరాల్లో ఇప్పటివరకు 11 మంది మరణించినట్లు అధికారులు వెల్లడించారు. పలువురు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. బాధితుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. లోకల్ మద్యం సేవించిన అనంతరం బాధితులు ఒక్కసారిగా వాంతులు, కంటిచూపు మందగించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలతో కుప్పకూలినట్లు సమాచారం. వెంటనే వారిని సమీప ఆస్పత్రులకు తరలించినప్పటికీ పలువురు చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఘటనపై స్పందించిన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కల్తీ మద్యం తయారీ, విక్రయాల్లో పాల్గొన్నవారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని సూచించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఇప్పటివరకు ఇద్దరు నిందితులను అధికారికంగా అరెస్ట్ చేసినట్లు పింప్రి ఏసీపీ సచిన్ హిరే వెల్లడించారు. వీరిద్దరూ మద్యం సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# ఆలయాల్లో ఆర్జిత సేవలు రాజ్యాంగ విరుద్ధం

## వీఐపీ సంస్కృతిపై మద్రాస్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం

దేవాలయాల్లో వీఐపీ సంస్కృతిపై మద్రాస్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దేవాలయంలో దేవుడొక్కడే వీఐపీ అని వ్యాఖ్యానించింది. భగవంతుడు ఎవరి కోసమూ వేచి ఉండడన్న న్యాయస్థానం.. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎప్పుడు పడితే అప్పుడు వెళ్లడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. దేవుడి ముందు అందరూ సమానమేనని స్పష్టం చేసింది. ఆలయాల్లో స్పెషల్, పెయిడ్ దర్శనాలను రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులుతప్ప ఎవరికీ ప్రత్యేక మర్యాదలు వద్దని పిటిషనర్లు తమ వ్యాజ్యంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. వీఐపీల కోసం సామాన్య భక్తులను క్యూ లైన్లలో వేచి ఉంచడం రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం పేర్కొంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు తాము ప్రత్యేకమని భావించవద్దని స్పష్టం చేసింది. ఎక్కువ డబ్బులు వసూలు చేసి ప్రత్యేక దర్శనాలు కల్పించడం ఆర్టికల్ 14 ప్రకారం సమానత్వ హక్కును ఉల్లంఘించడమేనని న్యాయస్థానం స్పష్టం చేసింది. వీఐపీ సంస్కృతి, పెయిడ్ దర్శనాల రద్దుపై సమాధానం చెప్పాలని తమిళనాడు ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను 6 వారాల పాటు న్యాయస్థానం వాయిదా వేసింది.





# ప్రధాని స్వీయ పర్యవేక్షణలో నీట్ పరీక్షలు

నీట్ పేపర్ లీక్ ఉదంతంపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు తాజాగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై(ఎన్‌టీఏ) పలు ప్రశ్నలు సంధించింది. ఇన్ని నిఘా వ్యవస్థలు, కమిటీలు ఉన్నా పేపర్ ఎలా లీకైందని ప్రశ్నించింది. సివిల్స్ పరీక్షలు నిర్వహించే యూపీఎస్‌సీలో ఇలాంటి ఉదంతాలు ఎప్పుడూ వెలుగుచూడలేదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. యూపీఎస్‌సీని చూసి నేర్చుకోవాలని ఎన్‌టీఏకు సూచించింది. కోర్టు విచారణకు ఎన్‌టీఏ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. నీట్ వ్యవస్థ ప్రక్షాళనకు ఏర్పాటైన హైలెవెల్ కమిటీ చైర్మన్, ఇస్రో మాజీ చీఫ్ డాక్టర్ రాధాకృష్ణన్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌టీఏ, డాక్టర్ రాధాకృష్ణన్ దాఖలు చేసిన అఫిడవిట్‌లను సర్వోన్నత న్యాయస్థానం పరిశీలించింది. కేంద్రం తన ఎఫిడవిట్ దాఖలు చేసేందుకు న్యాయస్థానం అదనపు గడువు ఇచ్చింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నరసింహ మాట్లాడుతూ పేపర్ లీక్‌కు ఆస్కారం కల్పించిన పరిస్థితులు ఏమిటని డా. రాధాకృష్ణన్‌ను ప్రశ్నించారు. గతంలో అనేక రక్షణలను ఏర్పాటు

## కోర్టుకు సొలిసిటర్ జనరల్ వెల్లడి

చేసినా పేపర్ ఎలా లీక్ అయ్యిందని అన్నారు. ఇందుకు డాక్టర్ రాధాకృష్ణన్ బదులిస్తూ పేపర్ సెట్టింగ్ ప్రక్రియలో సమస్య తలెత్తిందని అన్నారు. ప్రస్తుతం ఆ లోపాలనూ సరిదిద్ది వ్యవస్థను మరింత బలోపేతం చేశామని అన్నారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి సమస్య తలెత్తకుండా గతంలో మొత్తం 101 సూచనలు చేశామని చెప్పారు. వాటిల్లో 60 తాత్కాలిక సూచనలను 2025-26 పరీక్ష కోసం ప్రత్యేకంగా రూపొందించినట్టు చెప్పారు. ఇతర మార్గదర్శకాలు కూడా త్వరలో పూర్తిస్థాయిలో అమలవుతాయని చెప్పారు. మరోసారి ఇలాంటివి జరగవని ధీమా వ్యక్తం చేశారు. సంస్కరణలే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కేవలం సంస్కరణలతో పరిస్థితి చక్కబడదని కోర్టు వ్యాఖ్యానించింది. తప్పు జరిగినప్పుడు బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత ఉండాలని పేర్కొంది. బాధ్యత ఎవరు తీసుకుంటారనేది తేల్చకుండా ఎన్ని కమిటీలు, మీటింగ్‌లు ఏర్పాటు చేసినా ఫలితం ఉండదని వ్యాఖ్యానించింది .ఇక ఈ అంశంపై సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ పేపర్ లీక్‌పై విచారణ జరుగుతోందని అన్నారు. జూన్ 21న నిర్వహించనున్న పరీక్ష కోసం కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. ప్రధాని స్వయంగా ఈ అంశాన్ని పర్యవేక్షిస్తున్నారని కోర్టుకు తెలిపారు.

# కొలిక్కివచ్చిన చర్చలు?



- ఎంవోయూకి సిద్ధమవుతున్న అమెరికా-ఇరాన్
- కాల్పుల విరమణ.. తెరుచుకోనున్న హర్మూజ్
- కీలక అణ్వాయుధ కార్యక్రమంపైనా అవగాహన

అమెరికా-ఇరాన్ మధ్య జరుగుతున్న చర్చలు కీలక దశకు చేరుకున్నట్టు కనిపిస్తోంది. రెండు దేశాలు 60 రోజులపాటు ప్రాథమిక అవగాహనా ఒప్పందం (ఎంవోయూ)కు సిద్ధమైనట్టు తెలుస్తోంది. కాల్పుల విరమణ పొడిగించాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. అలాగే, హార్ముజ్ జలసంధిని తెరవాలని కూడా నిర్ణయించాయి. రెండు దేశాల మధ్య ప్రధాన అడ్డంకిగా ఉన్న అణ్వాయుధ కార్యక్రమంపైనా ఒక అవగాహనకు వచ్చినట్టు సమాచారం.

ప్రస్తుతం ఈ అంశాలన్నీ ప్రతిపాదన దశలోనే ఉన్నాయి. వీటికి రెండు దేశాలు అంగీకారం తెలపాల్సి ఉంది. ఈ ఒప్పందం కుదిరితే గల్ఫ్‌లో శాంతి భద్రతలు నెలకొంటాయి. రెండు దేశాల మధ్య పూర్తిస్థాయి ద్వైపాక్షిక చర్చలకు అవకాశం ఉంటుంది. ఇరాన్ యుద్ధం ప్రారంభమై మూడు నెలలు పూర్తైంది. నాలుగో నెలలోకి అడుగుపెట్టబోతుంది. ఈ పరిస్థితుల్లో ఇరాన్‌తో చర్చలు సానుకూలంగా సాగుతున్నాయని అమెరికా అధికారులు తెలిపారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మాట్లాడుతూ ఇరాన్‌తో చర్చలు విశ్వాసంతో సాగుతున్నాయన్నారు. ఇతర సాంకేతిక అంశాలతోపాటు శుద్ధి చేసిన యురేనియంపైనా చర్చలు సాగుతున్నాయని జేడీ వాన్స్ వెల్లడించారు. తుది చర్చలు విఫలమైతే సైనిక చర్య తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు.

ఒకపక్క శాంతి చర్చలు సాగుతుంటే, మరోపక్క ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కొనసాగుతోంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. అమెరికా విమానాలు ఇరాన్‌పై దాడి చేస్తుండటంతో ఒక అమెరికన్ విమానాన్ని పేల్చి వేశామని ఇరాన్ ప్రకటించింది. ఇంకా రెండు దేశాలమధ్య ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి.

**అమెరికా యుద్ధవిమానం కూల్చేశాం**

ఓవైపు శాంతి ఒప్పందం కోసం ప్రయత్నాలు జరుగుతుండగా.. అమెరికా-ఇరాన్ మళ్లీ పరస్పర దాడులకు దిగడంతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల వేళ ఇరాన్ అధికారిక మీడియా కీలక ప్రకటన చేసింది. అమెరికాకు చెందిన ఓ యుద్ధ విమానాన్ని కూల్చేశామని ప్రకటించింది. అయితే, ఈ ప్రకటనను అగ్రరాజ్యం ఖండించింది. అలాంటిది ఏమీ లేదని కొట్టిపారేసింది. శుక్రవారం తెల్లవారుజామున బుషెహర్ ప్రావిన్స్‌లోని జామ్ ప్రాంతంలో శత్రు దేశానికి చెందిన ఓ యుద్ధ విమానాన్ని అడ్డగించినట్లు టెహ్రాన్ మీడియా తెలిపింది. ఇరాన్ వైమానిక దళాలు ఆ ఫైటర్ జెట్‌ను కూల్చివేశాయని స్థానిక గవర్నర్‌ను ఉటంకిస్తూ వెల్లడించింది. ఈ ఘటనలో ఎవరైనా ప్రాణాలు కోల్పోయారా.. లేదా అనే పూర్తి వివరాలను మాత్రం అది వెల్లడించలేదు. ప్రస్తుతం బుషెహర్ ప్రాంతంలో పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చాయని తెలిపింది. మరోవైపు, దాడుల్లో యుద్ధ విమానం కూలిపోతున్న ఓ ఫొటోను ఇరాన్ ఆర్మీ ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అయితే, ఈ వాదనలను అమెరికా సెంట్రల్ కమాండ్ తోసిపుచ్చింది. బుషెహర్ ప్రావిన్స్ సమీపంలో అమెరికా విమానాన్ని కూల్చేశామంటూ ఇరాన్ మీడియా అసత్య ప్రచారం చేస్తోందని మండిపడింది.

# అమెరికా డ్రోన్‌ను బూడిద చేసిన బాణం

**ఇరాన్ కొత్త ఆయుధంచుట్టూ కథనాలు**

ఇరాన్ యుద్ధంలో అమెరికా లక్ష్యం ఏంటనేది కాసేపు పక్కనబెడితే.. ఈ ఘర్షణల్లో ఆ దేశానికి సైనికపరంగా జరుగుతున్న నష్టం మాత్రం అంతా ఇంతా కాదు. ముఖ్యంగా అమెరికాకు చెందిన అత్యంత ఖరీదైన ఆయుధాలను టెహ్రాన్ చాలా చౌకగా మసిచేస్తుండటం అగ్రరాజ్యానికి మరింత ఇబ్బందికరంగా మారుతోంది. ఇటీవల హార్మూజ్ సమీపంలో అమెరికాకు చెందిన ఎంక్యూ-9 రీపర్ డ్రోన్‌ను ఇరాన్ ఇలాగే కూల్చేసింది. ఇందుకోసం తాము స్థానికంగా అభివృద్ధి చేసిన కొత్త గగనతల రక్షణ వ్యవస్థను ఉపయోగించినట్టు టెహ్రాన్ పేర్కొంది. అదే 'అరాశ్ ఇ కమానీర్..!

**యుద్ధంలో తొలిసారి..**

హార్మూజ్ సమీపంలోని శత్రు డ్రోన్‌ను కూల్చేందుకు ఇరాన్ స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'అరాశ్ ఇ కమానీర్ సిస్టమ్ను ఉపయోగించినట్టు ఐఆర్‌జీసీ అనుబంధ మీడియా సంస్థ ఓ కథనాన్ని ప్రచురించింది. ఇది అత్యంత సమర్థమైన వ్యవస్థ అని పేర్కొంది. అయితే, దాని సాంకేతిక వివరాలను మాత్రం బహిర్గతం చేయలేదు. అటు ఇరాన్ ప్రభుత్వం నుంచి గానీ, ఇటు ఐఆర్‌జీసీ నుంచిగానీ దీనిపై అధికారిక ప్రకటన రాలేదు. ఇది నిజమైతే గనుక.. యుద్ధ రంగంలో ఈ అరాశ్ గగనతల రక్షణ వ్యవస్థను ఉపయోగించడం ఇదే తొలిసారి అవుతుంది.

సాధారణంగా అమెరికాతో యుద్ధం ప్రారంభమైన నాటినుంచి ఇరాన్ చౌకగా లభించే, వేగంగా మోహరించే స్వదేశీ రక్షణ వ్యవస్థలనే వినియోగిస్తోంది. గతంలో అమెరికాకు చెందిన అత్యాధునిక క్షిపణులను షాహెద్‌వంటి డ్రోన్లతో అడ్డుకున్న సంగతి తెలిసిందే. దీనివల్ల సుదీర్ఘకాలం యుద్ధం కొనసాగితే ఆర్థిక భారం పడకుండా ఉంటుందనేది ఇరాన్ భావన. ఇప్పుడు కూడా ఇలాగే 'అరాశ్' వ్యవస్థను ఉపయోగించి ఉండొచ్చని రక్షణ రంగ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



**ఎలా పనిచేస్తుంది..?**

తక్కువ బడ్జెట్‌లో ఇరాన్ అభివృద్ధి చేసిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలో 'అరాశ్' కీలక ముందడుగు అని రక్షణరంగ నిపుణులు పేర్కొంటున్నారు. దీని సామర్థ్యాలేంటో పూర్తిగా బయటకు రానప్పటికీ.. కొంతమంది విశ్లేషకులు దీని పనితీరును అంచనా వేస్తూ పలు నివేదికలు రూపొందించారు. సాధారణ గగనతల రక్షణ వ్యవస్థల మాదిరిగా.. ఇది రాడార్లు, లాంచ్ బ్యాటరీలపై ఆధారపడి పనిచేయదు. రాడార్ సైట్లు ఇచ్చే నిర్దిష్ట మార్గదర్శకాలపై ఆధారపడదు. ఎలక్ట్రో ఆప్టికల్ లేదా హీట్-సీకింగ్ గైడెన్స్ వ్యవస్థల వినియోగించుకుంటుంది. ఇందులోని ఇంటర్సెప్టర్ కొన్ని గంటలపాటు గాల్లో తిరుగుతూ శత్రు డ్రోన్లు, విమానాలను గుర్తిస్తుంది. అవి కన్పించగానే పేల్చేస్తుంది. వీటిని తయారు చేయడం, మోహరించి ఉపయోగించడం చాలా తేలిక అని నిపుణులు చెబుతున్నారు. తాజాగా ఈ వ్యవస్థ కూల్చిన ఎంక్యూ-9 డ్రోన్ విలువ దాదాపు 16 మిలియన్ డాలర్ల నుంచి 30 మిలియన్ డాలర్ల వరకు ఉంటుంది. దీన్ని బట్టి చూస్తే ఇరాన్ చౌకగా కొడుతున్న దెబ్బకు అమెరికా ఏమేర నష్టపోతోందో అర్థం చేసుకోవచ్చు.

# సీఐఏనే దోచిన ఘనుడు.. మాజీ ఉద్యోగి ఇంట 300 కేజీల బంగారం

అమెరికా గూఢచర్య సంస్థ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సీఐఏ) ప్రపంచంలోనే పెద్ద పెద్ద దేశాధినేతలనే బోల్తాకొట్టించి నిఘా సమాచారం సేకరిస్తుంది. అలాంటి సంస్థనే దోచేశాడు దాని మాజీ అధికారి ఒకరు. అతడి ఇంట బంగారం ఖజానా చూసి ఎఫ్‌బీఐ సిబ్బంది అవాక్కయ్యారు. సీఐఏ మాజీ అధికారి డేవిడ్ రష్ ఇంట ఒక్కోటీ కిలో బరువున్న 300 బంగారం బిస్కెట్లను అధికారులు గుర్తించారు. వీటితోపాటు 35 లగ్జరీ వాచ్లు కూడా బయటపడ్డాయి. వీటిల్లో అత్యంత ఖరీదైన రోలెక్స్ మోడళ్లున్నాయి. ఇక, 2 మిలియన్ డాలర్ల నగదును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో డేవిడ్‌ను అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టారు. డేవిడ్ రష్ సీఐఏలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఉద్యోగ అవసరాల పేరిట 2025-26 మధ్య ప్రభుత్వంనుంచి భారీ మొత్తంలో బంగారం, నగదు తీసుకున్నట్టు ఎఫ్బీఐ చెబుతోంది. అయితే, తమ సంస్థ ఖర్చుల వివరాలను మాత్రం సీఐఏ వెల్లడించలేదని పేర్కొంది. ఈ క్రమంలోనే రష్యా ప్రజాధనాన్ని దోచుకొన్న ఆరోపణలపై కేసు నమోదు చేసింది. అధికారిక వినియోగానికి ఇచ్చిన వాటిని రహస్యంగా అతడు తన ఇంట్లోకి చేర్చుకొన్నట్టు ఎఫ్బీఐ పేర్కొంది. రష్ 2015 వరకు అమెరికా నేవీలో పనిచేశాడు. అక్కడ తాను పైలట్‌గా పనిచేశానని అతడు చెబుతుండగా.. కేవలం రిజర్వు మాత్రమేనని ఎఫ్బీఐ వెల్లడించింది. నేవీలోనూ అతడు అక్రమాలకు పాల్పడినట్టు గుర్తించింది. ఇక, సీఐఏలో అతడి హోదాపై అధికారులకు కచ్చితమైన సమాచారం లేదు. వర్జీనియాలోని అలెగ్జాండ్రియాలో రష్పా విచారణ జరగనుంది. అతడి ఇంటినుంచి స్వాధీనం చేసుకొన్న బంగారం విలువ 40 మిలియన్ డాలర్లు (రూ.382 కోట్లు)గా అంచనా వేశారు. ఈ వ్యవహారం నేపథ్యంలో సీఐఏ ఖర్చులను అంతర్గతంగా సమీక్షించాలని నిర్ణయించారు. దీనిపై సంస్థ డైరెక్టర్ జాన్ రాట్ క్లిఫ్ దృష్టి సారించారు.

# జాగ్రత్త! వెయ్యిమంది గన్‌మన్లున్నారు!

**కెనడా పోలీస్‌కు బిష్ణోయి గ్యాంగ్ బెదిరింపులు**



గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కెనడా పోలీసులపైనే బెదిరింపులకు పాల్పడింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కెనడాలోని బ్రిటీష్ కొలంబియాలో గల అబోట్స్‌ఫర్డ్ పోలీస్ స్టేషన్‌కు గతేడాది ఆగస్టు 13న ఈ గ్యాంగ్ ఓ లేఖ పంపింది. తమవద్ద తుపాకులతో దాడులు చేయడానికి సిద్ధంగా 1,000 మంది ఆపరేటివ్‌లు ఉన్నట్లు అందులో పేర్కొంది. ఇమిగ్రేషన్ అండ్ రెఫ్యూజీ బోర్డ్ ఎదుట ఒక డిపోర్టేషన్ విచారణలో వాంగ్మూలం ఇస్తూ ఎడ్మంటన్‌కు చెందిన పోలీసు కానిస్టేబుల్ ఈ బెదిరింపుల విషయాన్ని తాజాగా బహిర్గతం చేశారు. దీన్ని అబోట్స్‌ఫర్డ్ పోలీస్ శాఖ ధ్రువీకరించింది. ఈ లేఖ నేపథ్యంలో కెనడాలో పెద్ద సంఖ్యలో బిష్ణోయ్ గ్యాంగ్ విస్తరించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వ్యాపారాలు చేసే వాళ్లు 'పన్ను' చెల్లించాలని ఈ ముఠా తమ లేఖలో ప్రస్తావించినట్టు అధికారులు చెప్పారు. ఇక్కడ 'పన్ను' అంటే బలవంతపు వసూళ్లుగా భావించారు. జషన్ దీప్ సింగ్ అనే వ్యక్తికి అల్బార్టా, బ్రిటీష్ కొలంబియా, ఒంటారియోలో కాల్పుల ఘటనలతో సంబంధం ఉన్నట్టు అనుమానిస్తున్నారు. అతడు ఎడ్మంటన్‌కు చెందిన బలవంతపు వసూళ్ల ముఠా సభ్యుడిగా పోలీసులు చెబుతున్నారు. అతడి వ్యవహారానికి సంబంధించిన విచారణలోనే ఈ లేఖ విషయం బయటపడింది. ఈ ముఠాలు ముఖ్యంగా దక్షిణాసియా వారినే లక్ష్యంగా చేసుకొని.. వాట్సాప్ నుంచి బెదిరింపు ఫోన్ కాల్స్, సందేశాలు పంపిస్తున్నాయని పోలీసులు వెల్లడించారు. వీరు తరచూ లారెన్స్ బిష్ణోయ్, గోల్డీ బ్రార్ల పేర్లు ప్రస్తావిస్తున్నారన్నారు. ఈ ముఠాకు చెందిన మరో సభ్యుడు జోరా సిద్ధూ.. కెనడా బయటనుంచి కమ్యూనికేషన్లను చూసుకొంటున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ముఠాలు తుపాకులను చాలా వేగంగా ఒక ప్రావిన్స్ నుంచి మరో ప్రావిన్స్‌కు చేరుస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఈ గ్యాంగ్ ఒక దాడికి వాడిన తుపాకీనే 24 గంటల్లోపు వేరే ప్రదేశంలో ఉపయోగించినట్లు గుర్తించామన్నారు.

# లాంచ్‌ప్యాడ్‌పైనే పేలిన రాకెట్

అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్‌కు చెందిన 'బ్లూ ఆరిజిన్'కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఈ సంస్థ పరీక్షించిన ఓ రాకెట్ లాంచ్ ప్యాడ్ పైనే పేలిపోయింది. దీంతో అగ్నిగోళంలా పెద్దఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఫ్లోరిడాలోని కేప్ కెనావెరాల్లో గురువారం రాత్రి (అమెరికా కాలమానం ప్రకారం) బ్లూ ఆరిజిన్ సంస్థ 'న్యూ గ్లెన్' రాకెట్‌కు సంబంధించి హాట్‌ఫైర్ పరీక్ష నిర్వహించింది. ఆ సమయంలో ఉన్నట్టుండి రాకెట్ ఒక్కసారిగా పేలిపోయింది. దీంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని సంస్థ వెల్లడించింది. అయితే, ప్రయోగ కేంద్రానికి చుట్టుపక్కల ప్రాంతాల్లో గణనీయమైన నష్టం వాటిల్లినట్లు సమాచారం. పేలుడుకు సంబంధించి కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రమాదంపై జెఫ్ బెజోస్ స్పందించారు. ఇది తమకు కష్టమైన రోజు అని పేర్కొన్నారు.





# వైభవ్ మెరుపులు వృథా...
# గిల్ శతకంతో ఫైనల్లో గుజరాత్

క్వాలిఫయర్-1లో కంగుతిన్న గుజరాత్ టైటాన్స్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. క్వాలిఫయర్-2లో రాజస్థాన్ రాయల్స్ భారీ స్కోర్‌తో సవాల్ విసిరినా శుభ్‌మన్ గిల్ (104) శతకంతో కదంతొక్కి విజయాన్నందించాడు.

సాయి సుదర్శన్ (58)తో సెంచరీ భాగస్వామ్యంతో గెలుపు పునాది వేసిన గిల్ ఔటైనా.. ఇంప్యాక్ట్ సబ్ రాహుల్ తెవాటియా (17 నాటౌట్) లాంఛనం ముగించాడు. దీంతో ఆదివారం ఆర్సీబీతో అమీతుమీకి సిద్ధమైంది గుజరాత్.

ఎలిమినేటర్‌లో పంజా విసిరిన రాజస్థాన్ రాయల్స్ క్వాలిఫయర్ -2లో తేలిపోయింది. ముల్లన్‌పూర్‌లో వైభవ్ సూర్యవంశీ (96) విధ్వంసంతో 214 రన్స్ కొట్టినా.. బౌలర్ల వైఫల్యం ఆ జట్టును ముంచింది. భారీ ఛేదనలో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన శుభ్‌మన్ గిల్ శతకంతో రెచ్చిపోగా మూడో ఫైనల్ ఆడాలనుకున్న రాజస్థాన్ కల చెదిరింది.

## సింగపూర్ ఓపెన్‌లో సింధు ఔట్
# సెమీస్‌లో చిరాగ్-సాత్విక్ జోడీ



సింగపూర్ ఓపెన్‌లో భారత్‌కు శుక్రవారం మిశ్రమ ఫలితాయి ఎదురయ్యాయి. డబుల్స్ ద్వయం సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం క్వార్టర్ ఫైనల్లో అదిరే విజయంతో సెమీస్‌కు దూసుకెళ్లింది. అయితే మహిళల సింగిల్స్‌లో పతకం గెలుస్తుందనుకున్న పీవీ సింధు అనూహ్యంగా ఓటమితో ఇంటిదారి పట్టింది. క్వార్టర్స్‌లో వరల్డ్ నెం.1 చేతిలో ఆమె ఖంగుతింది. ఈ సీజన్లో అదరగొడుతున్న సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం సింగపూర్ ఓపెన్ టైటిల్ వేటలో దూసుకెళ్తోంది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో కాంగ్ ఖాయ్ గ్జింగ్-అరోన్ తాయ్ (మలేషియా) జోడీని భారత జంట చిత్తు చేసింది. తొలి సెట్‌ను 19-21తో కోల్పోయిన సాత్విక్-చిరాగ్ రెండో సెట్‌లో పుంజుకుని ప్రత్యర్థికి షాకిచ్చారు. 21-17తో సెట్‌ను కైవసం చేసుకుని నిర్ణయాత్మక మూడో సెట్‌లోనూ మలేషియా ద్వయానికి సాత్విక్- చిరాగ్ ఏమాత్రం అవకాశమివ్వలేదు.

అంతకుముందు మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో పీవీ సింధుకు నెం.1 అన్ సే యాంగ్ (దక్షిణ కొరియా) చెక్ పెట్టింది. తొలి సెట్‌లో అటాకింగ్ గేమ్‌తో ఆకట్టుకున్న సింధుకు యాంగ్ షాకిచ్చింది. 17-21తో కోల్పోయిన తెలుగు తేజం రెండో సెట్ లోనూ స్థాయికి తగ్గట్టు ఆడలేదు. ఫలితంగా యాంగ్ 21-14తో పైచేయి సాధించి సెమీస్ బెర్తు ఖరారు చేసుకుంది.

# లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా వైదొలిగిన పంత్!



ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో ఘోరంగా విఫలమైన రిషభ్ పంత్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. రికార్డు ధర (రూ.27 కోట్లు)కు తనను కొన్న జట్టుకు న్యాయం చేయలేకపోయిన అతడు కెప్టెన్‌గా వైదొలిగాడు. 19వ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ చెత్త ఆటతో అట్టడుగున నిలవడంతో తనను కెప్టెన్సీ నుంచి తప్పించాలని ఫ్రాంచైజీని కోరాడు పంత్. శుక్రవారం అతడు ఈ విషయాన్ని డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ టామ్ మూడీ దృష్టికి తీసుకెళ్లగా.. అతడు ఆమోద ముద్ర వేశాడు. ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సులభమేమీ కాదు. డ్రెస్సింగ్ రూమ్‌లో కెప్టెన్‌గా పంత్ సేవలకు ధన్యవాదాలు. అత్యుత్తమ ప్రమాణాలు అందుకునేందుకు సమిష్టిగా.. మరింత ద్రుఢంగా తిరిగి రావడంపై దృష్టి సారిస్తాం' అని లక్నో ఫ్రాంచైజీ ఎక్స్ పోస్ట్‌లో వెల్లడించింది.

ఆరంభ సీజన్ నుంచి వరసగా ప్లే ఆఫ్స్ వెళ్తున్న లక్నో సూపర్ జెయింట్స్‌ను రిషభ్ పంత్ ముందుకు తీసుకెళ్లడంలో నూరుకు నూరు శాతం విఫలమయ్యాడు. ఫలితంగా 19వ సీజన్‌లో లక్నో పేలవ ప్రదర్శనతో టోర్నీ నుంచి నిష్క్రమించింది. 14 మ్యాచుల్లో పదింట ఓడిన పంత్ సేన పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది.

## ఆ ఇద్దరినీ ట్రాన్స్‌ఫర్ చేసి
# సీఎస్కేకి హార్దిక్‌ను తీసుకోవాలి

**- బద్రీనాథ్**

వచ్చే ఐపీఎల్ సీజన్ నాటికి హార్దిక్ పాండ్య ముంబయి ఇండియన్స్ వీడి బయటకు వస్తాడని ప్రచారం సాగుతోంది. దీంతో అతడిని సొంతం చేసుకొనేందుకు పోటీ తప్పకుండా ఉంటుంది. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్ రైడర్స్... ఇలా కెప్టెన్ అవసరమున్న టీమ్‌లున్నాయి. అయితే చెన్నై సూపర్ కింగ్స్‌కు తీసుకోవాలనే వారూ లేకపోలేదు. రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వంలో సీఎస్కే ఫైనల్‌కు చేరుకోవడంలో ఇబ్బంది పడింది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ బద్రీనాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వచ్చే సీజన్‌కు పాండ్యను



సీఎస్కేలోకి తీసుకోవాలని సూచించాడు. ట్రేడింగ్లో ఇద్దరు సీఎస్కే ఆటగాళ్లను ట్రాన్స్ఫర్ చేయాలని తెలిపాడు.

"ఒకవేళ నేనే ముంబయి ఇండియన్స్ మేనేజ్మెంట్ అయి ఉంటే, సీఎస్కే నుంచి శివమ్ దూబే, ఆయుష్ మాత్రేను తీసుకొనేవాడిని, హార్దిక్ పాండ్యను వారికి ఇచ్చేవాడిని. హార్దక్ రాకతో చెన్నై సూపర్ కింగ్స్ బ్రాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికైతే సంజు శాంసన్‌ను సారథిగా చేయాలని రూల్ ఏమీ లేదు. ఒకవేళ పాండ్య వచ్చి కెప్టెన్సీ ఇవ్వాలని డిమాండ్ చేస్తే.. అతడికే అవకాశం ఇస్తా. ఎంఎస్ ధోనీతో పాండ్యకు మంచి అనుబంధం ఉంది. సీఎస్‌కేకు అతడు వస్తే సమతుల్యం అవుతుంది" అని బద్రీనాథ్ విశ్లేషించాడు.



## ఐపీఎల్‌లో
# నయా థౌజండ్‌వాలా

### వైభవ్ ఖాతాలో మరో మైలురాయి

వీరకొట్టుడుతో ఐపీఎల్ సంచలనంగా మారిన వైభవ్ సూర్యవంశీ మరో మైలురాయిని అధిగమించాడు. రెండో వేగవంతమైన శతకంతో రికార్డు నెలకొల్పిన ఈ చిచ్చరపిడుగు ఈసారి వెయ్యి పరుగుల క్లబ్‌లో చేరాడు. 19వ సీజ్‌లో తుఫాన్ ఇన్నింగ్స్‌లతో బౌలర్లను భయపెడుతున్న వైభవ్.. అత్యంత వేగంగా 1,000 పరుగుల క్లబ్‌లో చేరాడు. ఐపీఎల్‌లో మెరుపు బ్యాటింగ్‌తో రికార్డులు కొల్లగొడుతున్న వైభవ్ వెయ్యి పరుగులు పూర్తి చేసుకున్నాడు. 19వ సీజన్ క్వాలిఫయర్ 2లో గుజరాత్ టైటాన్స్‌పై అర్ధ శతకం బాదిన ఈ లెఫ్ట్ హ్యాండర్ 23 ఇన్నింగ్స్‌ల్లోనే వెయ్యి పరుగుల మైలురాయిని అధిగమించాడు.

హోల్డర్ వేసిన 16వ ఓవర్లో 4, 6, 4 బాదడంతో ఐపీఎల్‌లో వెయ్యి క్లబ్‌లో చేరాడీ కుర్రాడు. థౌజండ్‌వాలాగా అవతరించిన వైభవ్ ఈ లీగ్‌లో మరెవ్వరికీ సాధ్యమవ్వని రికార్డు పట్టేశాడు. అత్యంత తక్కువ మ్యాచుల్లోనే వెయ్యి కొట్టిన తొలి భారత క్రికెటర్‌గా ఘనత సొంతం చేసుకున్నాడు. అంతేకాదు 440 బంతుల్లో వెయ్యి బాదిన తొలి ఆటగాడు వైభవే కావడం విశేషం.

***ఐపీఎల్‌లో వేగంగా వెయ్యి...***

***షాన్ మార్ష్ - 21 ఇన్నింగ్స్‌ల్లో***
***లెండిల్ సిమన్స్ - 23 ఇన్నింగ్స్‌ల్లో***
***వైభవ్ సూర్యవంశీ - 23 ఇన్నింగ్స్‌ల్లో***
***డెవాన్ కాన్వే - 24 ఇన్నింగ్స్‌ల్లో***
***మాథ్యూ హేడెన్ - 25 ఇన్నింగ్స్‌ల్లో***
***సాయి సుదర్శన్ - 25 ఇన్నింగ్స్‌ల్లో***

# ఆ సన్‌గ్లాస్‌లు వద్దు

### ఐపీఎల్ క్రికెటర్లకు బీసీసీఐ కొత్త ఆంక్షలు

ఐపీఎల్ క్రికెటర్లకు కొత్త ఆంక్షలు విధించింది బీసీసీఐ. స్మార్ట్ సన్‌గ్లాస్‌లు వాడద్దొని బీసీసీఐ తన వార్నింగ్‌లో తెలిపింది. ఆ సన్‌గ్లాస్‌లతో లైవ్ స్ట్రీమింగ్, వీడియో కాలింగ్ చేసే అవకాశం ఉందని, అందుకే వాటిని బ్యాన్ చేస్తున్నట్టు చెప్పింది. ఈ సీజన్లో ఇంకా రెండు మ్యాచ్‌లో మిగిలి ఉన్నాయి. శుక్రవారం రాజస్థాన్, గుజరాత్ మధ్య ఎలిమినేటర్ 2 మ్యాచ్ జరిగింది. అందులో విజేతతో ఆదివారం ఆర్సీబీ ఫైనల్ ఆడుతుంది. అయితే ఈ నేపథ్యంలో బీసీసీఐకి చెందిన అవినీతి నిరోధక శాఖ ఓ కీలక ఆదేశం ఇచ్చింది. ఆటగాళ్లు కానీ, మ్యాచ్ అఫీషియల్స్ కానీ స్మార్ట్ సన్‌గ్లాస్‌లు వాడకూడదని ఆదేశించింది. కొత్తగా వస్తున్న స్మార్ట్ సన్‌గ్లాస్‌ల్లో అడ్వాన్స్‌డ్ కమ్యూనికేషన్ ఫీచర్లు ఉన్నాయని, వాటితో లైవ్ స్ట్రీమింగ్, వీడియో కాలింగ్ చేసే అవకాశాలున్నాయని బీసీసీఐ పేర్కొంది. మొబైల్ డేటా లేదా వైఫై నెట్వర్క్‌తో స్మార్ట్ సన్‌గ్లాస్‌లను దుర్వినియోగం చేసే అవకాశాలున్నాయని హెచ్చరించింది. కొన్ని స్మార్ట్ సన్‌గ్లాస్ కంపెనీలు ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్‌తో మార్కెటింగ్ చేస్తున్నాయని, ఈ నేపథ్యంలో వాటి వినియోగాన్ని నిషేధిస్తున్నట్లు చెప్పింది. స్మార్ట్ సన్‌గ్లాస్‌లను ఆడియో-వీడియో రికార్డింగ్ డివైస్‌గా భావిస్తున్నామని బీసీసీఐ తెలిపింది.

చైతన్య రథం
సినిమా
శనివారం 30 మే 2026 X

## బాలయ్య బర్త్‌డేకి
# డబుల్ ట్రీటే



నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ఈసారి డబుల్ ట్రీట్ అందబోతోంది. ప్రతి ఏటా బాలయ్య బర్త్‌డే అప్‌డేట్స్ కోసం ఎదురుచూసే ఫ్యాన్స్‌కు, ఈసారి ఒకటి కాదు.. ఏకంగా రెండు భారీ క్రేజీ ప్రాజెక్టుల నుంచి ఊహించని సర్ప్రైజ్‌లు రాబోతున్నాయట. దీంతో నందమూరి అభిమానుల్లో ఈ ఏడాది బర్త్‌డే వేడుకల ఉత్సాహం మరింత రెట్టింపు కానుంది. ప్రస్తుతం బాలకృష్ణ, గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఎన్బీకె111 షూటింగ్‌తో బిజీగా ఉన్నాడు. 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరి కాంబినేషన్ రిపీట్ కావడం, పైగా ఇందులో మంచు మనోజ్ కీలక పాత్రలో నటిస్తుండటంతో సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఈ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుండి ఒక పవర్‌ఫుల్ అఫీషియల్ గ్లింప్స్‌ను విడుదల చేసేందుకు చిత్రయూనిట్ రెడీ అవుతోంది. మరోవైపు, బాలయ్య-కొరటాల శివ కాంబినేషన్‌లో ఇటీవల అధికారికంగా ప్రకటించిన ఎన్బీకె112 ప్రాజెక్ట్ నుంచి కూడా బిగ్ అప్‌డేట్ రానుంది. సామాజిక అంశాలను మాస్ ఎలిమెంట్స్‌తో చూపించడంలో దిట్ట అయిన కొరటాల శివ, బాలకృష్ణ ఇమేజ్‌కు సరిపోయే పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. ఈ క్రేజీ చిత్రానికి సంబంధించిన 'టైటిల్'ను బాలయ్య పుట్టినరోజు కానుకగా రివీల్ చేయనున్నారు. మాస్ పల్స్ తెలిసిన ఈ ఇద్దరు దర్శకుల అప్‌డేట్స్‌తో బాక్సాఫీస్ షేక్ అవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

# స్టిల్.. రీక్రియేట్ చేశారుగా..



టాలీవుడ్ అగ్ర నటుడు చిరంజీవి-కన్నడ కంఠీరవ రాజ్‌కుమార్‌ల మధ్య మంచి అనుబంధం ఉండేదన్న సంగతి తెలిసిందే. ఇరు కుటుంబాల మధ్య రిలేషన్ కొనసాగుతూనే ఉంది. చిరు-రాజ్‌కుమార్ కలిసి నటించలేదుగానీ వారి వారసులు యాక్ట్ చేయడం విశేషం. 'పెద్ది'.. ఈ ఇద్దరినీ కలిపింది. సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇప్పటికే పలు ఇంటర్వ్యూలో పాల్గొన్న రామ్‌చరణ్, శివరాజ్కుమార్.. ఇప్పుడు హీరోయిన్ జాన్వీకపూర్‌తో కలిసి స్పెషల్ చిట్చాట్‌లో సందడి చేశారు. ఇందులోనే.. కొన్నేళ్ల క్రితం రాజ్కుమార్- చిరంజీవికి సంబంధించిన స్టిల్‌ను చూపిస్తూ దానిని రీ క్రియేట్ చేయమని శివరాజ్‌కుమార్, చరణను హోస్ట్ విజ్ఞప్తి చేశారు. వెంటనే శివన్న.. రామ్‌చరణ్‌ను హగ్ చేసుకుని, ఆయనపై ఉన్న ప్రేమను వ్యక్తం చేశారు. సంబంధిత స్టిల్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. హోస్ట్ చూపించిన ఫొటో.. రాజ్‌కుమార్ కుటుంబానికి చెందిన శ్రీ వజ్రేశ్వరీ కంబైన్స్ నిర్మాణ సంస్థ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో తీసింది.

### రాజ్‌కుమార్-శ్రీదేవి.. శివన్న-జాన్వీ

మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. రాజ్‌కుమార్ హీరోగా నటించిన 'భక్త కుంబార'లో శ్రీదేవి బాలనటిగా యాక్ట్ చేశారు. శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషించిన 'పెద్ది'లో శ్రీదేవి తనయ జాన్వీ హీరోయిన్ కావడం విశేషం. ఆమెతో షేర్ చేసుకోవడం ఆనందంగా ఉందన్న శివన్న.. తమ కాంబినేషన్‌లో రెండు సీక్వెన్స్‌లు ఉంటాయని తెలిపారు. 'పెద్ది' విషయానికొస్తే.. బుచ్చిబాబు తెరకెక్కించిన ఈ చిత్రంలో శివన్న శిష్యుడిగా చరణ్ కనిపించనున్నారు. జూన్ 4న సినిమా విడుదల కానుంది.

# జైలర్-2లోకి హృతిక్ ఎంటీ ఇస్తాడా?




సూపర్ స్టార్ రజినీకాంత్, దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ కాంబినేషన్‌లో వస్తున్న బ్లాక్‌బస్టర్ సీక్వెల్ 'జైలర్-2' విడుదల తేదీపై సస్పెన్స్ కొనసాగుతోంది. నిజానికి ఈ చిత్రాన్ని ఆగస్టు 14న విడుదల చేయాలని భావించినప్పటికీ, షూటింగ్ బ్యాలెన్స్ ఉండటం, పోస్ట్ ప్రొడక్షన్ పనులకు సమయం పట్టేలా ఉండటంతో వాయిదా వేశారు. ఈ గ్యాప్‌ను క్యాష్ చేసుకుంటూ సూర్య తన 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రాన్ని అదే తేదీకి లాక్ చేసుకుంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల ప్రకారం 'జైలర్-2' వినాయక చవితి కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చే అవకాశం కనిపిస్తోంది. ఈ సినిమాలో ముత్తువేల్ పాండియన్ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్ కోసం ప్లాన్ చేస్తున్న భారీ క్యామియోలే ఆలస్యానికి ప్రధాన కారణం అవుతున్నాయి. ఈ ప్రత్యేక పాత్రల కోసం తొలుత నందమూరి బాలకృష్ణను సంప్రదించగా, ఆయన సున్నితంగా తిరస్కరించాడు. ఆ తర్వాత షారుఖ్ ఖాన్ నటిస్తారని ప్రచారం జరిగినప్పటికీ, 'కింగ్' సినిమా బిజీవల్ల ఆయన డేట్స్ దొరకలేదు. ప్రస్తుతం 40 ఏళ్ల క్రితం 'భగవాన్ దాదా' చిత్రంలో రజనీతో కలిసి చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించిన హృతిక్ రోషన్ కోసం మేకర్స్ గట్టిగా ప్రయత్నిస్తున్నారు. అయితే సాధారణంగా గెస్ట్ రోల్స్‌కు దూరంగా ఉండే హృతిక్ దీనికి గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఈ సీక్వెల్‌ను పూర్తి చేసిన వెంటనే దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్‌కు మరో భారీ బాధ్యత ఎదురుచూస్తోంది. లోకనాయకుడు కమల్ హాసన్ -సూపర్ స్టార్ రజినీకాంత్‌ల క్రేజీ మల్టీస్టారర్ చిత్రాన్ని ఆయన తెరకెక్కించాల్సి ఉంది. ఇద్దరు దర్శకులు మారిన తర్వాత నెల్సన్ చేతికి వచ్చిన ఈ ప్రాజెక్ట్ వల్ల ఆయనపై ఇప్పటికే తీవ్రమైన ఒత్తిడి ఉంది. ఒకవేళ 'జైలర్-2' గనుక బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంటే, ఈ అల్టిమేట్ మల్టీస్టారర్ ప్రాజెక్టుకు మరింత ఊపు రావడం ఖాయం.

# సందీప్ కిషన్ సిగ్మా డేట్ ఫిక్స్



తమిళనాడు సీఎం విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మొదటి సినిమా 'సిగ్మా' విడుదల తేదీ తాజాగా ఖరారైంది. వైవిధ్యమైన పాత్రలతో మెప్పిస్తున్న టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ మరియు ఫరియా అబ్దుల్లా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న హై-ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం జులై 31న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలోకి రానుంది. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఎ సుబాస్కరన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మైండ్ గేమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ఎస్ తమన్ సంగీతం అందిస్తుండగా, ప్రవీణ్ కెఎల్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మనం కోల్పోయిన దాన్ని తిరిగి అదే స్థానంలో వెతుక్కోవడం, దానికోసం ఎంత మూల్యం చెల్లించాల్సి వచ్చింది అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్ చుట్టూ సినిమా కథ తిరుగుతుందని చిత్ర యూనిట్ పేర్కొంది. కెనడాలోని టొరంటో ఫిల్మ్‌స్కూల్‌లో ఫిల్మ్ మేకింగ్ కోర్స్, లండన్‌లో స్క్రీన్‌రైటింగ్ పూర్తి చేసిన జాసన్ సంజయ్, తన తండ్రి స్టార్ ఇమేజ్‌తో సంబంధం లేకుండా ఒక వైవిధ్యమైన కథాంశంతో మెగా ఫోన్ పట్టడం పరిశ్రమలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్ మరియు పోస్టర్లు సినిమాపై అంచనాలను భారీగా పెంచే శాయి. ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్ తెలుగు మరియు తమిళ భాషల్లో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఓటీటీకి భూత్ బంగ్లా

అక్షయ్ కుమార్ హారర్ కామెడీ 'భూత్ బంగ్లా' ఓటీటీ ఆడియన్స్‌ని అలరించేందుకు సిద్ధమైంది. ఈ చిత్రం డిజిటల్ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోవడం తెలిసిందే. జూన్ 12నుంచి సినిమా స్ట్రీమింగ్‌కు ఛాన్స్ ఉందని బాలీవుడ్ వర్గాల టాక్. చిత్ర యూనిట్‌నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 'భూత్ బంగ్లా'పై భారీ అంచనాలకు కారణం.. అక్షయ్ కుమార్, ప్రియదర్శన్ మళ్లీ కలవడమే. దాదాపు 15 ఏళ్ల తర్వాత ఈ సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ మరోసారి ప్రేక్షకుల ముందుకు రావడంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది.గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన కామెడీ ఎంటర్‌టైనర్లు బాలీవుడ్‌లో కల్ట్ క్లాసిక్స్‌గా నిలిచాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌లో ఈ జోడీకి ప్రత్యేకమైన క్రేజ్ ఉండటంతో 'భూత్ బంగ్లా'పై మొదటి నుంచే భారీ హైప్ ఏర్పడింది. సాధారణంగా హారర్ కామెడీ సినిమాలు ఎక్కువగా జంప్ స్కేర్స్‌పైనే ఆధారపడుతుంటాయి. కానీ 'భూత్ బంగ్లా' మాత్రం ఆ ఫార్ములాకు భిన్నంగా తెరకెక్కింది. అతీంద్రియ శక్తులు, గ్రామీణ జానపద కథలు, ఎమోషనల్ డ్రామా, ప్రియదర్శన్ స్టైల్ కామెడీ అన్నింటినీ కలిపి ప్రేక్షకులకు పూర్తి వినోదాన్ని అందించారు.ఈ సినిమా పాత బాలీవుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ల ఫీలింగ్‌ను గుర్తుచేస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.





# ఆగస్టు రేస్‌లో రవితేజ?

జూన్‌నుంచి తెలుగు చిత్ర పరిశ్రమలో విడుదలల జోరు ఊపందుకుంటుంది. 'పెద్ది' మొదలు ఇక వరుసగా సినిమాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. జులై, ఆగస్టు నెలలపై చాలా సినిమాలే దృష్టిపెట్టాయి. ఆగస్టు నెలలో విడుదల ఖరారైన సినిమాల జాబితా ఎప్పటికప్పుడు పెరుగుతోంది. ఆ నెల రేసులో రవితేజ 'ఇరుముడి' కూడా నిలిచే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. ఆ దిశగానే ఆ చిత్రానికి సంబంధించిన పనులు కొనసాగుతున్నట్టు తెలుస్తోంది. ఆగస్టులో వర్షాలు కురిసినా, సినిమాలకి అది మంచి సీజన్. దాంతో ఆ నెలలో విడుదల కోసం చాలా సినిమాలు ఆసక్తి చూపుతున్నాయి. రవితేజ కథానాయకుడిగా, శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఇరుముడి'. తండ్రీకూతుళ్ల మధ్య భావోద్వేగాలే ప్రధానంగా సాగే చిత్రమని తెలుస్తోంది. త్వరలోనే పాట విడుదలతో ఈ సినిమా ప్రచార కార్యక్రమాలు మొదలు పెట్టే యోచనలో చిత్రబృందం ఉన్నట్టు సమాచారం. జీవీ ప్రకాశకుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.